RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



21 ఫిబ్రవరి 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:225





**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని ఆహ్వానించారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య , దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ లతో పాటు ఆలయ ఈవో, అర్చకులు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని కలిసి ఈ నెల 23 న నిర్వహించే స్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమ ఆహ్వాన పత్రికను అందించారు.

# దిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణం - ప్రధాని మోదీ, ఎన్ డిఏ ప్రముఖులు హాజరు



దిల్లీ, ఫిబ్రవరి 20(భారత్ సమాచార్)దిల్లీ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకురాలు రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా గురువారం ప్రమాణం చేయించారు. దిల్లీ మంత్రులుగా పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మంజిందర్ సిర్సా, రవీందర్ ఇంద్రాజ్, కపిల్ మిశ్ర, పంకజ్ కుమార్ సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. దిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా సహా పలువురు కేంద్రమంత్రులు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఇతర ఎన్?డీఏ నేతలు హాజరయ్యారు.రేఖా గుప్తా రాజకీయ ప్రస్థానం

1974 జులై 19న హరియాణాలోని జుల్నాలో జన్మించారు రేఖా గుప్తా. దిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్ రామ్ కళాశాలలో బీకాం పూర్తి చేశారు. 1992లో ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించిన ఆమె 1995-96లో దిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగానూ సేవలు అందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్ సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్ర పట్టా పుచ్చుకున్నారు. కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు.1998లో మనీశ్ గుప్తాను రేఖా గుప్తా పెళ్లి చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్?గా గెలుపొందారు. అనంతరం దక్షిణ దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్?గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆర్ఎస్ఎస్?తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి.

మిగతా 12లో

# స్టాండింగ్ కమిటీలో

## 15 అంశాలకు 6 టేబుల్ ఐటమ్ లకు కమిటీ ఆమోదం

## ప్రభుత్వం జీహెచ్ఎంసీకి 700 కోట్లు విడుదల చేయడంపై కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు



వార్తా 2 లో

# మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్


## ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి



వార్తా 2 లో

# ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి

## మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**ఫిబ్రవరి 20 ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే? కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది? ఇప్పటికైనా కళ్లు తెరవాలి..

నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు? కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది? ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది? ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది? ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు.

నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం..

యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, దిల్లీలో ధర్నా చేద్దాం? మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే? ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

నీటిని తరలించుకుపోతుంటే శిలావిగ్రహాల్లా చూస్తున్నారు..

బీఆర్ఎస్ ప్రభుత్వం లేనందువల్ల, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉన్నందువల్ల నీటిని తరలించుకునేందుకు చంద్రబాబుకు సులువు అయింది. ఇష్టం వచ్చినట్లు జలదోపిడీ జరుగుతోంది, ప్రశ్నించాల్సిన ముఖ్యమంత్రి పరోక్షంగా సహకరిస్తున్నారు. ఈ ఏడాది ఇవాల్టి వరకు కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదు. కృష్ణా బోర్డు కేంద్రం నియంత్రణలో ఉందా? ఏపీ నియంత్రణలో ఉందా? అన్న అనుమానం కలుగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. నీటిని తరలించుకుపోతుంటే శిలావిగ్రహాల్లా చూస్తున్నారు. అవసరమైతే అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకెళ్ళి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఉండి ఏం లాభం? కేంద్ర మంత్రిగా ఉండి నీళ్ళు తెస్తారా? చంద్రబాబుకు వత్తాసు పలుకుతారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

గురు దక్షిణ చెల్లించుకుంటున్నారేమో?

ప్రధాని, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఇంటి ముందు ధర్నా చేద్దాం. రాష్ట్రం కోసం ఉపయోగపడని పదవులు ఎందుకు? సందర్భాన్ని బట్టి స్పందించాలి. నాగార్జున సాగర్ నుంచి సీఆర్పీఎఫ్ బలగాలు ఉపసంహరించాలి, లేదంటే శ్రీశైలంలో కూడా పెట్టాలి. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి చేత కావడం లేదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపి తెలంగాణ ప్రయోజనాలు కాపాడేలా చూడాలి. ప్రాజెక్టులకు అనుమతులు తేవడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. 15 నెలలు అయినా ప్రాజెక్టులకు అనుమతులు తేవాల్సింది? డీపీఆర్‌లు వెనక్కు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఉద్దేశపూర్వకంగా మేడిగడ్డను పండబెట్టారు, ఆర్నెళ్లలో మరమ్మత్తులు పూర్తి చేసే అవకాశం ఉన్నా చేయడం లేదు. ఏపీ యథేచ్ఛగా నీరు తీసుకుపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని కోరడం కాదు? ఇప్పుడు పోతున్న నీటి గురించి మాట్లాడాలి, కేంద్ర మంత్రి ఇంటి ముందు ధర్నా చేస్తే బాగుంటుంది. కేసీఆర్ ప్రతినిత్యం సమీక్ష చేసేవారు? ఇప్పుడు సీఎం, మంత్రి కనీసం పట్టించుకోవడం లేదు. గత పాలకుల పుణ్యం కారణంగానే తెలంగాణకు 299 టీఎంసీల తాత్కాలిక కేటాయింపు జరిగింది. తెలంగాణకు 575 టీఎంసీల నీరు తెచ్చుకునేందుకు సెక్షన్ 3 దోహదపడుతుంది.

కేవలం నిర్లక్ష్యం, వైఫల్యం, లొంగిపోయిన కారణంగానే నీటి దోపిడి. రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య పరోక్ష సంబంధం? గురు దక్షిణ చెల్లించుకుంటున్నారేమో? రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేయాలి, మేమూ కలిసి వస్తాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

ప్రజాబలం

21 ఫిబ్రవరి 2025 శుక్రవారం

# 'ఆపరేషన్ కగార్'తో జరిగేదేమిటి?

నక్సలైట్ ఉద్యమం పూర్తిగా హింసను వది లిపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో పాల్గొనా ల్సిన అవసరం ఉంది. అలాగే, ప్రభుత్వం తిరుగుబాటుదారుల ప్రాథమిక సమస్యల ను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవా లి. భూసంస్కరణలు, గ్రామీణ అభివృద్ధి, సామాజిక, -ఆర్థిక, న్యాయం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. తిరుగుబాటుదారులకు సామాజిక జీవితంలో తిరిగి చేర్చేందుకు పునరావాస ప్రణాళికలు రూపొందించాలి. సాయుధ పోరాటం ద్వారానే మార్పును తేవగలదనే లక్ష్యంగా ఉండవచ్చు. కానీ, చారిత్రకంగా చూస్తే ప్రజాస్వామ్య మార్గమే స్థిరమైన పరిష్కారం. హింసను వదిలిపెట్టి ప్రజా స్వామ్య వ్యవస్థలో సమస్యలను పరిష్కరిం చుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధిని, శాంతిని సాధించవచ్చు. సమాజ మార్పును సాయుధ పోరాటం ద్వారా సాధించాలని ప్రయత్నించడం ఒక సిద్ధాంతానికి ఆచరణ రూపం కావచ్చు. కానీ చారిత్రక క్రమంలో దీర్ఘకాలిక సంఘర్షణలు భారీ ప్రాణ నష్టం చేకూరుస్తాయి. సామాజిక అస్థిరతలకు దారితీస్తుంది. దీనికి విరుద్ధంగా ప్రజాస్వామ్య విధానాలను అనుసరిస్తే ఆ సమస్యలను పరిష్కరించేందుకు, రాజకీయ లక్ష్యాలను సాధించేందుకు స్థిరమైన, సమగ్ర మార్గాన్ని అందిస్తుంది. గ్లోబల్ పీస్ ఇండెక్స్ నివేదికల ప్రకారం గత దశాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన వివిధ సాయుధ సంఘర్షణలు ప్రధానంగా అధికారం పట్ల నిషేధం విధించే ప్రబలమైన పాలక వ్యవస్థల కిందే చోటుచేసుకున్నాయి. ముఖ్యం గా మధ్యప్రాచ్యం, ఉత్తరాఫ్రికా, ఉప సహారా ఆఫ్రికాలో ఇవి మరింత తీవ్రంగా కనబడుతున్నాయి. ఈ హింస తీవ్ర మానవీయ సంక్షోభాలకు కారణమవ్వడంతో పాటు, ఆర్థిక పురోగతిని అడ్డుకుంటూ, సామాజిక సమగ్రతను చెదరగొట్టాయి. దీని విరుద్ధంగా, ప్రజాస్వామ్య పాలనను స్వీకరించిన దేశాలు ఎక్కువ స్థిరతను, అభివృద్ధిని సాధించాయి. ఉదాహరణగా కోల్డ్‌వార్ ముగిసిన తర్వాత, ప్రజాస్వామ్య మార్గాన్ని అవలంబించిన తూర్పు యూరోప్ దేశాలు, రాజకీయ స్థిరతను, ఆర్థిక వృద్ధిని అనుభవించాయి. మార్పు సులభంగా రాకపోయినా, దీర్ఘకాలికంగా ప్రజాస్వామ్యం, పౌరసంబంధాల పెరుగుదల, ప్రభుత్వ జవాబుదారీతనం, మానవ హక్కుల పరిరక్షణ వంటి ప్రయోజనాలను అందించింది.అరబ్ స్ప్రింగ్ ప్రజాస్వామ్య పోరాటానికి, సాయుధ పోరాటానికి మధ్య వ్యత్యాసాన్ని బహిరంగంగా చూపిస్తుంది. ట్యునీషియాలో ప్రశాంత ఉద్యమం ప్రజాస్వామ్య సంస్కరణలకు దారి తీసింది. అయితే సిరియా లాంటి దేశాలు సాయుధ పోరాటంలో నలిగిపోగా, అవి తీవ్ర మానవీయ సంక్షోభాలను ఎదుర్కొంటూ తీవ్ర అస్థిరతను అనుభవించాయి. సమాచార విశ్లేషణలు కూడా ప్రజాస్వామ్య మార్గాన్నే సమర్థిస్తున్నాయి. జర్నల్ ఆఫ్ పీస్ రీసెర్చ్‌లో ప్రచురితమైన అధ్యయనంలో ప్రజాస్వామ్య దేశాలు, నియంతృత్వ పాలన కలిగిన దేశాలతో పోలిస్తే అంతర్గత సంఘర్షణలను తక్కువగా ఎదుర్కొంటాయని కనుగొన్నారు. భారతదేశంలోని నక్సలైట్, మావోయిస్టు తిరుగుబాటు, సామాజిక-, ఆర్థిక అసమానతలు, రాజకీయ వివక్షను ఎదుర్కొనే అసంతృప్తుల నుండి జన్మించింది. అయితే, ఇది సాయుధ పోరాటాన్ని ఆశ్రయించడంతో వేలాది మంది మరణించగా ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడింది. 1967లో పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్బరీలో భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా రైతుల తిరుగుబాటు నక్సలైట్ ఉద్యమానికి ఆరంభంగా మారింది. ఆ తర్వాత, ఇది పెద్ద ఎత్తున రక్తపాతం, విధ్వంసం సృష్టిస్తూ దేశంలోని తూర్పు, మధ్య, దక్షిణ భారత ప్రాంతాల్లో విస్తరించింది. 1980 నుండి 2015 మధ్యకాలంలో ఈ ఉద్యమం 20,012 మంది మరణాలకు కారణమైంది. ఇందులో 4,761 మంది నక్సలైట్లు, 3,105 మంది భద్రతా సిబ్బంది, 12,146 మంది సాధారణ పౌరులు ఉన్నారు. 2010 నుండి సంవత్సరానికి సగటున 417 మంది సాధారణ పౌరులు మావోయిస్టుల హింసకు బలయ్యారు. నక్సలైట్ హింస వల్ల పలు రాష్ట్రాల్లో పెట్టుబడులు తగ్గిపోయాయి, మౌలిక వసతుల అభివృద్ధి నిలిచిపోయింది, విద్య-, ఆరోగ్య సేవలు ప్రభావితమయ్యాయి. పేదరికం, వెనుకబడిన ప్రాంతాలు మరింత వెనుకపడటం జరిగింది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం అనేక వ్యూహాలను ప్రయోగించింది. 2009లో ప్రారంభమైన ఆపరేషన్ గ్రీన్ హంట్ కింద 75,000 మంది సైనికులు, పారామిలిటరీ దళాలను నక్సలైట్ ప్రభావిత రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు. అయితే, దీనివల్ల కొంతమంది తిరుగుబాటుదారులను నిర్మూలించినా, అనేక మందిపై మానవ హక్కుల ఉల్లంఘనల ఆరోపణలు రావడంతో ఈ పోరాటం మరింత సంక్లిష్టంగా మారింది. పార్టీలు వేరైనా కాంగ్రెస్, బిజెపి నేతల అసలు లక్ష్యం ఈ దేశంలో అడవులు, గనులు, పోర్టులు, ప్రభుత్వరంగ సంస్థలను, ప్రజల సహజ సంపదను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు ధారాదత్తం చేయడమే. కనుక ఈసారి చత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ల సందర్భంగా హోం మంత్రి అమిత్ షా 'మావోయిస్టు రహిత భారత్ అనే స్వప్నం సాకారమవుతోంది' అన్నారు. త్వరలో దేశంలో 'మావోయిస్టు ఉద్యమం' అంతరిస్తుంద'ని అన్నారు. ఇంతకు ముందు చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు, ఇప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పుడు నక్సల్స్‌ను రూపుమాపేందుకు ఫేక్ ఎన్‌కౌంటర్లతో సైనిక బలగాలతో వైమానిక దాడులు చేశారు. ఆధునిక ఆయుధాలతో ఉద్యమాన్ని అణచివేసేందుకు గట్టిగా కృషి చేస్తూనే ఉన్నారు. అయినా అది కొనసాగుతూనే ఉంది. కానీ ఎందరో నక్సల్స్ మరణించినా ఈ ఉద్యమం ఏం సాధించింది? ఆత్మపరిశీలన చేసికొని సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటే మంచిది. రాజ్యం బలంగా ఉంది. కక్షతో ఉంది. ఇప్పుడు ఉన్న దారి వెనుకకు తగ్గటం మంచిది.నక్సలైట్ ఉద్యమం దశాబ్దాలుగా సాగుతున్నా తన లక్ష్యాలను సాయుధ పోరాటం ద్వారా సాధించలేకపోయింది. దీని విరుద్ధంగా ప్రజాస్వామ్యాన్ని స్వీకరించిన రాష్ట్రాలు మేలైన అభివృద్ధిని సాధించాయి. ఉదాహరణగా కేరళను పరిశీలిస్తే అక్కడ వామపక్ష రాజకీయాలు ప్రభావవంతంగా ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థకు కట్టుబడి ఉండటం వల్ల అది నక్సలైట్ హింసను నివారించగలిగింది. సమగ్ర భూసంస్కరణలు, సమాజ సంక్షేమ కార్యక్రమాలు, విద్య -ఆరోగ్య రంగాల్లో మెరుగైన అభివృద్ధి కేరళను మిగిలిన రాష్ట్రాల కంటే ముందుకు నడిపించాయి. ఇక ఢిల్లీలో అవినీతికి వ్యతిరేక ఉద్యమం నుండి ఉద్భవించిన ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) ప్రజాస్వామ్య ప్రక్రియను అనుసరించి విజయాన్ని సాధించింది. ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చి విద్య, ఆరోగ్యం, ఇతర ప్రజాసేవలను మెరుగుపరిచింది. ఇది ప్రజాస్వామ్య మార్గంలో మార్పు సాధ్యమనే విషయాన్ని నిరూపించింది. నక్సలైట్ ఉద్యమం పూర్తిగా హింసను వదిలిపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో పాల్గొనాల్సిన అవసరం ఉంది. అలాగే, ప్రభుత్వం తిరుగుబాటుదారుల ప్రాథమిక సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. భూసంస్కరణలు, గ్రామీణ అభివృద్ధి, సామాజిక, -ఆర్థిక, న్యాయం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. తిరుగుబాటుదారులకు సామాజిక జీవితంలో తిరిగి చేర్చేందుకు పునరావాస ప్రణాళికలు రూపొందించాలి. సాయుధ పోరాటం ద్వారానే మార్పును తేవగలదనే లక్ష్యంగా ఉండవచ్చు. కానీ, చారిత్రకంగా చూస్తే ప్రజాస్వామ్య మార్గమే స్థిరమైన పరిష్కారం. హింసను వదిలిపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యలను పరిష్కరించుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధిని, శాంతిని సాధించవచ్చు. నక్సలైట్ ఉద్యమం అసమానతల సమస్యలనుండి పుట్టినా హింసాత్మక మార్గాన్ని అనుసరించడం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరిగింది. ప్రజాస్వామ్య మార్గాన్ని స్వీకరించడం ద్వారానే అసమానతలను తగ్గించి, అభివృద్ధి సాధించగలం. నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో శాశ్వత శాంతి, న్యాయబద్ధమైన మార్పు రావాలంటే ప్రజాస్వామ్య మార్గాన్నే అనుసరించాలి.

## మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి-20 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బరితెగించి ముందుకు పోతుందనడానికి నిదర్శనం మానసిక ఆనందం పొందడానికి సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారమే రోత పుట్టించే రాతలు పిచ్చి పిచ్చి ప్రేలాపనలు బీఆర్ఎస్ చేస్తున్నారు.సిరిసిల్ల బీఆర్ఎస్ భవన్ కబ్జాకు గురైన ప్రాంతం నుండి ఐఏఎస్ అధికారిని పట్టుకొని అనరానీ మాటలు అన్న రోజు మేము తీవ్రంగా ఖండించడం జరిగింది.ఐఏఎస్ కు క్షమాపణ చెప్పాలని ఆనాడు మేము డిమాండు చేశాం.రాష్ట్ర ఐఏఎస్,ఐపీఎస్, ఐఎఫ్ఎస్ ల సంఘాలు కేటీఆర్ ను వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని హెచ్చరికలు జారీచేసిన వారి ఆలోచన విధానంలో మార్పు రాలేదు.రెండు రోజులుగా సోషల్ మీడియాలో ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీ ద్వారా దుబాయ్ కేంద్రంగా నడపబడుతున్న కొన్ని సోషల్ మీడియాల అకౌంట్స్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై అనేక ఆరోపణలు చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ చట్టాన్ని సంరక్షిస్తే వారిపై నిందలు వేస్తున్నారు.గత ప్రభుత్వం హయంలో సుమారు వెయ్యి ఎకరాల పైన ప్రభుత్వ భూములు కబ్జాలు చేశారు.నేను పట్నంలో కబ్జా చేస్తా మీరు పల్లెలో కబ్జా చేయండి అన్నట్లుగా కేటీఆర్ తీరు ఉంది.కబ్జా చేసిన భూభాగోతాలు వెలికి తీసి చట్టాన్ని కాపాడే విధంగా ప్రభుత్వమిచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తే మీకు కంట్లో నాలసయ్యాడని భావించి వారు కబ్జా చేసిన భూములను ప్రభుత్వానికి వెళ్ళిపోతాయని భావిస్తూ కలెక్టర్ వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూస్తున్నారు.ఇంతకంటే నీచమైన సంస్కృతి మరొకటి ఉంటుందా..??మీరు టెలిఫోన్ ట్యాపింగ్ చెసి జడ్జిలు,సినిమా తారలు, భార్యాభర్తలు మాట్లాడుకున్న మాటలు విన్నారే ఇదైనా మీ సంస్కృతి.మొన్నటి ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టడం జరిగింది. ప్రజలు ప్రజాధనాన్ని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ప్రజా ప్రభుత్వానికి అవకాశం ఇవ్వడం జరిగింది.సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ ఉన్నతాధికారులను ట్రోల్ చేయొద్దని మీ కార్యకర్తలకు చెప్పాల్సింది పోయి కేటీఆర్ ట్విట్టర్లో ట్వీట్ చేస్తున్నారు.స్వయానా జిల్లా కలెక్టర్ నా పైన ఎలాంటి కేసు లేదని ప్రకటించిన కేసులు ఉన్నాయన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.వ్యక్తిగత జీవితంపై తప్పుడు ఆరోపణలు చేసిన వారు వెంటనే క్షమాపణలు చెప్పాలి.ఎలక్షన్ కోడ్ అమలులో ఉండి రాజకీయ నాయకుల ఫోటోలు, శిలాఫలకాలు ముసుగు వేస్తారన్న సంగతి మీకు తెలియదా.మీ బొమ్మలతో ప్రభుత్వల స్థలంలో కట్టిన టీ స్టాల్ లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని చెప్పడం తప్పు.ఉపాధి పోగొట్టాలని ఆలోచన మాకు లేదు.చిరు వ్యాపారులకు మేము వ్యతిరేకం కాదు,కేటీఆర్ మాట్లాడుతూ నేను లెక్కపెడుతున్న రాసి పెడుతున్న అసెంబ్లీలో కూర్చుని రాస్తున్న అనడం చూస్తుంటే ఏమనాలో అర్థం కావడం లేదు.ఒకరేమో బ్లాక్ బుక్ అని, ఒకరు రెడ్ బుక్ అని కొత్తగా పింక్ బుక్ అంటున్నారు.మీ పదేండ్ల అవినీతి అక్రమ పాలనలో మా కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టిన మేం భయపడలేదు.ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో రాజకీయ నాయకుల ఫోటోలు ఉండరాదని నియమనిబంధన చెప్తుంటే కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు.మేము ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలని కోరుతున్నాం.జిల్లా కలెక్టర్ ను టార్గెట్ చేస్తూ రోత పుట్టించే రాతలు రాస్తే భవిష్యత్తులో చూస్తూ ఊరుకోం జాగ్రత్త.డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో కూడా అవినీతి జరిగింది.సిరిసిల్ల ప్రాంతంలో జరిగిన భూభాగోతాలు, డబల్ బెడ్ రూమ్ లలో అవినీతి, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన వారిని వదిలిపెట్టం.ప్రభుత్వ%శీ% అధికారులకు అండగా ఉంటుందన్నారు,భూ కబ్జా చేసిన వారు, డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో అవినీతి చేసిన వారు , రోడ్లు వేసి బిల్లు తీసుకొని మళ్ళీ రెండోసారి బిల్లు తీసుకున్న వారు స్వచ్ఛందంగా తిరిగి ప్రభుత్వ సొమ్మును ఇచ్చేయాలి.ప్రభుత్వ అధికారుల మనోధైర్యం కోల్పోయేలా మీరు చేసే ప్రయత్నాన్ని చూస్తూ ఊరుకోము.

# స్టాండింగ్ కమిటీలో 15 అంశాలకు 6 టేబుల్ ఐటమ్ లకు కమిటీ ఆమోదం

**ప్రభుత్వం జీహెచ్ఎంసీకి 700 కోట్లు విడుదల చేయడంపై కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు**

**ఎస్టేట్స్ లో వస్తున్న ఆదాయం, ఆస్తుల వివరాలను అందించాలి**




**హైదరాబాద్,ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 20:** నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం 8వ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. ముఖ్యంగా జీహెచ్ఎంసీలో వివిధ రహదారుల విస్తరణ, మల్టీలెవల్ ఫ్లైఓవర్స్ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ అనుమతి కొరకు కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది. కమిటీ సమావేశంలో 15 అంశాలు, 6 టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... స్టాండింగ్ కమిటీ సమావేశాలు అన్ని కూడా ఆరోగ్యకరమైన స్నేహపూరిత వాతావరణంలో జరిగాయని, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసుకున్నామని, అందుకు పూర్తి స్థాయిలో స్టాండింగ్ కమిటీ సభ్యులందరూ సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం జీహెచ్ఎంసీ అభివృద్ధికి ఈ సంవత్సర కాలంలో 700 కోట్ల రూపాయాలు విడుదల చేసిందని తెలిపారు. రూ. 700 కోట్ల నిధులను విడుదల చేసిన ప్రభుత్వానికి స్టాండింగ్ కమిటీ సభ్యులందరూ కృత్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ క్రీడా ప్రాంగణాల పై సంబంధిత అధికారులు పూర్తి పర్యవేక్షణ చేసి జీహెచ్ఎంసీకి ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని కోరారు. అత్యధికంగా ఆదాయం వస్తున్న క్రీడా ప్రాంగాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో ప్రజల కోసం పనిచేయాలని అన్నారు. సభ్యులందరితో కలిసి పనిచేయడం తనకు ఒక మంచి అనుభవమని పేర్కొన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా రోడ్ల విస్తరణ, జంక్షన్లు, పార్కులు, క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఆయా అభివృద్ధి పనులకు గాను ప్రతి జోన్ కు 25 కోట్ల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీకి సంబంధించిన ఆస్తుల వివరాలు, వాటి పై వస్తున్న ఆదాయ వివరాలను అందించాలని ఎస్టేట్ అడిషనల్ కమిషనర్ అశోక్ సామ్రాట్ కు కమిషనర్ సూచించారు. జీహెచ్ఎంసీకి సంబంధించిన ఆస్తులన్నింటినీ కాపాడేలా డిజిటలైజ్ చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మహమ్మద్ ముజాఫర్ హుస్సేన్, ఫాహెద్ బిన్ అబ్దుల్ సమద్ బిన్ అబ్దత్, మహమ్మద్ ఖాదిర్, పొడవు అర్చన, మహమ్మద్ నజీర్ ఉద్దీన్, గౌస్ ఉద్దీన్ మహమ్మద్, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, సబీహా బేగం, ఆవుల రవీందర్ రెడ్డి, కంది శైలజ, అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, చంద్రకాంత్ రెడ్డి, సత్యనారాయణ, సుభద్రాదేవి, అశోక్ సామ్రాట్, అలివేలు మంగతాయారు, పంకజ, యాదగిరి రావు, రఘు ప్రసాద్, ఈ.ఎన్.సి భాస్కర్ రెడ్డి, సీ.ఈ కోటేశ్వరరావు, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ చౌహాన్, అనురాగ్ జయంతి, రవికిరణ్, వెంకన్న, ఉపేందర్ రెడ్డి, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, చీఫ్ ఎగ్జామినర్ (అకౌంట్స్) వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన అంశాలు

1. హెచ్-సిటీ కింద కేబీఆర్ పార్కు క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వద్ద 30 మీటర్లు, 36, మరియు 66 మీటర్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ, మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణాల కోసం 18 ఆస్తుల సేకరణకు ప్రభుత్వ అనుమతి కోసం కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.

2. హెచ్-సిటీ కేబీఆర్ పార్కు జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ జంక్షన్ వద్ద రోడ్డు విస్తరణ 36 మీటర్లు, 40.5, మరియు 45 మీటర్ల వెడల్పుతో మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి 47 ఆస్తుల సేకరణకు ప్రభుత్వ అనుమతి కోసం కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.

3. హెచ్-సిటీ కింద కేబీఆర్ పార్కు ముగ్గా జంక్షన్ వద్ద 30 మీటర్లు, 36 మీటర్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ, మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణాల కోసం 40 ఆస్తుల సేకరణకు ప్రభుత్వ అనుమతి కోసం కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.

4. అక్టోబర్, 2024 నుండి డిసెంబర్ 2024 వరకు జిహెచ్ఎంసి కి సంబంధించిన ఆదాయ, వ్యయాలను సమాచారం నిమిత్తం కమిటీ సమర్పించడం.

5. శేరిలింగంపల్లి జోన్ యూసుఫ్ గూడ సర్కిల్ బోరబండ లోని స్లమ్ ఏరియా నిరుద్యోగ యువత, నిరుపేద మహిళలకు సీ.ఎస్.ఆర్ కింద లైట్ హౌస్ కమ్యూనిటీ ఫౌండేషన్ వారి సొంత నిధులతో సెంటర్ ఫర్ స్కిల్లింగ్ అండ్ లవ్లీ హుడ్ ప్రోగ్రాం ద్వారా శిక్షణలు నిర్వహించుటకు ఒక సంవత్సర కాలం పాటు బోరబండ జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ ను స్వాధీనం చేయుటకు అనుమతిస్తూ సంబంధిత ఏజెన్సీ తో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఎం.ఓ.యు చేయుటకు కమిటీ ఆమోదం.

6. బండ్లగూడ మండలం కందికల్ గ్రామంలో మిధాని బస్ స్టేషన్, బస్ డిపో నిర్మాణం కోసం టీ.జీ.ఎస్.ఆర్టీసీ కి కేటాయించిన 5.37 ఎకరాల ప్రభుత్వ భూమికి ఎన్.ఓ.సి జారీ చేయుటకు జీహెచ్ఎంసీకి సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.

7. బుద్ధ భవన్ లో నాలుగో అంతస్తు ఏ బ్లాక్ లో గల తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ లీజు వ్యవధి తదుపరి రెండు సంవత్సరాలు పొడిగింపునకు (19-07-2023 నుండి 18-07-2025 వరకు) మరియు అద్దె పెంపునకు కమిటీ ఆమోదం.

8. అల్విన్ ఎక్స్ రోడ్ మియాపూర్ నుండి హఫీజ్ పేట్ ఫ్లైఓవర్ వరకు ప్రతిపాదిత 24 మీటర్ల రోడ్డును 60 మీటర్ల విస్తరణ మార్చుటకు 132 ఆస్తుల సేకరణకు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ అనుమతికి సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.

9. హెచ్-సిటీ కింద ఖాజాగూడ జంక్షన్ వద్ద మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సవరించిన జంక్షన్ ఇంప్రూవ్ మెంట్ ప్రణాళిక మేరకు 10 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.

10. రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ లో భాగంగా రోడ్ నెం.82 నుండి ఫిల్మ్ నగర్ మీదుగా ఏబీఎన్ రోడ్డు వరకు 24 మీటర్ల రోడ్డు వెడల్పునకు 13 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.

11. గాజుల రామారం హనుమాన్ దేవాలయం కైసర్ నగర్ నుండి మిథిలా నగర్ జీహెచ్ఎంసీ పరిధి వరకు 30 మీటర్ల రోడ్డు వెడల్పునకు 40 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.

12. హెచ్-సిటీ కింద ఐఐటీ జంక్షన్ వద్ద ప్రతిపాదిత మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి రీవైజ్డ్ జంక్షన్ ఇంప్రూవ్ మెంట్ ప్లాన్ కొరకు 65 మీటర్లు, 36 మీటర్ల రోడ్డు అభివృద్ధి 21 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.

13. రంగేలి కిడికి ఎక్స్ రోడ్ నుండి ఇమ్మా-ఈ-ఖాసీం అలావా వరకు ప్రతిపాదిత 12 మీటర్ల రోడ్డు అభివృద్ధి కొరకు 76 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.

14. గోపన్ పల్లి అపర్ణ హిల్స్ నుండి వట్టినాగుల పల్లి విలేజ్ రోడ్ వరకు ప్రతిపాదిత 30 మీటర్ల రోడ్డు అభివృద్ధికి 4 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.

15. మిధాని బస్టాప్ నుండి మాజిద్ ఈ గులాం హౌస్ వరకు 12 మీటర్ల రోడ్డు అభివృద్ధిలో భాగంగా 38 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.

టేబుల్ ఐటమ్స్

1. జూబ్లీహిల్స్ లోని బంజారా భవన్ నుండి బంజారా చెరువు వరకు వరద నీటి కాలువ ను నిర్మించుటకు రూ.22.17 కోట్లు మంజూరికి కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.

2. ఎల్బీనగర్ జోన్ ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ వివేకానంద విగ్రహం నుండి కావేరి నగర్ కల్వర్ట్ వరకు రూ. 6 కోట్ల వ్యయంతో 100 మిల్లీ మీటర్ డయా పైప్ లైన్ నిర్మించుటకు పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం.

3. ఈ-ఆఫీస్ అప్లికేషన్ పనులకు మెస్సర్స్ రైల్ టెల్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ కు మూడు సంవత్సరాల కాలానికి గాను రూ. 3,09,79,068 చెల్లించుటకు పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం.

4. జీహెచ్ఎంసీ పరిధిలో 1600 కొత్త సిసిఎంఎస్ బాక్స్ ల కొనుగోలుకు గాను మెసర్స్ సన్రేస్ ఏజెన్సీ కు కేటాయించిన పనికి గాను రూ. 2,26,52,224 లకు అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ మరియు రాటిఫికేషన్ కు కమిటీ ఆమోదం.

5. ప్రగతి నగర్ నుండి వయా ఎల్లమ్మ బండ మహదేవపురం వెటర్నరీ హాస్పిటల్ వరకు ప్రతిపాదిత 30 మీటర్ల లింక్ రోడ్ కొరకు 8 ఆస్తుల సేకరణకు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.

6. దారుసలాం నుండి చక్నావాడి కల్వర్ట్ వరకు ఆర్.సి.సి బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి రూ. 740 లక్షల అంచనా వ్యయానికి పరిపాలన అనుమతి కొరకు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ కమిటీ ఆమోదం.

# సీఎంని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసిన ఆర్యవైశ్య ప్రముఖులు



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 20:ఆర్య వైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా ప్రజాస్వామ్యయుతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎంఓ ఓ ఎస్ డి శేషాద్రిని ఆదేశించారు. ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు మిగతా సంఘాల ఎన్నికలకు ఆదర్శంగా ఉండాలి. అందుకు అధికారికంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్త చర్యలను చట్ట రీత్యా తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. అలాగే తను కల్వకుర్తి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్య వైశ్యుల ముద్దు బిడ్డ రోశయ్య విగ్రహాన్ని హైదరాబాదులోని ఆయన ఇంటికి సమీపంలో గల ప్రకృతి చికిత్సఆలయంలో ఏర్పాటు మరియు ఆ దారికి రోశయ్య మార్గము గా నామకరణం చేయడానికి చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. అపర తెలంగాణ గాంధీగా పేరున్న మరో ఆర్యవైశ్య ముద్దు బిడ్డ, వెల్దండ గ్రామానికి చెందిన బికుమాండ్ల ముత్యాలు విగ్రహావిష్కరణ సందర్భంగా రోశయ్య తనను వెన్నుతట్టి ప్రోత్సహించిన విషయాన్ని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. సీఎం ను కలిసిన ఆర్యవైశ్య ప్రముఖుల్లో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్తా, ఉమ్మడి ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు గంజి రాజమౌళి గుప్తా, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, నందారం ప్రశాంత్, మహాసభ విద్యా కమిటీ చైర్మన్, అధ్యక్ష్య అభ్యర్థి మిడిదొడ్డి శ్యాంసుందర్, ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వంగూరు సురేష్, చకిలం రమణయ్య తదితరులు ఉన్నారు.

## మంచు దుప్పట్లో యాదాద్రి దేవాలయం

యాదాద్రి ప్రకృతి అందాలు సప్త శిఖరాలను తాకుతూ వెళ్లడం ఎంతో కనువిందు చేసింది యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రకృతి ఒడిలో ఊయలలోకింది ఉదయాన్నే మంచు దుప్పటి కప్పేసింది ప్రధాన ఆలయం అందాలు రెండు కన్నులతో చూడాలంటే ఎంతో పుణ్యం చేసుకొని ఉండాలి.. మహా విమాన రాజగోపురం బంగారు తాపడం పూర్తి కావడం జరిగింది. మహా కుంభాభిషేకానికి వేల సమయం ఈనెల 23వ తేదీన జరగనుంది.. ఆలయ మాడవీధులు పూర్తిగా మంచుతో కప్పుకపోవడంతో పర్యాటకులు ఆ అందాలను వారి సెల్ఫోన్ లో బంధిస్తున్నారు.. మంచు పర్వతాలు గోపురాలను తాకి వెళ్లే విధంగా మంచు కురవడం జరిగింది.

## భారత పరిశోధనల పితామహుడు

శాంతి స్వరూప్ భట్నాగర్ (ఫిబ్రవరి 21, 1894 – జనవరి 1, 1955) గురించి తెలియని వారుండరు. భారతదేశం గర్వించదగ్గ శాస్త్రజ్ఞుడు భట్నాగర్.

భట్నాగర్ ను భారత పరిశోధన శాలల పితామహుడిగా అభివర్ణిస్తారు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ప్రథమ డైరెక్టర్. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ తొలి మొదటి ఛైర్మన్. దేశంలో మొత్తం 12 పరిశోధన శాలలను ఆయన స్థాపించాడు. ఆయన జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం శాంతి స్వరూప్ భట్నాగర్ పురస్కారం స్థాపించింది.

శాంతి స్వ రూప్ భట్నాగర్ బ్రిటిష్ ఇండియా లోని పంజాబ్ ప్రాంతంలోని, ఇప్పటి పాకిస్తాన్లో ఉన్న షాపూర్లో, హిందూ కాయస్థ కుటుంబంలో 1894 ఫిబ్రవ రి 21న భట్నాగర్ జన్మించాడు. చిన్ననాటి నుండి సాహిత్యమన్నా, విజ్ఞాన శాస్త్రమన్నా విపరీతమైన ఆసక్తిని పెంచు కున్నాడు. కవిత్వం లో మంచి ప్రవేశ ముండేది. బాల్యం నుండే బొమ్మలు, యంత్ర పరికరా లు చేయటంలో ఆసక్తి కనబరిచే వాడు. తన ప్రాథమిక విద్యను దయానంద్ ఆంగ్లో-వేద ఉన్నత పాఠశాల, సికింద్రా బాద్ (బులంద్ షహర్ ) నుండి పూర్తి చేశాడు. 1911లో లాహోర్ లోని కొత్తగా స్థాపించ బడిన దయాల్ సింగ్ కాలేజీలో చేరాడు. భట్నాగర్ 1913లో పంజాబ్ విశ్వ విద్యాలయం ఇంటర్మీడియట్ పరీక్షలో ఉత్తీర్ణుడ య్యాడు. ఫోర్మాన్ క్రిస్టియన్ కళాశాలలో చేరాడు. 1916లో భౌతిక శాస్త్రంలో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాడు.

విదే శాల్లో చదువుకోవడానికి దయాళ్ సింగ్ కాలేజ్ ట్రస్ట్ ద్వారా స్కాలర్ షిప్ పొంది, యూనివర్సిటీ కాలేజ్ లండన్లో 1921 లో సైన్స్లో డాక్టరే ట్ పొందాడు.

భారతదేశానికి తిరిగి వచ్చి, కొత్తగా స్థాపించ బడిన బనా రస్ హిందూ విశ్వవిద్యాలయం లో రసాయన శాస్త్ర ప్రొఫెసర్గా చేరా డు. తర్వాత విశ్వ విద్యాలయం లోని ఫిజికల్ కెమిస్ట్రీ ప్రొఫెసర్, యూనివర్సిటీ కెమికల్ లాబొరే టరీస్ డైరెక్టర్గా లాహోర్కు మారాడు. మాగ్నెటోకెమిస్ట్రీ, ఫిజిక ల్ కెమిస్ట్రీ ఆఫ్ ఎమల్షన్ రంగాలలో పరిశోధనతో పాటు, అప్లైడ్ కెమిస్ట్రీ లో కూడా గణనీయమైన కృషి చేసాడు.

రావల్పిండి ప్రాంతంలో ఒక బ్రిటిష్ కంపెనీ చమురు అన్వేషణా కార్యక్రమం చేపట్టిన రోజుల్లో ఒక సమస్య ఎదురైంది.

చమురు ఉన్న ప్రాంతం బురదమయంగా ఉండేది. పైగా డ్రిల్ చేసిన బురద ఉప్పు నీటితో కలిసి గట్టిగా రాయిలాగా మారి, డ్రిల్లింగ్ కు అంతరాయం కలిగించేది. ఒక దశలో పనిపూర్తిగా ఆగిపోయేది.

అపుడు కంపెనీవారు భట్నాగర్ ను సలహా కోరారు. భట్నాగర్ ఈ సమస్యను కూలం కషంగా పరిశీలించి అతిసులభ మైన, చవకైన పరిష్కారాన్ని సూచించాడు. డ్రిల్ చేసిన బురదకు జిగురు కలపమని సలహా ఇచ్చా డు. జిగురు కలిపిన బురదకు స్నిగ్ధత తక్కువై గట్టిపడకుండా ఉండటంతో బ్రిటీష్ కంపెనీ కొన్ని లక్షల రూపాయల నష్టం నుండి బయట పడింది. వెంటనే కంపెనీ వారు ఆయనకు లక్షాయాభై వేల రూపాయలు బహుకరించారు. ఆ సొమ్మును లాహెరు యూనివర్శిటీకి చమురు పరిశోధనల కోసం విరాళంగా ఇచ్చాడు. భట్నాగర్ చమురు పరిశోధనా భివృద్ధికి ఎంతో కృషి చేశాడు. మైనాన్ని వాసన లేకుండా ఎలా రూపొందించాలో ఆయన తెలియ చేశాడు.

కిరోసిన్ ను శుద్ధి చేయ డం, వెలుగును ఎక్కువ చేయటం, ఆదా చేయడం గురించి భట్నాగర్ విలువైన సమాచారాన్ని అందించా డు. పెట్రోలియం నుండి విడుదల య్యే వ్యర్థ పదార్థాలను చమురు పరిశ్రమలో ఎలా ఉపయోగించాలో పరిశోధించాడు. ఆయన జూ×= కు డైరెక్టరయ్యాడు. వ్యర్థ పదార్థాల నుండి ప్లాస్టిక్స్ చేయడం, రబ్బరు వస్తువులను రూపొందించడం వంటి పరిశోధనలను ముమ్మరం చేశాడు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ స్వయం ప్రతిపత్తి సంస్థగా, 28 సెప్టెంబర్ 1942న అమలులోకి వచ్చింది. 1943లో ఆయనను ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీగా ఎన్ను కున్నారు. శాంతి స్వరూప్ భట్నాగర్... హెూమీ జహంగీర్ భాభా, ప్రశాంత చంద్ర మహలనోబిస్, విక్రమ్ సారాభాయ్ తదితరులతో పాటు భారతదేశ స్వాతంత్ర్యానంతర శాస్త్ర సాంకేతి క మౌలిక సదుపాయాలు, విధానా ల నిర్మాణంలో గణనీయమైన పాత్ర పోషించాడు. విద్యా మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా మరియు ప్రభుత్వ విద్యా సలహాదారుగా కూడా పని చేశాడు.

నేషనల్ రీసెర్చ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (చీ=ణజ) ఆఫ్ ఇండియా స్థాపనలో అతను కీలక పాత్ర పోషించి, దేశంలో ఇండస్ట్రి యల్ రీసెర్చ్ అసోసియేషన్ ఉద్యమానికి నాంది పలికాడు. భట్నాగర్ భారత దేశములో వివిధ ప్రాంతాలలో...సెంట్రల్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నలాజికల్ ఇన్స్టిట్యూట్ మైసూర్ , నేషనల్ కెమికల్ లాబొరేటరీ పూణే , నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ న్యూఢిల్లీ , నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీ జంషెడ్పూర్ , సెంట్రల్ ఫ్యూయల్ ఇన్స్టిట్యూట్ ధన్బాద్ వంటి మొత్తం 12 జాతీయ ప్రయోగ శాలలను స్థాపించాడు. నెహ్రూ హయాంలో ప్రభుత్వం నుండి నిధులను సమకూర్చి చమురు పరిశోధనా వనరులను అభివృద్ధి చేశాడు. దేశంలో చమురు వనరు లు, చమురు నిక్షేప స్థావరాలు, అణుఖనిజ పరిశ్రమలు అభివృద్ధి చెందాయంటే అది భట్నాగర్ కృషే ప్రధాన కారణం. భట్నాగర్ 1955 జనవరి 1వ తేదీన మరణించాడు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో శాస్త్ర వేత్తలు కనబరిచిన ప్రతిభకు నిదర్శనంగా, ఆయా రంగాలకు వారు అందించిన సేవలకు గుర్తింపు గా ప్రతి ఏటా ఇచ్చే శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డులు భారత శాస్త్ర రంగంలో అత్యున్నతమైనదిగా పరిగణిస్తారు. ఈ పురస్కారం మొదటి సారి 1958 లో యివ్వబడి నది. 45 సంవత్సరాల వయసు వరకు, శాస్త్ర మరియు సాంకేతిక రంగాలలో పరిశోధన చేస్తూ ఉంటే ఈ పురస్కారానికి అర్హత పొందు తాడు. ఈ పురస్కారం ఒక పతకం, నగదు బహుమతి 5 లక్షలు అందజేయ బడుతుంది. అదనంగా ఆ పురస్కార గ్రహీత 65 వ సంవత్సరం వరకు ప్రతీ నెలా రూ. 15,000 అందజేయ బడుతుంది.

## ఖమ్మంలో చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలు

### ఫిబ్రవరి 22నుండి మార్చి1 వరకూ పోటీలు

### ముఖ్య అతిథులుగా రానున్న జిల్లా ఉన్నతాధికారులు

### చీఫ్ రిఫరీగా రానున్న ప్రవీణ్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి పిబ్రవరి 20 (ప్రజాబలం)**ఖమ్మం గుమ్మంలో మొట్టమొదటిసారిగా జాతిస్తాయి టెన్నిస్ క్రీడా పోటీలకు రంగం సిద్ధమైంది. ఫిబ్రవరి 22వ తారీకు నుంచి మార్చి ఒకటి వరకు జరగనున్న నేషనల్ టెన్నిస్ పోటీల్లో భాగంగా చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ జాతిస్తాయి టెన్నిస్ పోటీలకు ఖమ్మం వేదికైంది. ఈ మేరకు ఖమ్మం జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చల్లపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కాసినేని, ట్రెజరర్ కాంపాటి సత్యనారాయణ, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి తుంబూరు సునీల్ రెడ్డి తదితరులు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు ఈనెల 22వ తేదీన ప్రారంభం కానున్న టెన్నిస్ పోటీలు మార్చి 1వ తేదీ వరకు జరుగుతాయని వారు తెలిపారు నగదు బహుమతిగా విజేతకు రెండున్నర లక్షల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు ఇప్పటివరకు జాతీయ స్థాయిలో 145 ఎంట్రీలు వచ్చాయని వారు తెలిపారు. క్రీడాకారులకు అన్ని రకాల వసతులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరి తెలిపారు.

## వైభవంగా అయిజ జాతర

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రజాబలం ప్రతినిధి:**అయిజ పట్టణంలోని తిక్క వీరేశ్వర స్వామి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.. బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడానికి పెద్ద సంఖ్యలో వేలాదిగా జనాలు తరలివస్తున్నారు.. ఈ ఉత్సవాలు మహాశివరాత్రి వరకు కొనసాగుతాయి.. జాతర ఉత్సవాల పురస్కరించుకొని ప్రజలను ఆకట్టుకునేలా ప్రతిరోజు ఒక్కొ కార్యక్రమం ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి నిర్వహిస్తున్నారు.. బ్రహ్మోత్సవాలను పురస్క రించుకుని చేతి రాళ్ళు, గుబ్బలు గుబ్బల గుండ్లు ఎత్తు పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీలలో 10 మంది పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ సి డి స్క్రీనింగ్



**ప్రజాబలం ఉప్పల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 20:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి ఫిబ్రవరి 20, 2025 నుండి మార్చి 31, 2025 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఎన్ సి డి స్క్రీనింగ్ డ్రైవ్ ను ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారుస్క్రీనింగ్ పనితీరుపై సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి, డా. ఉమా గౌరి సూపర్వైజర్లు, ఎ ఎన్ ఎమ్ లు మరియు ఆశా కార్యకర్తలు స్క్రీనింగ్ శాతం పెంచాలని సూచించారు. అలాగే, సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం ప్రతి రోజు ప్రామాణిక ఫార్మాట్లో నివేదికను పి హెచ్ సి/యు పి హెచ్ సి వైద్య అధికారులు సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఈ నివేదిక బి డి కె/పి డి కె/ఎస్ సి ల నుండి సమగ్ర డేటాను సేకరించి సమీకరించాల్సి ఉంటుంది అని ఆదేశించారు



# మిర్చి ధర ఎందుకు పడిపోయింది

గుంటూరు, ఫిబ్రవరి 20, ధరల చదరంగంలో మిర్చి రైతులు నిలువునా దగా పడ్డారు. కాచుకొని కూర్చున్న వ్యాపారులు.. అదును చూసి దెబ్బకొట్టారు. నిరుడు ఇదే సీజన్‌లో క్వింటాకు రూ.22 వేల చొప్పున వెచ్చించిన ఖరీదుదారులు.. ఈ ఏడాది సీజన్ నాటికి ధరలను అమాంతం తగ్గించారు. ఖరీదుదారుల వ్యూహానికి ధరలు నేలచూపులు చూస్తుండడంతో ఎర్ర బంగారం రైతులు బోరుమంటున్నారు. నిరుడు క్వింటా మిర్చిని రూ.22 వేల నుంచి రూ.23 వేల మధ్య కొనుగోలు చేయడంతో అన్నదాతలు ఈ పంట సాగుకు ఆశలు పెంచుకున్నారు. ఈ ధర మరికొంత పెరుగుతుందేమోనని కొందరు రైతులు కోల్డ్ స్టోరేజీల్లో భద్రపర్చుకున్నారు. ఇప్పుడు ధరలు దారుణంగా తగ్గడంతో నెత్తీనోరూ బాదుకుంటున్నారుగత సీజన్ వరకు మిర్చి ధర 21వేలకు పైగా పలికింది. అయితే.. సడెన్‌గా 13 వేలకు పడిపోవడం రైతులకు షాకిచ్చింది. అంతేకాదు క్వాలిటీ లేదంటూ కొన్ని చోట్ల తొలి కోత కాయ కూడా 10 వేలు నుంచి 12 వేలకే అడుగుతున్నారు. దాంతో మహమ్మారి తెగుళ్ల నుంచి పంటను కాపాడుకున్న మిర్చి రైతులు లబోదిబోమంటన్నారు. ధర పతనంతో ఆందోళనలకు దిగారు. ఈ క్రమంలోనే.. వైసీపీ అధినేత జగన్.. గుంటూరు మిర్చి యార్డ్‌ను సందర్శించడం కాకరేపింది. మిర్చి రైతులను పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కరాకు సుమారుగా రూ.లక్ష పైగా పెట్టుబడి పెట్టారు. స్థానికంగా కూలీల కొరత ఏర్పడటంతో ఇతర రాష్ట్రాల నుంచి వాహనాల్లో కూలీలను తెప్పించుకొని మరీ మర్చి పంటలు కోశారు. మిర్చి తోటల వద్ద కూలీలకు అన్ని సౌకర్యాలూ కల్పించారు. ఇలా మిర్చి కోతలకే ఎకరానికి సుమారు రూ.30 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. కానీ.. ఇంతలా శ్రమించి మిర్చిని కోసి మార్కెట్‌కు తీసుకెళ్తే ధరలు మాత్రం దారుణంగా పతనమై కన్పిస్తున్నాయి. నాణ్యతను బట్టి బహిరంగ మార్కెట్లో క్వింటా మిర్చి ధర రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు మాత్రమే పలుకుతోంది. దీంతో మిర్చి రైతుకు కంటతడి తప్ప మరేమీ లేకుండా పోతోంది. మరుసటి ఏడాది వరకూ కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉంచుదామంటే ఇప్పుడు పెట్టుబడులు పూడే మార్గం కన్పించడం లేదు. పైగా నిరుటి అనుభవం దృష్ట్యా అప్పటి ధర ఎలా ఉంటుందోనన్న అనుమానాలు వెంటాడుతున్నాయి. దీంతో కొందరు రైతులు ఇదే ధరలకు తెగనమ్ముకుంటుండగా.. మరికొందరు రైతులు మాత్రం తమ పంటను కల్లాల్లోనే నిల్వ ఉంచుకొని ధరల పెరుగుదల కోసం ఎదురుచూస్తున్నారు.

ఈ సందర్భంగా.. మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జగన్. 13వేల ధరతో మిరప రైతులకు పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే పంటలకు మద్దతు ధరలు కల్పించాలని.. లేనిపక్షంలో రైతుల తరఫున పోరాటాలకు దిగుతామని జగన్ హెచ్చరించారుఇక.. రైతుల ఆందోళనలతో మిర్చి ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. మిర్చి రైతులను ఆదుకోవాలంటూ కేంద్రానికి లేఖ రాశారు. ధరల స్థిరీకరణ నిధి కింద రేటు పెంచాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా ఏపీలో మిర్చి పంటలు దెబ్బతిన్నాయని.. మిర్చి రైతుల సమస్యను ప్రత్యేక కేసుగా గుర్తించాలని కేంద్రాన్ని కోరారు. అలాగే.. ఢిల్లీ పర్యటనలో మిర్చి రైతుల ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.మరోవైపు.. మిర్చి రైతుల విషయంలో జగన్ కామెంట్స్‌పై ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు రియాక్ట్ అయ్యారు. జగన్ తీరు కరెక్ట్ కాదని.. మిర్చికి మద్దతు ధర పెడితే అంతకుమించి రేటు పలకదని గుర్తుంచుకోవాలన్నారు. మిర్చి రైతుకు ఎక్కువ మేలు చేయాలనేదే తమ ప్రయత్నమని.. కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నామని అచ్చెన్నాయుడు తెలిపారు.

# ఎట్టకేలకు ప్రభల తీర్థానికి గుర్తింపు

కాకినాడ, ఫిబ్రవరి 20, నాలుగు శతాబ్ధాల నాటి ఉత్సవమది.

ఎన్నో తరాల నుంచి సంప్రదాయంగా కొనసాగిస్తోన్న మహోత్సవం. నేటికీ ఏ మాత్రం తగ్గని భక్తిపారవశ్యం. తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని ఏటా జరిగే తీర్ధమహోత్సవం. అదే జగ్గన్నతోట ప్రభల తీర్థ మహోత్సవం. లక్షల మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే ఈ ప్రభల తీర్థమహోత్సవం ఎంతో ప్రత్యేకం. పచ్చని తీవాచీ పరిచినట్లుగా ఉండే కోనసీమ నేలపై జరిగే ఈ వేడుక చూసేందుకు దేశ విదేశాల నుంచి భక్తులు, పర్యాటకులు తరలి వస్తారు.

అద్భుత ఘట్టం కోసం ఎదురు చూస్తు ఉంటారు. ఇప్పుడు ఈ ఉత్సవం రాష్ట్ర పండుగగా మారబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ ఛైర్మన్ పి.తేజస్వి ఈ మధ్య సమావేశమయ్యారు. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించాలని ఓ నివేదిక అందించారు. ఈ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి నుంచి సానుకూల స్పందన వచ్చినట్టు ఆమె తెలిపారు. దీనిపై కోనసీమ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అంబాజీపేట మండల పరిధిలోకి వచ్చే జగ్గన్నతోట కేవలం ఖాళీ కొబ్బరి తోట మాత్రమే. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని కనుమ రోజున జరిగే ఈ వేడుకకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. ఏకాశ రుద్రులుగా పిలిచే ప్రభలు అక్కడికి తరలిరాగా వారిని సమావేశపరిచి తిరిగి వెళ్లిపోవడమే ఈ తీర్థమహోత్సవంలోని ప్రధాన ఘట్టం. కేవలం తీర్థమహోత్సవం రోజునే అక్కడ ఇసుక వేస్తే రాలనంత మంది భక్తులు తరలి వస్తారు.

ఇది నాలుగు శతాబ్ధాలుగా జరుగుతుండగా ఇక్కడికి తీసుకువచ్చే ప్రభలను భుజాలపై మోసుకురావడం, పంటచేలు, కౌశిక కాలువలను దాటించుకుంటూ రావడం మరో ప్రత్యేకం.. మకర సంక్రమణ ఉత్తరాయణ మహా పుణ్యకాలంలో కనుమ నాడు కోనసీమలోని మొసలిపల్లి శివారు జగ్గన్నతోటలో జరిగే ఏకాదశ రుద్రుల సమాగమం ప్రాచీనమైనది. ప్రాచీన కాలంలో మొట్టమొదటిగా ఈ తోటలోనే ఈ పదకొండు గ్రామాల రుద్రులు సమావేశమయ్యారని ప్రతీతి. ఈ తోటలో ఏ విధమైన గుడి గానీ, గోపురం గానీ ఉండదు. ఇది పూర్తిగా కొబ్బరితోట. ఈ ఏకాదశరుద్రులు సంవత్సరానికి ఒకసారి ఇక్కడ సమావేశం అవ్వడంతో ఈ తోట విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది ఏకాదశరుద్రుల కొలువు. హిందూధర్మశాస్త్రాల ప్రకారం.. ఏకాదశరుద్రులు ఒక్కచోటకొలువు తీరేది ప్రపంచం మొత్తం మీదా ఒక్కచోటే అదీ వేదసీమ అయినటువంటి కోనసీమలోనే అంటారు. లోక కల్యాణార్థం ఈ పదకొండు గ్రామాల శివుళ్లు జగ్గన్నతోటలో సమావేశమై లోక విషయాలు చర్చిస్తారని ప్రతీతి. సుమారు 425 సంవత్సరాల క్రితం నుంచి ఈ సంప్రదాయం ఉందనీ తీవ్రమైన పరిస్థితులు వచ్చిన 17వ శతాబ్ధంలో ఈ 11 గ్రామాల రుద్రులు ఈ తోటలోనే సమావేశమై లోక రక్షణ చేపట్టారని అంటారు. అప్పటి నుంచి క్రమం తప్పకుండా ప్రతీ ఏటా కనుమ రోజు ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఈ రుద్రులను ఒక్కచోట చేర్చుతారు ఈ గ్రామస్తులు. సంస్థానదీశులైన శ్రీరాజావత్సవాయి జగన్నాధమహారాజుకు చెందిన ఈ తోట జగ్గన్నతోట అనే పేరుతో స్థిరపడింది.జగ్గన్నతోట ప్రభల తీర్థానికి అరుదైన గుర్తింపు లభించింది. భారత పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'ఉత్సవ్' విభాగంలో ఈవెంట్ అండ్ ఫెస్టివల్స్ జాబితాలో స్థానం దక్కింది. గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ ఏకాదశ రుద్రప్రభల తీర్థం విశిష్టతపై ప్రధాని నరేంద్ర మోదీ, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్రసింగ్ శెఖావత్‌కు లేఖ రాయగా, కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, ఈ గుర్తింపునిచ్చింది. 2023 జనవరి 26న గణతంత్ర వేడుకల్లోనూ ఏకాదశ రుద్రప్రభల నమూనాను ఏపీ తరపున శకటంగా ప్రదర్శించారు.

# ఏపీలో హాట్ పాలిటిక్స్...

విజయవాడ, ఫిబ్రవరి 20, ఆంధ్రప్రదేశ్‌లో ఎండలతోపాటు రాజకీయం కూడా వేడెక్కింది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్న ప్రభుత్వానికి జనంలో ఉంటూనే జగన్ మోహన్ రెడ్డి బదులిస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. అటు నుంచి అధికార పార్టీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. మరోవైపు షర్మిల ఇద్దరిపై విరుచుకుపడుతున్నారు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాజకీయం మిర్చి మసాలగా మారింది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పీడ్ పెంచినట్టు కనిపిస్తున్నారు. మంగళవారం జైల్లో వంశీని పరామర్శించారు. బుధవారం గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్లారు. అక్కడ రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన... ఆంధ్రప్రదేశ్‌లో రైతులు సంతోషంగా లేరని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి న్యాయం జరగడం లేదని విమర్శించారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని ధ్వజమెత్తారు. వైయస్ఆర్‌సీపీ హయాంలో రైతులకోసం ప్రవేశపెట్టిన సంస్కరణలన్నీ కనపడకుండా పోయాయి. గ్రామాల్లో ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. మా ప్రభుత్వ హయాంలో ఇతర పంట కొనుగోళ్లకు రూ.7,000 కోట్లు ఖర్చు చేసి ప్రతి రైతునూ ఆదుకున్నాం. నేడు కల్తీ విత్తనాలు, ఎరువులు బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి.? జూతిఇ.బిలితిబిబివతీ.ఇనీఎ/ఎ99బిజీటూబ0ఈకొత్తప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడి సాయం రావడం లేదని, సున్నా వడ్డీకి రుణాలు ఇవ్వలేకపోయారని జగన్ మండిపడ్డారు. కల్తీ విత్తనాలు సరఫరా ప్రభుత్వమే చేస్తోందని ఆరోపించారు. మిర్చి రైతుల కష్టాలు చంద్రబాబుకు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో దళారులు ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రైతులకు అండగా వైసీపీ పోరుబాట పడుతుందన్నారు జగన్.

టూర్ తర్వాత సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన జగన్ కూటమి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో మొన్నటి వరకు ధాన్యం రైతులు ఇబ్బంది పడ్డారని ఇప్పుడు మిర్చి రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. చంద్రబాబు వచ్చినప్పటి నుంచి రైతులను పట్టి పీడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో క్వింటా ధర రూ.21-27 వేలు పలికిందని ఇప్పుడు రూ.8-11వేలకు పడిపోయిందన్నారు. ఈ ఏడాది తెగుళ్ల కారణంగా మిర్చి పంట దిగుబడి పడిపోయిందని ఎకరాకు పది క్వింటాళ్లకు మించి రాలేదన్నారు. కౌలు రైతు పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ముఖ్యంగా కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లా రైతులు మరిన్ని ఇబ్బంది పడతున్నారని ఆరోపించారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు. దీనిపై రివ్యూ కూడా చేయలేదన్నారు. రైతులకు సాయం చేయకపోగా తాము తీసుకొచ్చిన విప్లవాత్మక పథకాలు కూడా మూల పడేశారని ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం ఘాటుగా రియాక్ట్ అయ్యింది. అధికారంలో ఉన్నప్పుడు కనీసం అడుగు బయట పెట్టని వ్యక్తి ఇప్పుడు ఏదో రాజకీయం చేయడానికి బయటకు వస్తున్నారని అన్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు. జగన్ చేసిన కామెంట్స్ చూస్తుంటే మానసికస్థితి సరిగా లేదని అర్థమవుతుందని ధ్వజమెత్తారు. జగన్ చెప్పే అబద్దాలు విన్న ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌కు పని లేకపోవడంతోనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయం కోసం జగన్ చేసిందేంటని ప్రశ్నించారు. దీనికి తోడు భారీగా బకాయిలు పెట్టి వెళ్లిపోయారని మండిపడ్డారు.ఇద్దరీ ప్రజల పట్ల చిత్త శుద్ధి లేదని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఎన్నికల హామీలు అమలు చేసి ప్రజలను ఆదుకోవడం తెలియడం లేదని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా జగన్‌కు లేదని మండిపడ్డారు.

# అప్ డేట్ కానీ సర్వర్లు.. అవస్థల్లో జనాలు

విజయవాడ, ఫిబ్రవరి 20,వాట్సాప్‌లో ప్రభుత్వ సేవలన్నీ అందిస్తున్నామని చెప్పుకునే ఏపీలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సర్వర్లు మొరాయిస్తుండటంతో జనానికి చుక్కలు కనిపిస్తున్నాయి.బుధవారం గంటల పాటు సర్వర్లు నిలిచిపోవడంతో రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి.దీంతో క్రయ, విక్రయాల కోసం వచ్చిన వారికి చుక్కలు కనిపించాయి. ఆంధ్రప్రదేశ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సేవలు జనానికి చుక్కలు చూపిస్తున్నాయి. ఎప్పుడు అందుబాటులో ఉంటాయో, ఎప్పుడు మొరాయిస్తాయో తెలియని పరిస్థితిలో ఆ శాఖ నడుస్తోంది. బుధవారం ఉదయం సరిగ్గా రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యే సమయానికి సర్వర్లు ఆగిపోయాయి. దీంతో క్రయ, విక్రయాలు, ఇతర రిజిస్ట్రేషన్ సేవల కోసం వచ్చిన వారికి ఇబ్బందులు తప్పలేదు. ఐదు పది నిమిషాల్లో సర్వర్లు అందుబాటులోకి వస్తాయని చెప్పినా అవి గంటల తరబడి పనిచేయలేదు. దీంతో లావాదేవీల కోసం వచ్చిన వారు ఎదురు చూడక తప్పలేదు.ఆర్థిక సంవత్సరం చివరి నెల కావడంతో రిజిస్ట్రేషన్ల ఆదాయం కోసం కసరత్తు జరుగుతున్న సమయంలో సర్వర్లు మొరాయించాయి. జిల్లాల వారీగా రిజిస్ట్రేషన్ల ఆదాయాన్ని పెంచడంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో బుధవారం స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయార్జనపై సమీక్ష జరిగింది. అదే సమయంలో ఆ శాఖ సర్వర్లు నిలిచిపోవడంతో జనం విసుగు చెందారు. కనీసం ఎప్పుడు రిజిస్ట్రేషన్లను పునరుద్దరిస్తారో కూడా చెప్పలేకపోయారు.తమ శాఖలో ఆన్‌లైన్ సర్వర్లు ఎప్పుడు, పనిచేస్తాయో, ఎప్పుడు మొరాయిస్తాయో ఎవరికి తెలియదని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఉద్యోగులే చెబుతున్నారు. ఒక్కో రిజిస్ట్రేషన్‌కు సాక్షులతో కలిపి నలుగురు అవసం అవుతారు. క్రయ, విక్రయదారులతో పాటు మరో ఇద్దరు సాక్షులు రిజిస్ట్రేషన్‌లో ఉంటారు. దీంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు జనంతో రద్దీగా మారాయి.

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సర్వర్లు మొరాయించడంతో నెలకొన్న సమస్యను రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా దృష్టికి వెళ్లడంతో మాన్యువల్ విధానంలో రిజిస్ట్రేషన్లు చేపట్టాలని రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు సూచనలు అందాయి. దీంతో ఉదయం 11 గంటలకు నిలిచిపోయిన లావాదేవీలు సాయంత్రం నాలుగు గంటల సమయంలో పునరుద్ధరించారు.ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సేవల్ని అందిస్తున్నారు. ఈ క్రమంలో లావాదేవీలు అధికంగా జరిగే సమయంలో ఒక్కసారిగా సర్వర్లు క్రాష్ అవుతున్నాయి. ఉదయం 11 గంటల తర్వాత మ్యారేజీ రిజిస్ట్రేషన్లు, స్టాంప్ పేపర్ల విక్రయాలు, ఆన్‌లైన్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అందించే ఇతర లావాదేవీలు, సేవలతో సర్వర్లు మొరాయిస్తున్నాయి. ట్రాఫిక్‌కు అనుగుణంగా వాటి సామర్థ్యాన్ని పెంచుకోక పోవడంతో ఈ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సర్వర్లు పనిచేయక పోతే ఏమి చేయాలనే విషయంలో స్పష్టత లేక పోవడంతో సబ్ రిజిస్ట్రార్ స్థాయి అధికారులు కూడా చేతులెత్తేస్తున్నారు. మాన్యువల్ విధానంలో రిజిస్ట్రేషన్లు చేసే సదుపాయం అందుబాటులో ఉన్నా దానిని వినియోగించుకోవడం లేదు.

# అరెస్ట్ లకు సిద్దంగా ఉండండి...

విజయవాడ, ఫిబ్రవరి 20, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీ నేతలకు కీలక సందేశం ఇచ్చినట్లయింది. మిగిలిన నేతలు కూడా జైలుకు వెళ్లే అవకాశాలు లేకపోలేదని, మానసికంగా సిద్ధమవ్వాలని కూడా ఆయన పరోక్షంగా చెప్పినట్లయింది.

నిన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించేందుకు విజయవాడ జిల్లా జైలుకు వచ్చిన ఆయన మాట్లాడిన మాటలు ఈ సంకేతాలు పంపినట్లయింది. కొడాలి నాని, దేవినేని అవినాష్ పేర్లను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించి చంద్రబాబు, లోకేష్ లు వీరి అరెస్ట్ లకు కూడా సిద్ధపడతారని చేసిన కామెంట్స్ ఇప్పుడు పార్టీలోనే కాదు బెజవాడ రాజకీయాల్లోనూ చర్చనీయాంశమయ్యాయి. సొంత సామాజికవర్గం నేతలు తమకు మద్దతు ఇవ్వకపోతే చంద్రబాబు ఊరుకోరని, అరెస్ట్ చేస్తారని జగన్ అన్నారంటే తర్వాత లిస్ట్ లో వీరిద్దరూ ఉన్నట్లేనని పార్టీ నేతలు కూడా దాదాపుగా ఫిక్స్ అయినట్లే కనపడుతుంది.. అయితే అరెస్ట్ అవ్వడం వంటివి సాధారణంగానే చూడాలని జగన్ పర్యటనలో కొడాలి నాని చేసిన వ్యాఖ్యలు కూడా అదే అర్థం చెబుతున్నాయి. అంటే తాము అరెస్ట్ కు సిద్ధంగా ఉన్నామని వారు చెబుతున్నారు. తాను యాక్టివ్ గా లేనని ప్రచారం జరుగుతుందని, అజ్ఞాతంలోకి వెళ్లానని కొందరు పనిగట్టుకుని సోషల్ మీడియాలో, ప్రధాన మీడియాల్లో వార్తలు పోస్టు చేస్తున్నారని, కానీ అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా ఎలా ఉంటామని ఆయన ప్రశ్నించారు. తన చుట్టూ ఉన్న న్యాయవాదులను చూపించి వీరున్నారుగా వారు చూసుకుంటారులే అని అన్నారు.

రెడ్ బుక్ అనేది తాను చూడలేదని, అయినా ఏ బుక్కు తమను ఏం చేయలేమని, తాము జగన్ ను వదిలి వేరే పార్టీలోకి అడుగు పెట్టే ప్రసక్తి లేదని కొడాలి నాని స్పష్టం చేశారు.మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్ కూడా నిందితుడిగా ఉన్నారు. అవినాష్ పై కేసు నమోదు చేసిన పోలీసులు లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేశారు. దేవినేని అవినాష్ గత ఎన్నికలకు ముందు టీడీపీ నుంచి వైసీపీలోకి చేరి విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అవినాష్ తండ్రి దేవినేని నెహ్రూ పేరిట ఉన్న రహదారికి తిరిగి మహానాడు రోడ్డుగా ప్రభుత్వం నామకరణం చేసింది. ఇలా దేవినేని అవినాష్ విషయంలో కొంత అధినాయకత్వం ఆగ్రహంతో ఉందని, త్వరలోనే ఆయన కూడా అరెస్ట్ అవుతారని జగన్ చెప్పకనే చెప్పినట్లయింది.

దీంతో బెజవాడ వైసీపీ నేతలు ఒక్కొక్కరుగా జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పడంతో దేవినేని కూడా రెడీ అవ్వాల్సిందే. . వీరే కాదు వైసీపీలో కీలక నేతలు, గత ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారితో పాటు సామాజికవర్గంగా బలంగా ఉన్న నేతలను కూటమి ప్రభుత్వం టార్గెట్ చేస్తుందని వైసీపీ నేతలు ముందుగానే అంచనా వేసుకున్నారు. అందుకు తగినట్లుగానే వారు మానసికంగా సిద్ధమయ్యారు. నందిగం సురేష్ తో మొదలయిన అరెస్ట్ ల పర్వం ఇక ఆగదని కూడా తెలుసు. అందుకు రెడీ అయిపోవడం మంచిదన్న భావనకు వచ్చారు. అరెస్టయి జైలుకు వెళ్లి వస్తే సానుభూతి వస్తుందని, తమకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఆ నియోజకవర్గంలో ఖచ్చితంగా దక్కుతుందని కూడా నేతలు సిద్ధమవుతున్నారు. అందుకే నాలుగు గోడల మధ్య నాలుగైదు నెలలు ఉంటే పోయేదేముంది? అన్న భావనకు వచ్చినట్లే కనపడుతుంది.

# సూర్యలంకకు పోటెత్తున్నారో...

ఒంగోలు, ఫిబ్రవరి 20,నీటిని చూస్తే చిన్నపిల్లల నుంచి పెద్దల వరకూ పులకించిపోతారు. అందులోనూ బీచ్ లో గడపటమంటే ఏ మాత్రం వెనకాడరు. అలలు చూస్తే ఇక వయసు ఆగదు. ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్న బీచ్ లకు వెళ్లి అక్కడే గంటల కొద్దీ గడిపే వారు ఎంతో మంది ఉన్నారు. దీని వల్ల టూరిజం అభివృద్ధి చెందుతుంది. బీచ్ లకు వెళ్లాలంటే గోవాకు వెళ్లాల్సిందే. అక్కడ అందుబాటులో బీచ్ లు ఉండటంతో పాటు అన్ని రకాల వసతులు, మనసుకు ఆహ్లాదకరమైన వాతావరణం వెరసి గోవాకు బీచ్ లే పెద్ద అస్సెట్ గా మారాయనడంలో సందేహం లేదు. విదేశీయుల నుంచి ఇతర రాష్ట్రాల పర్యాటకులతో గోవా బీచ్ లు ఎప్పుడూ సందడిగా మారుతుంటాయి. టూరిజంపై వచ్చే ఆదాయంతోనే గోవా ప్రభుత్వం నడుస్తుందనడంలో అతిశయోక్తి లేదు.అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా టూరిజం అభివృద్ధిలో భాగంగా బీచ్ లను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అమరావతికి దగ్గరలోనే సహజ సిద్ధమైన సూర్యలంక బీచ్ ను ముస్తాబు చేస్తున్నారు. పర్యాటకుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఏపీ సర్కార్ సిద్ధమవుతుంది. రాజధాని అమరావతికి దగ్గరలో ఉన్న ఏకైక బీచ్ ఇదే కావడంతో దీనికి పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. నాలుగు కిలోమీటర్ల పొడవున సహజ సిద్ధమైన బీచ్ విస్తరించి ఉండటం సూర్యలంక బీచ్ ప్రత్యేకత. రాజధాని అమరావతికి కేవలం 70 నుంచి 80 కిలో మీటర్ల దూరంలోనే ఈ బీచ్ ఉండటంతో దానిని మరింత అభివృద్ధి చేస్తే పర్యాటకంగా లబ్ది చేకూరుతుందని భావిస్తున్నారు.ఇప్పటికే సూర్యలంక బీచ్ కు అనేక మంది పర్యాటకులు వచ్చిపోతున్నారు. అయితే తెలిసిన వాళ్లు మాత్రమే అక్కడికి వస్తుంటారు. కేవలం దగ్గర ప్రాంతాల వారు మాత్రమే ఇక్కడకు వచ్చి వెళుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి రావాలంటే ఇక్కడ సౌకర్యాలు లేకపోవడంతో పెద్దగా అభివృద్ధి చెందడం లేదు. దీంతో ఈ బీచ్ లో సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం నలభై లక్షలరూపాయలను వెచ్చించాలని నిర్ణయించింది. బాపట్ల సూర్యలంక బీచ్ అంటే అక్కడ ప్రకృతిసిద్ధమైన ఎన్నో మధురానుభూతులు లభించే అవకాశం ఉండటంతో పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. దీంతో పాటు అక్కడ డ్రెస్సింగ్ రూములు, మంచీనీటి పంపులు, మరుగుదొడ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. దీంతో సూర్యలంక బీచ్ కు మహర్దశ పట్టనుంది. మరిన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. రోజుకు ఐదు వేల మంది పర్యాటకులు వస్తారన్న అంచనాతో సదుపాయలు కల్పిస్తున్నారు.

# పంట కాలువలో వ్యక్తి మృతి

సత్తెనపల్లి ముప్పాళ్ళ మండలం గోళ్ళపాడు శివారు పంట కాలువలో వ్యక్తి అనుమానస్పద మృతి చెందాడు. ముప్పాళ్ల మండలం తురకపాలెం కు చెందిన మక్కెన ఇన్నయ్య(40) గా గుర్తించారు. తలపై తీవ్రగాయాలు, మృతి పై గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలం లో ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మైనారిటీలకు పెద్ద పీట వేస్తున్న ఎన్డీయే ప్రభుత్వం

విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లాహ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళిక బద్దంగా అమలు చేస్తున్నారు. ఇమామ్, మౌజమ్ ల గౌరవేవతనాలకు నిధులు విడుదల చేసినందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి ముస్లిం మస్జీదు కమిటీ ల తరుపున ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు.×ఇమామ్ లకు రూ.10 వేలు, మౌజమ్ లకు రూ.5 వేలు పెంచినందుకు సీఎం, డిప్యూటీ సీఎం కు , చొరవ చూపించిన ఎంపి కేశినేని శివనాథ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు. కూటమి ప్రభుత్వం లో మైనారిటీ ల అభివృద్ధికై రూ 4,376 కోట్లు బడ్జెట్ కేటాయింపు జరిగింది ..మైనార్టీల అభివృద్ధికి టిడిపి కట్టుబడి వుంది. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో వున్నా మైనారిటీ లకు పెద్ద పీట వేస్తున్న ఎన్డీయేయ కూటమి ప్రభుత్వం. జగన్ పాలనలో మైనారిటీ ల పథకాలు నిలిపివేసి విదేశీ విద్య, దుల్హన్ పథకాలను జగన్ నీరుకార్చాడని అన్నారు.

# జగన్ ధైర్యం ఏమిటో...


గుంటూరు, ఫిబ్రవరి 20,వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌కు మళ్లీ ఇబ్బందులు తప్పవా? ప్రజల్లో సానుభూతి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారా? ఏదో విధంగా జైలుకి వెళ్లాలని నిర్ణయించుకున్నారా? కావాలనే పోలీసులను ఆయన బెదిరించారా? బెయిల్‌పై వున్న జగన్ ఈ విధంగా మాట్లాడడం కరెక్టేనా? ఎందుకు జగన్ సహనం కోల్పోయారు? దీనిపై కూటమి సర్కార్ ఆలోచన ఎలా ఉంది? కేసు నమోదు చేసేందుకు రెడీ అవుతోందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.వైసీపీ అధినేత జగన్ గురించి పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేదు. ప్రతిపక్ష నాయకుడిగా, ముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవం ఆయన సొంతం. ఏదైనా విషయంపై రియాక్టు అయ్యేటప్పుడు కాస్త ఆలోచించి మాట్లాడాలి. తేడా వస్తే ఆయనకు ఇబ్బందులు తప్పవు. ఎందుకంటే అక్రమాస్తుల కేసులో బెయిల్‌పై ఉన్నారు. అధికారులను ఆయన బెదిరిస్తున్నారని సీబీఐ న్యాయస్థానంలో పిటిషన్ వేస్తే, తక్షణమే బెయిల్ రద్దవుతుంది.

అందుకే మీడియా ముందుకొచ్చిన ప్రతీసారీ జగన్ జాగ్రత్తగా మాట్లాడాలని చెబుతున్నారు కొందరు నేతలు. వైసీపీ వ్యవహారాలను గమనించిన కొందరు నేతలు, ఏదో విధంగా జైలుకి వెళ్లాలనే ఆలోచనలో జగన్ ఉన్నట్లు చెబుతున్నారు. జైలుకి వెళ్తే దాని ద్వారా సింపథీ క్రియేట్ అవుతుందని, ప్రజలు తమవైపు మొగ్గు చూపుతారని అంటున్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు ఆయన ఓపెన్ వార్నింగ్ ఇస్తున్నారని అంటున్నారు.బెంగుళూరు నుంచి విజయవాడ వచ్చారు వైసీపీ అధినేత జగన్. ఆ తర్వాత ములాఖత్‌లో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కలిశారు. వారిద్దరి మధ్య ఏం జరిగిందన్న విషయం కాసేపు పక్కనబెడదాం. బయటకు వచ్చిన తర్వాత జైలు బయట మీడియాతో మాట్లాడారు జగన్. ఈ క్రమంలో పోలీసు అధికారులకు వార్నింగ్ ఇచ్చారు. తమ టోపీపై ఉండే మూడు సింహాలకు పోలీసులు సెల్యూట్ చేస్తే బాగుండేదన్నారు.నాయకులకు అధికారులు తలవంచడం సరైన పద్దతి కాదన్నారు జగన్. తమ నాయకులపై అక్రమ కేసులు పెట్టిన అధికారులను.. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బట్టలూడదీసి నిలబెడతామన్నారు. ఏ ఒక్కర్నీ వదలబోమని పలుమార్లు పదే పదే హెచ్చరించారు. రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతలున్నా లాక్కొస్తామని వ్యాఖ్యానించడంపై ప్రభుత్వం దృష్టి సారించినట్టు తెలుస్తోంది.

వల్లభనేని వంశీ కేసు విచారణ జరుగుతోంది. ఇలాంటి సమయంలో అధికారులను మాజీ సీఎం ఈ విధంగా వార్నింగ్ ఇవ్వడం అధికారులకు బెదిరించడమేనని అంటున్నారు. దీనిపై కొందరు పోలీసు అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికారులను బెదిరింపుల కింద జగన్‌పై కేసు నమోదు చేస్తే ఎలా ఉంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు టీడీపీ నేత ఒకరు చెప్పారుగతంలో వైసీపీ కార్యాలయంలో మీడియా మాట్లాడిన జగన్, అప్పటి తిరుపతి ఎస్పీని సుబ్బరాయుడ్ని ఇదే విధంగా హెచ్చరించారని అంటున్నారు కూడా. జగన్ బయటకు వచ్చిన ప్రతీసారి ఈ విధంగా వార్నింగ్ ఇస్తే తాము ఉద్యోగాలు చేయలేమని అంటున్నారు. దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించినట్టు తెలుస్తోంది. న్యాయ నిపుణులతో ప్రభుత్వం సంప్రదింపులు చేస్తున్నట్లు తెలుస్తోంది. రేపో మాపో జగన్‌పై కేసు నమోదు చేయడమా అనే దానిపై క్లారిటీ రావచ్చని అంటున్నారు. జగన్ మాటలపై సీబీఐ సైతం ఫోకస్ చేసిందని అంటున్నారు.

# వైసీపీ నేతల అసంతృప్తిరాగం

అనంతపురం, ఫిబ్రవరి 20, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఫస్ట్ టైమ్ ఇలాంటి స్టేట్‌మెంట్ ఇచ్చారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి టార్గెట్‌గా తమ పార్టీ నేతలు చేసిన కామెంట్స్‌ను..టీడీపీ అస్త్రంగా మల్చుకుందని అన్నారు. చంద్రబాబు కంటతడి పెట్టుకోవడంతో ఆ ఇష్యూను సానుభూతిగా మల్చుకోవడంలో కూటమి సక్సెస్ అయిందని కేతిరెడ్డి చెప్పుకొచ్చారు.ఇక మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ వేళ మరో నేత వాయిస్ రేజ్ చేశారు. ఏకంగా బ్లాసింగ్ కామెంట్స్ చేశారు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వాసుపల్లి గణేష్. తమ పార్టీ నేతలు ప్రత్యర్థులను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం వల్లే గత ఎన్నికల్లో ఓడిపోయామంటున్న వాసుపల్లి..విజయసాయిరెడ్డి మాదిరిగా వల్లభనేని వంశీ, కొడాలి నాని కూడా పార్టీని వీడి వెళ్లిపోతే మంచిదన్నట్లుగా మాట్లాడారు. మాజీమంత్రి రోజా ఆచితూచి మాట్లాడితే బెటర్ అని సూచించారు.విజయసాయిరెడ్డి పార్టీని వీడటం శు భసూచకమన్న వాసుపల్లి..ఆయన ఇచ్చిన తప్పుడు సమాచారం వల్లే ఉత్తరాంధ్రలో పార్టీ ఓడిపోయిందంటున్నారు. పార్టీ కార్యకర్తల సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాల్సిన సాయిరెడ్డి..పార్టీకి సమస్యగా మారారని గుర్తు చేస్తున్నారు. సాయిరెడ్డి జగన్‌ను మిస్ గైడ్ చేశారని చెప్పారు. సాయిరెడ్డి వల్లే రుషికొండ ప్యాలెస్ కట్టాల్సి వచ్చిందన్నారు.కొడాలి నాని, వంశీ పార్టీకి డేంజర్‌గా తయారయ్యారని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రి రోజా ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. వ్యక్తిగతంగా ఎవరినీ టార్గెట్ చేయొద్దన్నారు వాసుపల్లి. 9 నెలలుగా కూటమి ప్రభుత్వాన్ని చూస్తున్నామని, ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం లేదని చెప్పుకొచ్చారు. వల్లభనేని వంశీ అరెస్టు సమయంలో వాసుపల్లి చేసిన కామెంట్లు వైరల్ అవుతున్నాయి. ఇలా వైసీపీ లీడర్లు..సొంత పార్టీ నేతలపై చేస్తున్న వ్యాఖ్యలు సంచలనంగా మారుతున్నాయి.ఒకరి తర్వాత మరో నేత..అసంతృప్తి గళం వినిపించడం వెనుక చాలా కారణాలు ఉన్నాయట. వ్యక్తిగతంగా గతంలో తమకు పార్టీలో అన్యాయం జరిగిందనుకున్న నేతలు..ఇప్పుడు విపక్షంలో అపోజిషన్ వాయిస్ వినిపిస్తున్నారట. ఇక ఎంత చెప్పినా వినలేదని..అందువల్లే నష్టపోయామని బాధ పడుతున్నవాళ్లు ఉన్నారట.మరికొందరు నేతలు మాత్రం సొంత పార్టీ నేతల తప్పిదాలను ఎత్తిచూపి..కూటమికి దగ్గరయ్యే ప్లాన్ చేస్తున్నారట. ఈ లిస్ట్‌లో కేతిరెడ్డి, వాసుపల్లి ఉన్నారన్న టాక్ వినిపిస్తోంది. కేతిరెడ్డి జనసేనలోకి వెళ్తారన్న టాక్ వినిపించింది. ఆయన సూటిగా, సుతిమెత్తగా, సున్నితంగా అపోజిషన్ వాయిస్ వినిపించడంతో..జంపింగ్‌కు దారి వెతుక్కుంటున్నారన్న ప్రచారం జరిగింది.వాసుపల్లి గణేష్ కూడా అదే లిస్ట్‌లో ఉన్నారట. వైసీపీలో చేరినప్పటి నుంచి వాసుపల్లికి అవమానాలే ఎదరయ్యాయట. విశాఖ సౌత్ నియోజకవర్గంలో మరో నేతను విజయసాయిరెడ్డి ప్రోత్సహిస్తున్నారని గతంలోనే ఆగ్రహం వ్యక్తం చేశారు వాసుపల్లి. సాయిరెడ్డి రాజీనామాపై వైసీపీ సాఫ్ట్‌గా మాట్లాడితే వాసుపల్లి మాత్రం వైలెంట్‌గా రియాక్ట్ అయ్యారు. ఆయన కూడా బీజేపీ తీర్థం పుచ్చుకుంటారని టాక్ నడుస్తుంది.ఇలా వైసీపీ నేతలు మేలుకొలుపు రాగం ఎత్తుకోవడం వెనుక ఏదో ఒక ప్లాన్ ఉందన్న చర్చ నడుస్తోంది. తాము కష్టపడి పనిచేసినా..అధినేతతో పాటు కొందరు నేతల తీరు వల్లే ఓడిపోయామని బాధ పడుతున్నవాళ్లు కొందరు ఉన్నారట. ఇక అపోజిషన్‌లో ఉండలేక.. అధికార కూటమి వైపు మొగ్గు చూపుతున్న లీడర్లు మరికొందరు.అందుకే వైసీపీ నేతలు సరికొత్త రాగం ఎత్తుకున్నారన్న టాక్ వినిపిస్తోంది. అయితే వల్లభనేని వంశీ అరెస్ట్ వేళ వాసుపల్లిచేసినకామెంట్స్అయితేకాక రేపుత న్నాయి.వంశీనివెనకేసుకొస్తూ వైసీపీ నేతలు స్టేట్ మెంట్లు ఇస్తుంటే..అదే పార్టీకి చెందిన వాసుపల్లి మాత్రం స్ట్రాంగ్ వాయిస్ వినిపించడం హాట్ టాపిక్ అవుతోంది. ఇలా స్టేట్‌మెంట్లు ఇస్తున్న నేతలనువైసీపీఅధిష్టానం కంట్రోల్ చేస్తుం దా..లేక లైట్ తీసుకుంటుందా అనేది వేచి చూడాలి




## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టిప్పర్ ఇద్దరు అక్కడక్కడే మృతి

తిరుపతి నాయుడుపేట -పూతలపట్టు ప్రధాన రహదారిలోని తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల ఓమన్ స్టే హోమ్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక టిప్పర్ బైకును ఢీకొట్టింది. ఘటనలో కడప జిల్లా , పులి కుంట, బోరెడ్డి వారి పల్లి గ్రామానికి చెందిన షేక్ ఫకీర్ భాషా(21) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన యువతి ఎవరిని తెలియ రాలేదు. మృతదేహాలను రూయ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉప్పరపల్లె -ఆర్ సి పురం వైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని రాంగ్ రూట్లో వస్తున్న టిప్పర్ ఢీకొంది. విషయం తెలుసుకున్న తిరుపతి రూరల్ సిఐ చిన్న గోవిందు సంఘటన స్థలానికి చేరుకుని విచారిస్తున్నట్లు వెల్లడించారు.

## ఇద్దరిని హతమార్చిన మావోయిస్టులు



బీజాపూర్ మావోయిస్టులు టీచర్ బామన్ కశ్యప్, గ్రామస్తుడు అనీష్ రామ్ ను గొంతు కోసి హత్య చేశారు. ఇంటి నుండి కొద్ది దూరంలో ఉన్న అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి గొంతు కోసి చంపారు. హత్యానంతరం ఇద్దరి మృతదేహాలను తీసుకువచ్చి గ్రామం సమీపంలో వదిలి వెళ్లారు. వారిద్దరూ పోలీసు ఇన్ఫార్మర్లనే నెపంతో హత్య చేసినట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ తూర్పు బస్తర్ డివిజన్ కమిటీ ఈ హత్యలకు పాల్పడ్డట్టు సమాచారం. ఈ సంఘటన గురించి గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసు బలగాలు సంఘటనా స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు

# మునిసిపల్ మాజీ కౌన్సిలర్ భర్త దారుణ హత్య



**జయశంకర్ భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:**జిల్లా కేంద్రంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాగవల్లి సరళ భర్త రాజ లింగమూర్తి పై గుర్తుతెలియని దుండగులు కత్తులతో విచక్షణ రహితంగా దాడి చేశారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు లింగమూర్తిని ఆసుపత్రికి తరలించారు. రాజలింగమూర్తి మేడిగడ్డ ప్రాజెక్టు విషయంలో అవినీతి జరిగిందని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తో పాటు పలువురిపై భూపాలపల్లి కోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తి. రాజలింగమూర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం




మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష. తల్లి ఒడే బిడ్డకు తొలి బడి. తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తాడో.. మాతృభాష కూడా అంతే. మాతృభాష సహజంగా అబ్బుతుంది. అప్రయత్నంగా వస్తుంది. అమ్మ మాటే మాతృభాష. అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలి. మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదు. అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలి. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21 న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని 1999 నవంబరు 17న యునెస్కో ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా పరిరక్షణ కార్యక్రమాన్ని యునెస్కో డైరెక్టర్ జనరల్ ప్రకటిస్తూ వస్తున్నారు. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని యునెస్కో చెబుతోంది. యునెస్కో 1999 ఫిబ్రవరి 21 న అంతర్జాతీయ మాతృభాష దినంగా ప్రకటించింది. 2000 ఫిబ్రవరి 21 నుండి ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. బంగ్లాదేశీయులు (అప్పటి తూర్పు పాకిస్తానీయులు ) చేసిన భాషా ఉద్యమానికి నివాళిగా ప్రతి ఏట ఈ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. 1947 లో భారత దేశం, పాకిస్తాన్ విభజన జరిగినప్పుడు పాకిస్తాన్ రెండు భౌగోళికంగా వేర్వేరు భాగాలు ఏర్పడింది. ఒకటి తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుతం బంగ్లాదేశ్ అని పిలుస్తారు) రెండవది పశ్చిమ పాకిస్తాన్ (ప్రస్తుతం పాకిస్తాన్ అని పిలుస్తారు). సంస్కృతి, భాష మొదలైన వాటిలో రెండు ఒకదానికొకటి చాలా భిన్నంగా ఉండేవి. ఈ రెండు భాగాలను భారతదేశం వేరు చేసింది.తూర్పు పాకిస్తాన్ (ఇప్పుడు బంగ్లాదేశ్), పశ్చిమ పాకిస్తాన్ (ఇప్పుడు పాకిస్తాన్ ) కలిపి మెజారిటీ ప్రజలు బెంగాలీ లేదా బంగ్లా భాష ఎక్కువగా మాట్లాడేవారు.1948 లో అప్పటి పాకిస్తాన్ ప్రభుత్వం ఉర్దూను పాకిస్తాన్ జాతీయ భాషగా ప్రకటించింది. దీనికి తూర్పు పాకిస్తాన్ ప్రజలు అభ్యంతరం తెలిపారు.తూర్పు పాకిస్తాన్ జనాభాలో ఎక్కువ భాగం బెంగాలీ మాట్లాడతారు. ఉర్దూతో పాటు బెంగాలీ కూడా జాతీయ భాషలలో ఒకటిగా ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను తూర్పు పాకిస్థాన్‌కు చెందిన ధీరేంద్రనాథ్ దత్తా 1948 ఫిబ్రవరి 23 న పాకిస్తాన్ రాజ్యాంగ సభలో లేవనెత్తారు. తూర్పు పాకిస్తాన్ ప్రజలు (ప్రస్తుతం బంగ్లాదేశ్) నిరసనలు చేపట్టారు. భాష సమాన హోదా కోసం ఉద్యమం చేపట్టారు. ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం 144 సెక్షన్, ర్యాలీలు, మొదలైనవి ఢాకా నగరంలో నిషేధించింది. ఢాకా విశ్వవిద్యాలయం విద్యార్థులు, సాధారణ ప్రజల సహకారంతో భారీ ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేశారు.1952 ఫిబ్రవరి 21 న ర్యాలీలో పాల్గొన్న వారిపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సలాం, బర్కాట్, రఫీక్, జబ్బర్, షఫియూర్ మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. చరిత్రలో ఇది చాలా అరుదైన సంఘటన, ప్రజలు తమ మాతృభాష కోసం ప్రాణాలను అర్పించారు. పోలీసుల దాడికి నిరసనగా ముస్లిం లీగ్ అదే రోజు పార్లమెంటరీ పార్టీకి రాజీనామా చేశారు. ఉద్యమం పెరుగుతున్న నేపథ్యంలో, పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వం చివరకు దిగి వచ్చింది. 1954 మే 8 న పాకిస్తాన్ రాజ్యాంగ సభలో బెంగాలీని రాష్ట్ర భాషలలో ఒకటిగా స్వీకరించారు. 1956 లో పాకిస్తాన్ మొదటి రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు, ఆర్టికల్ 214 లో బెంగాలీ ఉర్దూలను పాకిస్తాన్ రాష్ట్ర భాషలుగా పేర్కొంది. 1971 లో బంగ్లాదేశ్ స్వతంత్రమైనప్పుడు, బెంగాలీ ఏకైక రాష్ట్ర భాషగా ప్రవేశపెట్టబడింది. యునెస్కో బంగ్లా భాషా ఉద్యమం, మానవ భాష సాంస్కృతిక హక్కులను పురస్కరించుకుని 1999 ఫిబ్రవరి 21, న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ప్రకటించింది.

## తెలంగాణలో రంజాన్ రచ్చ

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 20,** తెలంగాణ రాజకీయాల్లో పూర్తిస్థాయిలో మార్పులు కనిపిస్తున్నాయి. మతం హైలెట్ అవుతోంది. అదే పనిగా కుల, మతాలను వాడేసుకుంటున్నారు మూడు పార్టీల నేతలు. తాజాగా రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు గంటపాటు వెసులుబాటు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై బీజేపీ రచ్చ ప్రారంభించింది. నిన్నటి వరకు బీసీ కుల గణనలో ముస్లిం బీసీలు అని పేర్కొడంపై బీజేపీ నేతలు మండిపడ్డారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అయితే బీసీ ముస్లింలు ఏంటి అని, తొలగించాలని డిమాండ్ చేశారు. దానిని తొలగిస్తే బీసీ రిజర్వేషన్ల పెంపు విషయం ఆలోచిస్తామని తెలిపారు. ఇక తాజాగా రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు వెసులుబాటుపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అవకాశం హిందువులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నిస్తోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ సడలింపు విధానం మొదలు పెట్టింది. పదేళ్లు కొనసాగించింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా పాత ఉత్తర్వులనే ఇచ్చింది. వారు స్పెసిఫిక్‌గా ఆ సమయంలో ప్రార్థనలకు వెళ్లాలి కాబట్టి అవకాశం కల్పిస్తున్నారు. గతంలో ఎవరూ అభ్యంతరం తెలుపలేదు. కానీ ఈసారి బీజేపీ దీనిని తప్పుపడుతోంది. ప్రభుత్వం తీరుపై విమర్శలు చేస్తోంది. అలాంటి ఛాన్స్ ఇవ్వడం కరెక్ట్ కాందటున్నారు ఆ పార్టీ నేతలు. ముస్లింలకు అవకాశం ఇస్తే మీకేం ఇబ్బంది అంటున్నారని, హిందువులకు ఇవ్వలేదు కదా అంటున్నారు. ఇక్కడే అసలు రాజకీయం మొదలైంది.బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలకు అధికార కాంగ్రెస్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హిందువుల పండుగలకు కూడా అవసరమైనప్పుడు వెసులుబాటు ఇస్తున్నామని చెబుతోంది. అయినా బీజేపీ హిందువులకు ఇవ్వడం లేదని గట్టిగా వాయిస్ వినిపిస్తోంది. కాంగ్రెస్ ఎంపీ ఛామల కిరణ్‌కుమార్‌రెడ్డి వివరణ ఇవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. దీంతో చర్చను మరింత పెంచింది. అయితే కాంగ్రెస్ వివరణ ఇచ్చుకునే తీరు ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది.ముస్లింలకు వెసులుబాటు కల్పించడం కొత్తేమీ కాదు. కానీ బీజేపీ నేతలు కలిసివచ్చే అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. వచ్చే ఎన్నికలనాటికి బీజేపీ కాంగ్రెస్ మధ్యే పోటీ ఉండాలని బీజేపీ భావిస్తోంది. అప్పటి వరకు బీఆర్ఎస్‌ను బలహీనపర్చాలని రెండు జాతీయ పార్టీలు పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే రెండు పార్టీలు వీలు దొరికినప్పుడల్లా.. బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నాయి.

# కేంద్ర మంత్రితో పవన్ కళ్యాణ్ భేటీ



న్యూఢిల్లీ కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ తో గురువారం ఉదయం ఢిల్లీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. జల్ జీవన్ మిషన్ గురించి చర్చించారు.

# పొంచి ఉన్న మరో మహమ్మారి



గులియన్ బారీ సింద్రోమ్ (జిబిఎస్)? లక్షమందిలో ఒకరిద్దరికి మాత్రమే సోకే ఒక వ్యాధి పేరు ఇది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్, హర్యానాతోపాటు, దక్షిణాది రాష్ట్రాలను ఈ మహమ్మారి వణికిస్తోంది. పాలనా యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తోంది. అంటువ్యాధి కానప్పటికీ, అరుదుగా సోకే వ్యాధే అయినప్పటికీ ఇది సోకితే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉండటంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమై, వ్యాధి నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నాయి. కలుషితమైన నీరు, ఆహారం కారణంగా సోకే జిబిఎస్ సాధారణంగా పెద్దవారిపై మాత్రమే ప్రభావం చూపిస్తుంది. అయితే ఇటీవల బయటపడిన కొన్ని కేసులలో పిల్లలకూ ఈ వ్యాధి సోకినట్లు నిర్ధారణ కావడమే ఇప్పుడు కలవరం కలిగించే అంశం. ఢిల్లీలో వంద కేసులు వెలుగు చూడగా, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే 60 మంది ఈ వ్యాధి బారినపడ్డారు. ఒకే రోజు 11 కేసులు వెలుగు చూడటం వెన్నులో వణుకు పుట్టిస్తోంది. యాభై మంది జిబిఎస్ బారినపడ్డారనీ, వీరిలో ఇద్దరు మృతి చెందారని స్వయంగా ఆ రాష్ట్ర వైద్య ఆరోగ్యమంత్రి ప్రకటించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తాజాగా తెలంగాణలోనూ జిబిఎస్ కాలు మోపినట్లు నిర్ధారణ అయింది. సిద్దిపేట జిల్లాకు చెందిన ఒక మహిళ జిబిఎస్ బారినపడి కన్నుమూయడంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఉదర సంబంధిత వ్యాధులకు కారణమయ్యే కాంపైలోబాక్టర్ జెజునీ అనే బ్యాక్టీరియాయే గులియన్ బారీ సింద్రో మ్‌కూ కారణమవుతోంది. వైద్య పరిభాషలో ఇది ఒక ఆటో ఇమ్యూన్ వ్యాధి. కలుషిత నీరు, ఆహారంతో ఉదరంలోకి వ్యాధికారక బ్యాక్టీరియా ప్రవేశించి, తన ప్రతాపాన్ని చూపిస్తుంది. విరేచనాలు, కడుపు నొప్పి, నీరసంతో మొదలై, రోగ నిరోధక వ్యవస్థను దెబ్బతీయడం ఈ వ్యాధి ప్రత్యేకత. శరీరంలో ఉండే యాంటీబాడీలు సొంత కణజాలాలపైనే దాడి చేసి, నిర్వీర్యం చేస్తాయి. ఫలితంగా నాడీ వ్యవస్థ పనిచేయక, కండరాలు చచ్చుబడతాయి. సకాలంలో గుర్తించి చికిత్స పొందితే బతికి బయటపడే అవకాశం ఉన్నా, ఆలస్యం జరిగితే రోగిని వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ ఫెక్షన్ల కారణంగా రోగనిరోధక శక్తి క్షీణించినవారికి జిబిఎస్ త్వరగా సోకుతుందన్న వైద్యుల హెచ్చరికలు నిర్లక్ష్యం చేయడానికి వీలులేదు. గులియన్ బారీ సింద్రోమ్ ప్రబలడానికి కుంభమేళా కూడా ఒక కారణం కావచ్చునని ఆయా రాష్ట్రప్రభుత్వాలు అనుమానిస్తున్నాయి. కోట్లాది మంది భక్తులు తరలివచ్చి స్నానాలు ఆచరిస్తూ ఉండటంతో నదీ జలాలు కలుషితమై జిబిఎస్ సోకుతోందన్న వైద్యనిపుణుల మాటలను కొట్టిపారేయలేం. మహారాష్ట్ర సరిహద్దుల్లో కర్ణాటకకు చెందిన రెండు గ్రామాల ప్రజలు ఈ వ్యాధికి గురికావడంతో ఆరా తీయగా ఇటీవల తీర్థయాత్రలకు వెళ్లివచ్చిన కొందరు గ్రామస్థులు జిబిఎస్ బారిన పడినట్లు తేలింది. కాబట్టి ప్రయాగ్‌రాజ్ సహా, గంగానదీ తీర ప్రాంతాల్లో జలశుద్ధికి చర్యలు తీసుకోవడం తక్షణావసరం. పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు గులియన్ బారీ సింద్రోమ్ వ్యాధి గురించి, వ్యాధి లక్షణాల గురించి అవగాహన కలిగించడం మరీ ముఖ్యం. లేనిపక్షంలో విరేచనాలు, నీరసమే కదాని సొంత వైద్యం చేసుకుని ప్రాణాల మీదకు తెచ్చుకునే ప్రమాదం ఉంటుంది. తీర్థయాత్రలకు వెళ్లి స్వస్థలాలకు చేరుకున్నవారు తమలో ఈ వ్యాధి లక్షణాలు గమనిస్తే, తక్షణమే వైద్యులను సంప్రదించడం మేలు. జిబిఎస్‌కు చికిత్స ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడం గమనార్హం. ఈ వ్యాధికి వినియోగించే ఇమ్యునో గ్లోబ్యులిన్ ఇంజెక్షన్ల ఖరీదు 30 వేల రూపాయల పైమాటే. పైగా ఈ ఇంజెక్షన్లను రోజుకు మూడు చొప్పున ఇవ్వవలసి ఉంటుంది. పేద ప్రజానీకం ఇంతటి ఖర్చును భరించే పరిస్థితి ఉండదు కాబట్టి ప్రభుత్వాలు ముందుకు వచ్చి, ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు, ఇంజెక్షన్లు నిల్వ ఉండేలా చూడాలి. మొక్కై వంగనిది మానై వంగదంటారు. ఇప్పుడిప్పుడే దేశమంతటా వ్యాపిస్తూ, తన ప్రతాపాన్ని చూపిస్తున్న ఈ మహమ్మారి వ్యాధి కోరలు పెరికివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కతాటిపైకి వచ్చి, యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోకపోతే, కరోనా మాదిరిగా ఇది కూడా ప్రజల ప్రాణాలను పెద్ద సంఖ్యలో కబళించే ప్రమాదం ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త!

# 22 లక్షలకే టెస్లా కార్...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20, (న్యూస్ పల్స్) దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మె?దటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచారం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిందో చూద్దాం. భారత ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లి వచ్చారు. ఆ సమయంలో ఆయన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ లతో భేటీ అయ్యారు. దీంతో భారత్ లోకి టెస్లా ఎంట్రీ ఖాయం అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే దేశంలోని వివిధ విభాగాల్లో ఆ కంపెనీలో పని చేసేందుకు ఉద్యోగుల కోసం టెస్లా అన్వేషణ మొదలు పెట్టింది. అందుకు ఉద్యోగ ప్రకటనలను కూడా చేసింది. ప్రస్తుతం టెస్లా ఎప్పుడెప్పుడు భారత్ లోకి అడుగు పెడుతుందా అని చాలా మంది ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నెల నుంచి కార్ల ప్రియులకు టెస్లా కార్లు అందుబాటులో ఉంటాయని కంపెనీ ప్రకటించింది. దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మె?దటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచారం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిందో చూద్దాం. టెస్లా కంపెనీ తన కార్ల ఆవిష్కరణ, అద్భుతమైన పనితీరు, పర్యావరణానికి హాని తలపెట్టకుండా ఉండడం, అత్యాధునిక డిజైన్, ఫీచర్ల కారణంగా అమెరికాలో ప్రజాదరణ పొందింది. దాంతో పాటు అక్కడి ప్రభుత్వం అందజేస్తున్నప్రోత్సాహకాలు, విస్తృతమైన సూపర్ చార్జర్ నెట్‌వర్క్ ల కారణంగా టెస్లా కార్లు కొనుగోలుదారులను ఆకర్షించాయి. కంపెనీ యజమాని అయిన ఎలోన్ మస్క్ తరచూ సోషల్ మీడియా ద్వారా టెస్లా కంపెనీ కార్ల గురించి ఇన్ఫర్మేషన్ ఇస్తూనే ఉంటాడు. దీంతో జనాల్లో ఎప్పుడూ ఈ కారు గురించిన చర్చలు నడుస్తూనే ఉంటాయి. వాస్తానికి కొన్నేళ్లుగా భారత్ మార్కెట్లో తమ వాహనాలను అమ్మాలని టెస్లా చూస్తుంది. ఎట్టకేలను కంపెనీ నిరీక్షణకు తెరపడింది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నుంచి దేశంలో టెస్లా కార్లు అందుబాటులోకి రాబోతున్నాయి. అయితే.. ప్రస్తుతానికి దేశీయంగా ఉత్పత్తి ప్లాంట్లను నిర్మించడం, ఇక్కడే ఉపాధి అవకాశాలను పెంచడం వంటి కండీషన్లను పక్కనపెట్టి.. బెర్లిన్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయిన వాహనాలను దేశంలో కంపెనీ విక్రయించనుంది. ఇందుకోసం ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబైలలో షోరూంలను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ముంబైలోని బీకేసీ బిజినెస్ డిస్ట్రిక్ట్, ఢిల్లీలోని ఏరోసిటీలో షోరూమ్ లను ఏర్పాటు చేయనుంది టెస్లాటెస్లా తన కార్ల కోసం చాలా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వాడుతుంది. ఈ కార్లు ఒక్క సారి ఫుల్ చార్జ్ చేస్తే ఎక్కువ దూరం ప్రయాణించగలవు. ఎలక్ట్రిక్ కార్లు కావడంతో పర్యావరణానికి కూడా హాని కలిగించవు. దీంతో పాటు కంపెనీ లాంగ్-రేంజ్ బ్యాటరీలు, సూపర్ చార్జర్ నెట్‌వర్క్‌లు, డ్రైవర్- ఫ్రెండ్లీ సిస్టమ్ ఏర్పాటు చేసింది. ఇవన్నీ ఉండడం వల్లే టెస్లా కార్లకు అంత క్రేజ్ ఏర్పడింది. సాధారణంగా భారత్ లో జనాభా ఎక్కువ అన్న సంగతి తెలిసిందే. అందుకే ఇతర దేశాలతో పోలిస్తే ఇక్కడ మార్కెట్ విస్తృతంగా ఉంటుంది. పైగా ఇక్కడ మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉంటారు. అలాంటి వారిని టార్గెట్ గా తీసుకుని టెస్లా తన కార్లను ఇక్కడ ప్రవేశ పెట్టాలని భావిస్తోంది. అందుకే వారందరికీ అందుబాటు ధరల్లో ఉండే విధంగా కేవలం రూ. 22లక్షలకే టెస్లా కార్లను అందించాలని కంపెనీ ప్రణాళికలను రచిస్తుంది. ఇంకా అంత కంటే తక్కువ ధరకైనా ఇచ్చి మార్కెట్లో తన సత్తా చాటాలని భావిస్తుంది. అదే నిజం అయితే ప్రస్తుతం మార్కెట్ ను ఏలుతున్న కంపెనీలు తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సిందే.

# చిక్కుల్లో మోనాలిసా




ముంబై, ఫిబ్రవరి 20, (న్యూస్ పల్స్) యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా జరుగుతోంది. ఈ కుంభమేళాకు వచ్చిన చాలామంది సామాన్యులు ఓవర్‌నైట్‌లోనే వైరల్‌గా మారారు. అలా వచ్చి సెలబ్రిటీగా మారిపోయింది మోనాలిసా. కుంభమేళాలో పూసల దండలు అమ్ముకునేందుకు వచ్చిన మోనాలిసా ఒక్కసారిగా నెట్టింట వైరల్ అయిపోయింది. ఈ నీలికళ్ల సుందరి ఓవర్ నైట్‌లోని సోషల్ మీడియా క్వీన్‌గా మారింది. ఆమె ఫోటోలు, వీడియోలు నెట్టింట తెగ చక్కర్లు కొట్టాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈమె రిస్క్‌లో పడ్డట్టు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై ఇటీవల మోనాలిసా క్లారిటీ ఇచ్చింది. కుంభమేళా మోనాలిసాను చూసిన డైరక్టర్ సనోజ్ మిశ్రా ఆమె ఇంటికి వచ్చి సినిమా ఆఫర్ ఇచ్చారు. 'ది డైరీ ఆఫ్ మణిపూర్' పేరుతో ఓ సినిమా చేస్తున్నానని.. అందులో కుంభమేళా మోనాలిసా హీరోయిన్‌గా నటిస్తోందని తెలిపాడు. ఇది విన్న వారంతా ఓవర్‌నైట్‌లోనే మోనాలిసా దశ తిరిగిపోయిందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ తరుణంలో ఆమె న్యూ లుక్‌లో దిగిన ఫోటోలు బయటకు వచ్చాయి. అలాగే తాజాగా మోనాలిసా ఓ బ్రాండ్ ప్రమోషనల్ ఈవెంట్‌కు హాజరయ్యింది. ఇదిలా ఉంటే.. తాజాగా నిర్మాత జితేంద్ర నారాయణ్ మోనాలిసా రిస్క్‌లో ఉన్నట్టు చెప్పాడు. మోనాలిసా దర్శకుడు సనోజ్ మిశ్రా ట్రాప్‌లో పడిందని ఆరోపించాడు. అతడి దగ్గర సినిమాను నిర్మించేందుకు సరిపడా డబ్బులు లేవని, ఫేమ్ కోసమే అతడు మోనాలిసాను తిప్పుకుంటున్నాడని ఘాటైన వ్యాఖ్యలు చేశాడు. ఇక తాజాగా వీటిపై మోనాలిసా క్లారిటీ ఇచ్చింది. సనోజ్ మిశ్రాపై వస్తున్నా వార్తల్లో నిజం లేదని.. అవన్నీ వట్టి పుకార్లేనని కొట్టిపారేసింది. తానెవ్వరి ట్రాప్‌లో పడలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం తను మధ్యప్రదేశ్‌లోని యాక్టింగ్ స్కూల్‌లో నటన నేర్చుకుంటున్నానని.. తనతో తన కుటుంబం కూడా ఉందని స్పష్టం చేసింది. సనోజ్ ఎప్పుడూ తనను కూతురులా చూసుకుంటారని.. ఆయన చాలా మంచి మనిషి అని చెప్పుకొచ్చింది కుంభమేళా మోనాలిసా.

# నాగబాబు కోసం బీజేపీ డ్రాప్...



విజయవాడ, ఫిబ్రవరి 20, ఏపీ నుంచి రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామా ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు పదవులను సైతం వదులుకున్నారు. మరో మూడున్నర ఏళ్ల రాజ్యసభ పదవికి సైతం రాజీనామా చేశారు. అయితే ఆయన రాజీనామాతో ఏపీ నుంచి ఒక రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. కచ్చితంగా ఈ రాజ్యసభ సీటు కూటమికి దక్కుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉండడంతో.. కూటమికి, ప్రధానంగా తెలుగుదేశం పార్టీ ఈ సీటు కైవసం చేసుకునే అవకాశం ఉంది. అయితే ఇప్పుడు ఈ పదవి తమ పార్టీకి కావాలని.. మూడు పార్టీల నేతలు కోరుకుంటున్నారు. అయితే ఈసారి జనసేనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్యలు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇందులో మస్తాన్ రావు తో పాటు మోపిదేవి వెంకటరమణ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆర్ కృష్ణయ్య బిజెపికి మద్దతు ప్రకటించారు. దీంతో ఖాళీ అయిన మూడు స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేసింది. అయితే తొలుత కూటమిలోని మూడు పార్టీలు మూడు పదవులను సర్దుకుంటాయని అంతా భావించారు. కానీ తెలుగుదేశం పార్టీ రెండు రాజ్యసభ సీట్లు దక్కించుకోగా.. బిజెపి ఒకటి తీసుకుంది. జనసేనకు చాన్స్ లేకుండా పోయింది. టిడిపి నుంచి బీదా మస్తాన్ రావు తో పాటు సానా సతీష్ కు పదవి దక్కింది. బిజెపి నుంచి ఆర్ కృష్ణయ్య తిరిగి ఎన్నికయ్యారు. అయితే చివరి వరకు జనసేన నేత, మెగా బ్రదర్ నాగబాబు పేరు ప్రముఖంగా వినిపించింది. కానీ జనసేనకు చాన్స్ లేకుండా పోయింది. అయితే సమీకరణలో భాగంగా నాగబాబుక అవకాశం లేకుండా పోయిందని.. ఆయనను ఏపీ క్యాబినెట్లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాగబాబుకు చాన్స్ ఇచ్చి.. తరువాత క్యాబినెట్ లోకి తీసుకుంటారని అంతా భావించారు. కానీ ఇప్పుడు పూర్తిగా సీన్ మారిపోయింది. నాగబాబుకు రాజ్యసభకు పంపిస్తారని తెలుస్తోంది. మారిన పరిస్థితుల నేపథ్యంలో నాగబాబు రాజ్యసభకు పంపి.. ఏపీలో మరో బిజెపి నేతకు మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం ప్రారంభం అయింది. వాస్తవానికి ఏపీ మంత్రి కంటే రాజ్యసభకు వెళ్లాలన్నది నాగబాబు అభిప్రాయం. తొలినుంచి పెద్దల సభకు వెళ్లాలని నాగబాబు భావిస్తున్నారు. అయితే ఇప్పుడు ఏపీ బీజేపీలో మరొకరికి మంత్రి పదవి ఖాయం అయినట్లు ప్రచారం నడుస్తోంది. ఈ ఎన్నికల్లో బిజెపి 8 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. ఆ పార్టీకి చెందిన సత్య కుమార్ యాదవ్ మంత్రి అయ్యారు. అయితే మంత్రివర్గంలో ఒక పదవి ఖాళీగా ఉంది. నాగబాబు కోసమే ఆ పదవి అంటూ ఇప్పటివరకు అంతా భావించారు. అయితే విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని బిజెపి నేతతో భర్తీ చేస్తారని అనుకున్నారు. కానీ ఇప్పటివరకు రాష్ట్ర మంత్రివర్గంలో ఉంటారనుకున్న నాగబాబు.. రాజ్యసభకు వెళితే.. రాష్ట్ర మంత్రిగా బిజెపి నేతకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. మొత్తానికి అయితే నాగబాబు కోసం బిజెపి డ్రాప్ అయ్యిందన్నమాట.

# కేశవ్ కుంజ్ ప్రారంభించిన మోహన్ భగవత్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20, (న్యూస్ పల్స్) రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కొత్త కార్యాలయం 'కేశవ్ కుంజ్'ను చీఫ్ మోహన్ భగవత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు కూడా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. ఝుండేవాలన్‌లోని కార్యాలయంలో నిర్వహించిన 'కార్మికుల సమావేశం'లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే కూడా పాల్గొన్నారు. ఆయనతో పాటు సంస్థలోని ఇతర సీనియర్ అధికారులు, ఆర్ఎస్ఎస్‌తో అనుబంధ సంస్థల అధికారులు, స్వచ్ఛంద సేవకులు కూడా హాజరయ్యారు. కొత్త ఆర్ఎస్ఎస్ కార్యాలయం సాంప్రదాయ భారతీయ నిర్మాణ శైలిని ఆధునిక సౌకర్యాలతో మిళితం చేస్తుంది. ఇందుకు తగ్గట్టుగా వైభవం చాటి చెప్పాలే ప్రతి ఒక్క ఆర్ఎస్ఎస్ సేవకులు నడుచుకోవాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. హిందూ సమాజం ఐక్యంగా ఉండి, కులం, ప్రాంత, భాష బేధం లేకుండా హిందువులందరినీ ఒకటిగా చూడాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. హిందూ ధర్మంలో ఎవరూ గొప్పవారు, ఎవరు తక్కువవారు కాదన్నారు. ప్రస్తుతం వివిధ కోణాల ద్వారా సంఘ్ విస్తరిస్తోందని ఆయన అన్నారు. సంఘ వాలంటీర్ ప్రవర్తన సమర్థవంతంగా, స్వచ్ఛంగా ఉండాలని పిలుపునిచ్చారు. నేడు సంఘ్ పరిస్థితి మారిపోయిందని, దిశను మార్చకూడదని భగవత్ అన్నారు. శ్రేయస్సు అవసరం, అవసరమైనంత సంపద ఉండాలి. కానీ అది పరిమితుల్లోనే చేయాలి. శ్రీ కేశవ్ స్మారక కమిటీ పునరుద్ధరించిన ఈ భవనం చాలా గొప్పది, దాని గొప్పతనానికి అనుగుణంగా పని జరగాలని మోహన్ భగవత్ ఆకాంక్షించారు. సర్ సంఘ్‌చాలక్ జీ సంఘ్ ప్రారంభం నుండి మొదటి సర్ సంఘ్‌చాలక్ ఎదుర్కొన్న వివిధ ఇబ్బందులను ప్రస్తావించారు. నాగ్‌పూర్‌లో మొదటి కార్యాలయం 'మహల్' ప్రారంభం గురించి మాట్లాడారు. ఢిల్లీ దేశ రాజధాని కాబట్టి, ఇక్కడి నుంచే సమాచార వనరులు పనిచేస్తున్నందున, ఇక్కడ ఒక కార్యాలయం అవసరం ఉందని, ఆ అవసరం మేరకు ఇక్కడ ఒక కార్యాలయం నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ గొప్ప భవనం నిర్మాణంతో సంఘ వాలంటీర్ పని పూర్తి కాదని ఆయన అన్నారు. నిర్లక్ష్యం, వ్యతిరేకత మనల్ని జాగ్రత్తగా ఉంచుతాయని గుర్తుంచుకోవాలన్నారు. ప్రస్తుతం అందుకు అనుకూలమైన వాతావరణం ఉంది. మనం మరింత అప్రమత్తంగా ఉండాలని మోహన్ భగవత్ సూచించారు. ఈ సందర్భంగా హాజరైన స్వచ్ఛంద సేవకులను ఉద్దేశించి సర్ సంఘ్‌చాలక్ జీ, కార్యాలయం మనకు పని చేయడానికి స్ఫూర్తినిస్తుందని, కానీ దాని పర్యావరణాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ప్రతి స్వచ్ఛంద సేవకుడి విధి అని అన్నారు. కొత్త ఆర్ఎస్ఎస్ కార్యాలయం సాంప్రదాయ భారతీయ నిర్మాణ శైలితోపాటు ఆధునిక సౌకర్యాల కలయికను నిర్మించారు. ఈ భవనం దాదాపు 5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఇందులో ఒక టవర్, ఆడిటోరియం, లైబ్రరీ, ఆసుపత్రి, హనుమాన్ ఆలయం కూడా ఉన్నాయి.

ఈ అద్భుతమైన భవనం ప్రజా విరాళాల ద్వారా నిర్మించారు. దీనికి 75,000 మందికి పైగా ప్రజలు విరాళాలు ఇచ్చారు. నిర్మాణ పనులు దాదాపు ఎనిమిది సంవత్సరాలు పట్టాయి. దాని మొత్తం ఖర్చు దాదాపు రూ. 150 కోట్లు. ఈ కొత్త ఖీూ కార్యాలయాన్ని గుజరాత్‌కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ అనుప్ దేవ్ రూపొందించారు. ఇందులో, గాలితో కూడిన నిర్మాణం, సహజ కాంతి కోసం పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈ మూడు స్తంభాలకు 'సాధన', 'ప్రేరణ', 'అర్చన' అని పేర్లు పెట్టారు. సంఘ్ కార్యాలయంలోకి అడుగుపెట్టగానే, ముందుగా గుర్తుకు వచ్చేది 'సాధన' టవర్, తరువాత 'ప్రేరణ', చివరకు 'అర్చన' టవర్.

# అగ్రరాజ్యానికి కేసీఆర్



**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 29, బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా అడుగులు వేయకుంటే పార్టీ మటాష్ అవుతుందని భావించారట పెద్దాయన. ఆ విధంగా అడుగులు వేసినట్టు కనిపిస్తోంది. బీసీల అంశం పార్టీలో ఏ మాత్రం ప్రస్తావనకు రాకుండా జాగ్రత్త పడ్డారు. ఈ క్రమంలో పాత అంశాలను ప్రస్తావించినట్టు కొందరు నేతలు చెబుతున్నారు. పార్టీలో ఇప్పటివరకు వర్కింగ్ ప్రెసిడెంట్ ఒక్కరే ఉన్నారు. ఆ సంఖ్యను నాలుగుకు చేర్చాలని నిర్ణయం తీసుకున్నారట పార్టీ అధినేత. ఇప్పటివరకు కేటీఆర్ ఒక్కటే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉండేవారు. కేటీఆర్‌తోపాటు మరో ముగ్గురికి అవకాశం కల్పించనున్నా రట. వారిలో మహిళలకు ఎక్కువగా ఛాన్స్ ఉందని పార్టీ వర్గాల మాట. ఒకరు బీసీ, మరొకరు ఎస్సీ, ఇంకొకరు టాప్ కమ్యూనిటీకి చెందిన మహిళ ఉండనున్నట్లు తెలుస్తోంది. పార్టీ ఇంతలా దిగజారి పోవటానికి మీరే కారణమని కొందరు సీనియర్లు తప్పుబట్టారని తెలుస్తోంది. తొలుత ఇంటి సమస్యలు సరిదిద్దుకుంటే, ప్రత్యర్థులకు ధీటుగా బదులు ఇవ్వవచ్చని చెప్పినట్టు సమాచారం. ఒకానొక దశలో యువనేతపై కేసీఆర్ కాసింత ఆగ్రహం వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల మాట. ఇంటిని చక్కదిద్దుకునే పనిలో భాగంగా హాజరైన నేతల నుంచి అభిప్రాయసేకరణ చేశారు. పార్టీలకు అనుగుణంగా బహిరంగ సభ నిర్వహణ, కొన్ని కమిటీలకు ఇన్‌ఛార్జ్‌గా హరీష్‌రావుకు బాధ్యతలు అప్పగించారు కేసీఆర్. ఆ విషయాన్ని మీడియా సమావేశంలో కేటీఆర్ వెల్లడించారు. గత ఎన్నికల్లో మహిళలు బీఆర్ఎస్‌ను చావదెబ్బ కొట్టారని కేసీఆర్‌కు పలు నివేదికలు అందాయి. ఈ నేపథ్యంలో పార్టీలో మహిళలకు పెద్ద పీఠ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. పార్టీలో ప్రత్యేకంగా మహిళా విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దానికి అధ్యక్షురాలిగా కవితను నియమించే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. మరోవైపు కేసీఆర్ అమెరికా టూర్ వెళ్లాలని నిర్ణయించినట్టు పార్టీ వర్గాల మాట. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదిక తుది దశకు చేరింది. రేపో మాపో రేవంత్ ప్రభుత్వానికి అందజేయనుంది. ఈ నేపథ్యంలో ఆయన అమెరికా టూర్‌కి శ్రీకారం చుట్టడంపై పలు అనుమానాలు మొదలయ్యాయి. ఇందులోభాగంగా ఫామ్ హౌస్ నుంచి పార్టీ ఆఫీసుకు వెళ్లకుండా కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసుకు వెళ్లారని అంటున్నారు. ప్రభుత్వం మారిన వెంటనే డిప్లమాటిక్ పాస్‌పోర్టును అప్పగిస్తారు మాజీ ముఖ్యమంత్రులు. ఏడాది తర్వాత డిప్లమాటిక్ పాస్‌పోర్టు ఇవ్వరని అంటున్నారు. ఈ క్రమంలో ఏపీ జగన్ విషయాన్ని గుర్తు చేశారు. ఇక కేసీఆర్ అమెరికాలో ఉండేందుకు రెండునెలలుగా తెర వెనుక ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కేసీఆర్ ఫారెన్ టూర్ వెళ్లడం పక్కాగా

# ఏప్రిల్ 27న బీఆర్ఎస్ బహిరంగసభ

హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 29, ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించ నున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్ రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగు తుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్టత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు. తెలంగాణ సమాజం సామాజిక చారిత్రక అవసరాల దృష్ట్యా తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ రాజకీయ అస్తిత్వ పార్టీగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తన చారిత్రక బాధ్యతను నిర్వహించిన తెలంగాణ ప్రజల పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. తెలంగాణ సమాజం లోని అన్ని వర్గాలను చైతన్య పరుస్తూ, తెలంగాణ అస్తిత్వ పటిష్టతకు కృషి చేస్తూ, గతం గాయాల నుంచి కోలుకున్న తెలంగాణను తిరిగి అవే కష్టాల పాలు కాకుండా, గత దోపిడీ వలస వాదుల బారిన పడకుండా, తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయం అందించే దిశగా సమస్త పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా పటిష్ట నిర్మాణం చేసి అటు పార్టీ విజయాన్ని.. ఇటు తెలంగాణ ప్రజల శాశ్వత విజయం కోసం సమాంతరంగా పని చేయాలని సమావేశంలో పాల్గొన్న నాయకులకు అధినేత కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. పార్టీ ఆవిర్భవించి 25వ సంవత్సరం లోకి అడుగిడుతున్న నేపథ్యంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఏడాది కాలం పాటు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థి, మహిళా సహా పార్టీ అనుబంధ విభాగాలను మరింత పటిష్ట పరచాలన్నారు. అందుకోసం సీనియర్ పార్టీ నేతలతో కూడిన సబ్ కమిటీలను ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రారంభించాలన్నారు.తెలంగాణ అస్థిత్వ పార్టీ బీఆర్ఎస్ అని కేసీఆర్ అన్నారు. గత గాయాల నుంచి కోలుకున్న రాష్ట్రాన్ని మళ్లీ అదే స్థితికి కాంగ్రెస్ నేతలు తీసుకు వెళుతున్నారని.. మరోసారి దోపిడీ, వలస వాదుల బారిన పడకుండా తెలంగాణను కాపాడాలన్నారు. తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ పడి పోతుందన్న కేసీఆర్.. సీఎంపై ప్రజల్లో ఇంతలా వ్యతిరేకత ఇంత తొందరగా వస్తుందను కోలేదన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం పడి పోతుందని.. మనం ఏటా ఆదాయం పెంచుకుంటూ వెళ్లామన్నారు. అదే అధికారులు ఉన్నారు కానీ.. ఈ ప్రభుత్వానికి పని చేయించుకోవడం రావడం లేదన్నారు..

# వారెవ్వా హైడ్రా..!

## విమర్శల నుంచి ప్రసంశలవైపుగా పయనం!

హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 20, హైదరాబాద్‌లో దశాబ్దాల చరిత్ర కలిగిన చెరువులను ఆక్రమణ కోరల నుంచి రక్షించే మహా సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా యాక్షన్ మొదలైన తొలిరోజుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఎంతలా అంటే హైడ్రా హైస్పీడ్ యాక్షన్ ఏకంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవ్వడమే కాదు, ప్రతిపక్షాలకు పోరాట అస్త్రాలను ఇచ్చింది.

హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ నేతృత్వంలో మొదటి నుంచి వేసిన ప్రతీ అడుగూ వివాదమే అయింది. ప్రతీ కూల్చివేతలో రాజకీయ రాద్ధాంతమే జరిగింది. నాగార్జున ఎన్‌కన్వెన్షన్ మొదలు బడా బాబుల భవంతులు, పేరు మోసిన నిర్మాణాల వరకూ ఎవర్నీ వదల్లేదు హైడ్రా. మీడియా ఉతికి ఆరేసినా, ప్రతిపక్షాలు ఏకిపారేసినా.. డోన్ట్ కేర్ అంటూ హైస్పీడ్ బుల్డోజర్‌లా దూసుకెళ్లింది. హైడ్రాకు హైకోర్టు బ్రేక్‌లు వేసింది. సెలవురోజుల్లో కూల్చివేతలు ఎందుకంటూ నిలదీసింది. నలువైపుల నుంచి వచ్చిన విమర్సలు ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి కారణంగా హైడ్రా స్పీడ్ తగ్గింది. వ్యూహం మారింది. ఇప్పుడు ఆచి తూచి అడుగులేస్తూ యాక్షన్‌లోకి దిగుతోంది. హైడ్రా కూల్చివేతల వల్ల ఎంతో మంది ఇళ్లు కోల్పోయారు. భారీ భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. ఇంత జరుగుతున్నా హైడ్రా మాత్రం మా లక్ష్యం చెరువుల పునరుద్ధరణ, భావితరాల భవితవ్యం అంటూ చెప్పుకొస్తోంది. నేటికీ అదే సంకల్పంతో ముందుకు సాగుతోంది. తాజాగా జరిగిన ఓ ఘటన హైడ్రా లక్ష్యం సరైనదే, విమర్శలను ఎదిరించిన చేసిన పనిలో న్యాయమైందే అని నిరూపించింది. బతుకమ్మ కుంట చెరువు హైడ్రా చర్యలను సమర్థించింది. అంబర్‌పేట మండలంలోని బాగ్ అంబర్ పేటలో ఉన్న బతుకమ్మ కుంట చెరువు దాదాపు ఎనభై శాతంపైగా ఆక్రమణకు గురైంది. 16 ఎకరాలు చెరువు కాస్తా 5 ఎకరాలకు వచ్చింది. అది కూడా పూర్తిగా ముళ్లకంచెలతో నిండిపోయి. దీన్ని కూడా కబ్జాదారులు హస్తగతం చేసేందుకు సిద్ధమయ్యారు. ఇంతలో స్థానికులు సమస్యను హైడ్రాకు చేరవేశారు. మా బతుకమ్మ కుంటను బతికించండి అంటూ వేడుకున్నారు. రంగంలోకి దిగిన హైడ్రా బుల్డోజర్‌లు ఈసారి చెరువు ఆక్రమించి ప్రాంతాన్ని వదిలేసి మిగతా ప్రాంతంలో ముళ్లకంచెలు తొలిగించేందుకు రెడీ అయింది. అలా బుల్డోజర్లు భూమిని తాకగానే గంగమ్మ ఉబికి వచ్చింది. ఇన్నాళ్లు నన్ను మింగిన ఆక్రమణలు, కబ్జా తిమింగలాల నుంచి రక్షించడానికే వచ్చావా హైడ్రా అంటూ ఆనందంతో పరవళ్లు తొక్కింది. ఇక్కడ చెరువు లేదు అన్నవాళ్ల నోళ్లు మూయించేలా బతుకమ్మకుంటలో దాగిన నిజం వెలుగులోకి వచ్చింది.

తొలిరోజుల్లో హైడ్రా అయితే చెరువు ఆక్రమించి కట్టిన ఇళ్లు కూల్చివేసి 16 ఎకరాల చెరువును వెలుగులోకి తెచ్చేది కానీ మారిన హైడ్రా అలాంటి సాహసం చేయలేదు. మిగలిన 5 ఎకరాలు బాగుచేసి చెరువును సుందరీకరణ చేసే పనిలో నిమగ్నమైంది. ఈ బతుకమ్మ కుంట చెరువు వద్ద ఉబికి వచ్చిన నీరు అనేక ప్రశ్నలకు సమాధానం మాత్రమే కాదు... హైడ్రాను తిట్టిపోస్తున్న గొంతుకులకు ఆనకట్ట కట్టింది. హైడ్రా అన్ని చెరువులను రక్షిస్తే, పాతాళంలో దాగిన భూగర్భ జలాలు పైకి ఉబికి కుంటలు, చెరుల కొత్త జీవం పోసుకుంటే ఓసారి ఊహించండి. భారీ వర్షాలకు ముంపు అనే మాట కనుచూపుమేరలో వినపడుదు. తాగునీటి సమస్యకు సైతం పరిష్కారం చూపడమేకాదు, భావి తరాలకు బంగారు భవిష్యత్ ఇవ్వొచ్చు. ఇదే కదా హైడ్రా చెప్పింది అని కొందరు అభిప్రాయపడుతున్నారు. అదేకదా ఇప్పుడు బతుకమ్మ కుంటతో రుజువైందని అంటున్నారు. అందుకే విమర్శించిన గొంతులు సైతం ఇప్పుడు వారెవ్వా హైడ్రా అంటున్నాయి.

# వందల సంఖ్యలో కోళ్లు మృతి

## ఆదుకోవాలని రైతు వేడుకోలు



రాజన్న సిరిసిల్ల ప్రజాబలం ప్రతినిధి: చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో రమేష్ రావు అనే వ్యక్తి 14 ఏళ్లుగా కోళ్ల ఫారం తో జీవనోపాధి పొందుతున్నాడు. రైతుకు చెందిన కోళ్లు వారం క్రితం ఫామ్లో మూడు రోజుల వ్యవధిలో 2500 కోళ్లు మృత్యువాత పడ్డాయి. వారం రోజుల క్రితం రైతు రమేష్ రావు రోజు మాదిరిగానే కోళ్ల ఫారం కు వెళ్లి చూడగా వందల సంఖ్యలో కోళ్లు మృతి చెంది కనిపించాయి. దీంతో వాటిని ట్రాక్టర్ లో తీసుకెళ్లి గ్రామానికి దూరంగా పడేసినట్లు పేర్కొన్నారు. 35 రోజుల వ్యవధిలో కోళ్లు మొత్తం మృతి చెందడంతో నాలుగు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు. మండలంలోని ఇతర గ్రామంలో కూడా కొన్ని కోళ్ల ఫామ్ లో కూడా కోళ్లు మృతి చెందినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. భారీ స్థాయిలో కోళ్లు చనిపోతుండడంతో ఇవి బర్డ్ ఫ్లూ కారణంగా చనిపోతున్నాయా లేక ఇంకా ఏదైనా వైరస్ సోకిందా అన్నట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# రేషన్ కార్డుల పంపిణీనికి అధికారులు చర్యలు

హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 20, తెలంగాణలో రేషన్ కార్డుల పంపిణీనికి అధికారులు చర్యలు చేపట్టారు. ఒకట్రెండు రోజుల్లో కీలక నిర్ణయం కూడా రానుంది. ఇప్పటికే కార్డు ఎలా ఉండాలనే విషయంపై ప్రభుత్వం ఓ క్లారిటీకి వచ్చినట్టు సమాచారం. డిజైన్‌ను ఓకే చేశారని టాక్ నడుస్తోంది. బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నట్టు ప్రధానమంత్రి ఫొటో మాత్రం పెట్టలేదని సమాచారం. చివరి నిమిషంలో ఏదైనా నిర్ణయం తీసుకుంటే తప్ప ప్రస్తుతానికి మాత్రం మోదీ ఫొటో లేకుండా కేవలం రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలు మాత్రమే ఉన్నట్టు తెలుస్తోంది. దీనిపై బీజేపీ నేతలు ఎలా ఫైట్ చేస్తారో అన్న ఆసక్తి నెలకొంది. కార్డును కూడా చాలా భిన్నంగా డిజైన్ చేసినట్టు చెబుతున్నారు. గతంలో చేసినట్టు పెద్దగా చేయకుండా చిన్న ఏటీఎం కార్డులా డిజైన్ చేశారని అంటున్నారు. అందులోనే అందరి పేర్లు వచ్చేలా అని వివరాలు ఉండేలా స్మార్ట్ కార్డు మాదిరిగా ఉంటుంది. దీనిపై ఓ క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందని బోగట్టా. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. అందుకే లక్షల్లో జనం ఈ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. అందరికీ ఒకేసారి కార్డులు ఇవ్వాలంటే సమయం పడుతుంది. స్మార్ట్ కార్డులు అయితే త్వరగా ఇవ్వొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతోపాటు ఈ రేషన్ కార్డు వినియోగించుకొని మోసాలు చేసే వారికి చెక్ పెట్టాలని చూస్తోంది. నకిలీ బెడద లేకుండా, పక్కదారి పట్టకుండా తప్పు జరగకుండా ఈ స్మార్ట్ యూజ్ అవుతుందని అంచనా వేస్తోంది. వీటన్నింటికీ తోడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కీలక ముందడుగు వేశామని కూడా చెబుతోంది. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఆయా జిల్లాల్లో కాకుండా కోడ్ లేని జిల్లాల్లో పంపిణీనికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతానికి తెలంగాణలో కోడ్ లేని జిల్లాలు మూడే ఉన్నాయి. ఉమ్మడి హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమలులో లేదు. అందుకే ఆ జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీకి అధికారులు సిద్ధమవుతున్నారు. మొదటి విడతలో ఒక్కో జిల్లాకు లక్ష కార్డులు పంపిణీ చేయబోతున్నారు. ఈ మేరకు ప్రింటింగ్ పనుల?లో అధికారులు బిజీగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మూడు జిల్లాలు అయ్యేసరికి ఎన్నికల కోడ్ తొలగిపోతుందని ఆ తర్వాత మిగతా రాష్ట్రమంతటా కార్డులు పంపిణీ ముమ్మరం చేస్తామని చెబుతున్నారు. రేషన్ కార్డుల అప్లికేషన్లు, రద్దీ, పంపిణీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పౌరసరఫరాల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామసభలు, మీ సేవా కేంద్రాలు, కుల గణన ద్వారా వచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరగా ప్రోసెస్ చేయాలని చెప్పారు. ఎక్కడా డూప్లికేషన్‌కు అవకాశం లేకుండా జాప్యం జరగకుండా జాగ్రత్త పడాలన్నారు. అదే టైంలో అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వాళ్లు మరోసారి అప్లై చేయకుండా అవగాహన కల్పించాలని చెప్పారు.

జిల్లాకు లక్ష చొప్పున పంపిణీకి సిద్ధం

తెలంగాణలో త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొదలు కానుంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పంపిణీ చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

దీంతో కొత్త కార్డులు ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ముందుగా జిల్లాకు లక్ష కార్డులు చొప్పున పంపిణీ చేయనున్నారు. కొత్తగా రూపొందించి రేషన్ కార్డులు ఏటీఎం కార్డు మాదిరిగా ఉండబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. రేవంత్ రెడ్డి ఫొటోతో ఈ కార్డులు వస్తాయని అంటున్నారు. ఈ కార్డులు చాలా స్మార్ట్‌గా ఉంటుందని దానిపై ఓ క్యూఆర్ కోడ్ కూడా ముద్రిస్తారు. ఈ క్యూఆర్ కోడ్ వల్ల ఆ కార్డు వివరాలు వెంటనే తెలుసుకునే వీలుంటుందని అంటున్నారు. ఏటీఎం కార్డులా ఉంటే క్యారీ చేయడం సులభం అవుతుందని చెబుతున్నారు. జేబులో పెట్టుకొని క్యారీ చేయడానికి వీలు అవుతుందని వెల్లడించారు. త్వరగా చినిగిపోదని మన్నిక ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఆ కార్డు వివరాలు త్వరగా తెలుసుకునేందుకు దానిపై క్యూఆర్ కోడ్ కలిగి ఉంటుమంది. ఈ కార్డులో ఎడమ వైపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటో ఉంటుంది. కుడివైపున పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటో ఉంటుంది. మధ్యలో తెలంగాణకు చెందిన లోగో ఉంటుంది. ఇందులో ముందు వైపు కుటుంబ సభ్యులు వివరాలు ఉంటాయి. వారి పేర్లు, వయసు, పుట్టిన తేదీలు ఉంటాయి.

అంతేకాకుండా దాని వెనుకాల లబ్ధిదారుడి పేరు చిరునామా, రేషన్ దుకాణం వివరాలు కూడా ముద్రిస్తారు. డీలర్ కాంటాక్ట్ నెంబర్, రేషన్ షాపు సమయాన్ని ముద్రిస్తారు. దీన్ని బయోమెట్రిక్‌తో అనుసంధానించనున్నారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు అంశంపై రివ్యూచేశారు. గతంలో చాలా వేదికపై దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇస్తే ఇంకా ఎందుకు మీ సేవ కేంద్రాల వద్ద జనం ఎగబడుతున్నారని అధికారులను ప్రశ్నించారు. అప్లై చేసిన వాళ్లే పదే పదే చేస్తున్నారని అందుకే మీ సేవ కేంద్రాల వద్ద పరిస్థితి గందరగోళంగా ఉందని తెలిపారు.మీ సేవ కేంద్రాల వద్ద రద్దీ తగ్గించి ఇప్పటికే ఎంపిక చేసిన లబ్ధిదారులకు కార్డుల పంపిణీ ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాటిని తప్పించాలని సూచించారు. కోడ్ అమలులో లేని జిల్లాల్లో పంపిణీ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక పూర్తైనందున ఆయా గ్రామాలకి కూడా లిస్ట్‌లు వెళ్లిపోయాయి. ఆన్‌లైన్‌లో కూడా లిస్ట్‌లో పేర్లు చూసుకునే వెసులుబాటు కల్పించారు. ఒకసారి పంపిణీ ప్రక్రియ ప్రారంభమైతే... ఇంకా అర్హులు ఉంటే అప్లై చేసుకుంటారు. అప్పుడు ఇంత రద్దీ

# రియల్...ధమాల్

హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 20, హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కొంత కుదుపుకు లోనవుతుంది. కొనేవారు లేక అనేక వెంచర్లు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. గతంలో వెంచర్ ప్రారంభానికి ముందే అడ్వాన్స్ బుకింగ్ తో మొత్తం అమ్ముడుపోయేవని, ఇప్పుడు ప్రీ బుకింగ్స్ లేకపోగా నిర్మాణాలు కూడా పూర్తయిన ఫ్లాట్లను కొనుగోలు చేసే అవకాశం కనిపించడం లేదని రియల్ ఎస్టేట్ రంగం నిపుణులు చెబుతున్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గిపోయిందా? హైడ్రా దెబ్బకు హడలెత్తిపోయి కొనుగోలు చేయడం లేదా? అన్నది స్పష్టత లేకపోయినా కొనుగోళ్లు తగ్గిపోవడంతో కొందరు బిల్డర్లు బలవన్మరణానికి కూడా పాల్పడుతున్నారు. ఇలా హైదరాబాద్ నగరంలో అనేక వెంచర్లు కొనేవారు లేక వెలవెల బోతున్నాయి. ముందుగా నిర్మాణాలు పూర్తయిన కొన్ని ప్రముఖ సంస్థలు ఆఫర్లు కూడా భారీగానే ప్రకటిస్తున్నాయి. ఇంటీరియర్ ఫ్రీ అంటున్నాయి. మాడ్యులర్ కిచెన్ ఫ్రీగా చేస్తామని చెబుతున్నాయి. పార్కింగ్ ఉచితం అని చెబుతున్నారు. కొన్ని నిర్మాణ సంస్థలయితే రిజిస్ట్రేషన్ ఫీజు లో కూడా రాయితీలను ప్రకటిస్తున్నాయి. అయినా కొనేనాథుడే కరువయ్యారు. మరొకవైపు ఎన్ఆర్ఐలు ఎక్కువగా పెట్టుబడి పెట్టేవారు. అక్కడ ఉండి ఇక్కడ ఆస్తులను కొనుగోలు చేసేవారు. కానీ వారు కూడా హైడ్రా నిబంధనలు ఎంత మేరకు అప్లయ్ అవుతాయో? ఏ బిల్డర్ ను నమ్మాలన్నది తెలియక కొనడం మానేశారు. దీంతో వారి సొంత ఊళ్లలో వ్యవసాయ భూమి కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతున్నారు. ఇక కొనడం కష్టమే మూడు నెలల్లో... మరోవైపు కొత్తగా ఉద్యోగాలు సంపాదించుకుని అమెరికాలో స్థిరపడిన వారు కూడా ఎక్కువ మంది కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చేవారు. అమెరికా వెళ్లి సంపాదన మొదలవ్వగానే హైదరాబాద్ లో సొంత ఇంటిని కొనుగోలు చేయడం ఒక అలవాటుగా మార్చుకునే వారు. కానీ ఇప్పుడు ట్రంప్ రాకతో ఉన్న ఉద్యోగాలు ఊడిపోయే పరిస్థితి వచ్చింది. పార్ట్ టైం ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం కనిపించడం లేదు. దీంతో అటువంటి వారు కూడా కొనుగోలుకు ముందుకు రావడం లేదు. దీంతో హైదరాబాద్‌లో 22శాతం ఇళ్ల అమ్మకాలు పడిపోయాయి. గత మూడు నెలల్లో అమ్ముడు పోయింది కేవల పదహారు వేలు మాత్రమేనట. ఒక్క ఏడాదిలోనే ఐదు వేల యూనిట్లు తగ్గాయని క్రెడాయ్–సీఆర్ఈ మ్యాట్రిక్స్ నివేదిక వెల్లబించింది. కొత్త ప్రాజెక్టుల ప్రారంభం కూడా నిలిచిపోయింది. రిజిస్ట్రేషన్లు కూడా తగ్గడం ఇందుకు నిదర్శనం.

# తెరపైకి బుక్ ట్రెండ్స్...

హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 20 ఏపీలో రెడ్ బుక్, తెలంగాణలో పింక్ బుక్, ఇప్పుడు కాషాయ బుక్.. తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా పొలిటికల్ బుక్స్ ట్రెండ్..ఉండేది ఐదేళ్లే అన్నారు ఈటల రాజేందర్. తాము కాషాయ బుక్ ను మెయింటేన్ చేస్తున్నామని, తమను ఇబ్బంది పెడుతున్న వారికి కచ్చితంగా తగిన పరిణామాలు ఉంటాయని ఈటల హెచ్చరించారు.టీడీపీ నేత నారా లోకేశ్ రెడ్ బుక్ తో ఏపీలో మొదలైన ఈ అపోజిషన్ బుక్ ట్రెండ్.. ఇప్పుడు తెలంగాణలో ఎంట్రీ ఇచ్చింది. పింక్ బుక్ రెడీ చేస్తామని ఇటీవలే కవిత ప్రకటన చేశారు. తాజాగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్.. కాషాయ బుక్ ను తెరపైకి తెచ్చారు. తాము కాషాయ బుక్ ను మెయింటేన్ చేస్తున్నామని, తమను ఇబ్బంది పెడుతున్న వారికి కచ్చితంగా తగిన పరిణామాలు ఉంటాయని ఈటల హెచ్చరించారు.ప్రభుత్వాలు ఉండేది ఐదేళ్లే అన్నారు ఈటల రాజేందర్. అయితే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఉండేది 35 ఏళ్లు అని ఈటల చెప్పారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్లో ఎంతోమంది ఉద్దండులను తాము చూశామన్నారు. ఐఏఎస్ లు బానిసల్లా పని చేయొద్దని, గతంలో అలా పని చేసిన వారు జైలు పాలయ్యారని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని నడిపే నాయకుడికి అనుగుణంగా పనితీరు ఉంటుందని, సీఎంతో పాటు వారి బంధు మిత్రుల ఒత్తిడికి తలొగ్గదని ఆయన సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ జిల్లాలో ఈటల పర్యటించారు. మీడియాతో మాట్లాడిన ఈటల.. ఐఏఎస్, ఐపీఎస్ లను ఉద్దేశించి వార్నింగ్ ఇచ్చారు. అధికారులు చట్ట ప్రకారం నడుచుకోవాలని సూచించారు. బాసుల ఆదేశాలు పాటించడం కాకుండా నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు.లేదంటే శ్రీలక్ష్మి సహా కొందరు అధికారులకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. మేము కూడా ఆరెంజ్ బుక్ మెయింటేన్ చేస్తున్నామన్నారు. ఆ బుక్‌లో అందరి పేర్లు రాసుకుంటున్నామన్న ఈటల.. సమయం వచ్చినప్పుడు లెక్కలతో సహా బయటపెడతామని వార్నింగ్ ఇచ్చారు ఈటల. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని అన్నారు.అటు బీఆర్ఎస్ నేత కవిత సైతం పింక్ బుక్ అంటూ కలకలం రేపారు. తమ పార్టీ నేతలను, కార్యకర్తలను వేధిస్తున్నారని వదిలేది లేదన్నారు. తాము అధికారంలోకి రాగానే వడ్డీతో సహా చెల్లిస్తామని అధికారులకు వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులు, సీఎం రేవంత్ రెడ్డి అరాచకాలను పింక్ బుక్ లో నోటు చేస్తున్నామన్నారు కవిత. వచ్చేది తమ ప్రభుత్వమే అన్న కవిత.. చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడిన నేతలు, అధికారులకు బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు కవిత.

# గుర్తు తెలియని వ్యక్తి బలవన్మరణం

మదనపల్లె అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మండలంలో గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకొని బలవన్మరణం చెందడం కలకలం రేపుతోంది. మండలంలోని బసినికొండ పంచాయితీ, మొలకలదిన్నె క్రాసులో గుర్తు తెలియని వ్యక్తి గురువారం చెట్టుకు ఉరి వేసుకొని బలవన్మరణం చెందాడు. స్థానికులు గుర్తించి మదనపల్లె తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సీఐ కళా వెంకటరమణ ఘటన స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు

# కేసీఆర్ పై కేసు పెట్టిన వ్యక్తి...

# రాజాలింగం... దారుణ హత్య

**కరీంనగర్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 20,** తెలంగాణలో దారుణం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాగవల్లి సరళ భర్త రాజ లింగమూర్తిని కత్తులతో విచక్షణ రహితంగా దాడి చేసి చంపేశారు గుర్తు తెలియని వ్యక్తులు. ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు ఆయన మృతి చెందాడు. మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు పలువురిపై భూపాలపల్లి కోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తి రాజలింగమూర్తి. దీంతో మూర్తి హత్య వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కేసు వేసిన భూపాలపల్లికి చెందిన 47 ఏళ్ల రాజలింగమూర్తి. కోర్టు అప్పట్లో కేసీఆర్, హరీష్‌రావుకు నోటీసులు జారీ చేసింది. దీంతో లింగమూర్తి పేరు తెలుగులోకి వచ్చింది . రాజలింగమూర్తి దారుణహత్యకు గురయ్యాడు. ఆయనను హత్య చేయడానికి కారణమేంటి? రాజకీయ కక్షలే కారణమా? ఏమైనా భూతగాదాలు ఉన్నాయా? ఇవే ప్రశ్నలు చాలామందిని వెంటాడుతున్నాయి. ఈ వ్యవహారంపై రకరకాల వార్తలు వెలుగులోకి వస్తున్నాయి ఏడున్నర గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రాజలింగమూర్తిపై దాడి చేశారు. తమతో తెచ్చుకున్న కత్తులు, గొడ్డళ్లతో ఆయన్ని అత్యంత దారుణంగా నరికి చంపారు. ఈయనపై గతంలో భూతగాదాల కేసులు నమోదయ్యాయి. హత్యకు సంబంధించి రకరకాల కారణాలు బయటకు వస్తున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. రాజలింగమూర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాగవెల్లి సరళ భర్త. 2019లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లిలోని 15వ వార్డు నుంచి ఆమె బీఆర్ఎస్ తరపున కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఏం జరిగిందో తెలీదుగానీ కొద్దినెలల తర్వాత నాగవెల్లి సరళను కారు పార్టీ బహిష్కరించారు. బాధితుడి కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం రాజలింగమూర్తి తన స్వగ్రామం జంగేడులో సోదరుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లాడు. టూ వీలర్స్‌పై భూపాలపల్లికి తిరిగి వస్తున్నాడు. అయతే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎదురుగా రోడ్డును దాటుతున్న సమయంలో దాదాపు ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు క్యాంపులు ధరించి ఆయన్ని చుట్టుముట్టారు. పలు ప్రశ్నలు లేవనెత్తారని తెలుస్తోంది. ఈ క్రమంలో వాళ్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పట్టరాని కోపంతో తమతో తెచ్చుకున్న కత్తులు, గొడ్డళ్లతో రాజలింగమూర్తిని నరికి చంపేశారు దుండగులు. రక్తపు మడుగులో ఆయన పడిపోయాడు. బలమైన కత్తిపోట్ల కారణంగా పేగులు బయటకు వచ్చాయి. తలకు బలమైన గాయం అయ్యింది. హత్య విషయం తెలియగానే స్థానికులు ఆయన్ని వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారు. రాజలింగమూర్తి హత్యపై ఆయన కుటుంబసభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనివెనుక మాజీ ఎమ్మెల్యే , మాజీ సర్పంచి , వార్డు మాజీ కౌన్సిలర్ కారణమని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని రాజలింగమూర్తి భార్య సరళ, కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో రాత్రి బైఠాయించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. రాజలింగమూర్తి హత్యకు భూ తగాదాలే కారణమనే వాదన సైతం లేకపోలేదు. రెండు దశాబ్దాలుగా వరంగల్‌కు చెందిన ఓ న్యాయవాది ద్వారా భూ సమస్యలను పరిష్కరించేవాడు రాజలింగమూర్తి. గతంలో ఆయనపై పలు కేసులు కూడా నమోదయ్యాయి. ఓపెన్ కాస్ట్ గనుల తవ్వకాలతో పర్యావరణం దెబ్బతింటోందని సింగరేణిపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌లో ఫిర్యాదు చేసిన వ్యక్తి రాజలింగమూర్తి.

# నర్సింగ్ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్..

# విద్యార్థులు ఆసుపత్రికి తరలింపు

విశాఖపట్నం పెందుర్తి నర్సింగ్ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ కలకలం. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన విద్యార్థుల్లో భయాందోళనకు కారణమైంది. బుధవారం రాత్రి హాస్టల్లో నిర్వహించిన పార్టీ సమయంలో తీసుకున్న ఆహారంతో అనేక మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిలో లో ఐదుగురు నర్సింగ్ విద్యార్థులు తీవ్రమైన అస్వస్థతను అనుభవించడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. స్థానిక అధికారులు ఘటనపై దర్యాప్తు చేపట్టి, హాస్టల్లో సరఫరా చేసే ఆహార నాణ్యతపై విచారణ ప్రారంభించారు.

# ఫైబర్ నెట్ కు ప్రతిరోజు ఇబ్బందులే

విజయవాడ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి గురువారం మీడియాతో మాట్లాడారు. ఏపీ ఫైబర్ నెట్ కు 78 వేల కి.మీ. ఆప్టికల్ కేబుల్ ఉంది..ఫైబర్ నెట్ కు ప్రతీ రోజు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దినేష్ కుమార్ ఐఏఎస్ ఆగస్టులో చార్జ్ తీసుకున్నారు..చార్జ్ తీసుకున్న తర్వాత ఒక్క రోజు కూడా ఫైబర్ నెట్ పై ఫోకస్ చేయలేదు. గత అధికారులతో కుమ్మక్కు అయ్యారా అన్న సందేహం వస్తోంది.. మా ప్రభుత్వం వచ్చాక ఫైబర్ నెట్ కు ఒక్క రూపాయి రాలేదు. ఒక్క కొత్త కనెక్షన్ ఇవ్వలేదు.. ముగ్గురు అధికారులకు నోటీస్ పిరియడ్ ఇవ్వాలి..సత్యరామ భరద్వాజ(చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్), సురేష్( బిజినెస్ హెడ్), శశాంక్ హైదర్ ఖాన్(ప్రొక్యూర్ మెంట్ ఆఫీసర్) ముగ్గురు అధికారుల సేవలు ఫైబర్ నెట్ కు అవసరం లేదని అన్నారు. గతంలో తొలగించిన వారిని ఇంత వరకు విధుల నుంచి టెర్మినేట్ చేయలేదు..కమిటీ నిర్ణయం తీసుకున్న తర్వాత ఆదేశాలు అమలు చేయడానికి అధికారులకు ఉన్న అభ్యంతరం ఏంటి? ఫైబర్ నెట్ లో జీఎస్టీ సమస్య వచ్చింది..గత నెలలో మాకు రూ.377 కోట్ల జరిమానా విధించారు. ఫైబర్ నెట్ సంస్థ ఇప్పటికే కష్టాల్లో ఉందని అన్నారు.

# రాజలింగమూర్తి హత్యను ఖండించిన భూపాలపల్లి

# ఎమ్మెల్యే గండ్ర



**జయశంకర్ భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:** భూపాలపల్లి పట్టణంలోని రెడ్డికాలనీలో 15వ వార్డు మాజీ కౌన్సిలర్ భర్త నాగవెల్లి రాజలింగమూర్తిని కొంతమంది గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసి చంపడాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్రంగా ఖండించారు. దాడి జరిగి, చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే హుటాహుటిన అందుబాటులో ఉన్న కాంగ్రెస్ నేతలతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రిలో మృతిని బంధువులను ఎమ్మెల్యే ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాజలింగమూర్తి పై జరిగిన దాడిని అత్యంత తీవ్రంగా ఖండిస్తున్నానని, ఈ దాడి వెనుక ఎంతటివారున్నా శిక్షించాలని అన్నారు. ఈ దాడిపై పోలీసులు సమగ్ర విచారణ చేసి, త్వరగా దోషులను గుర్తించి శిక్షపడేలా చూడాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవడానికి అనేకమార్గాలు ఉన్నాయని, ఇలా హత్యలు చేయడం సమస్యకు పరిష్కారం కాదని ఎమ్మెల్యే అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశానికి హాజరయిన సునీల్ బన్సాల్

**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ లో భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై ఉపాధ్యాయులు, నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 లక్షల ఆదాయంపై పన్ను మినహాయించడంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఈ అంశం తమకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన పథకాలనే కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అవలంబిస్తుందన్నారు. ఈ సమావేశంలో బి జె ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లాల బిజెపి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# 24న రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు**

**-సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్**



జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేస్తూ కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. జర్నలిస్టులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య గత కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణ పై నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ ఆఫీస్ బేరర్లు,కార్యవర్గ సభ్యులు ఆయా అంశాలపై దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలతో పాటు తక్షణం పరిష్కరించాల్సిన పలు అంశాలపై పై సమావేశంలో చర్చించి తీర్మానాలు చేశారు. సమావేశం ఆమోదించిన తీర్మానాలను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య గురువారం మీడియాకు విడుదల చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు, చిన్న,మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్ల పరిష్కారాని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించిందని తెలిపారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంత వరకు ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా జీవో 239 సమీక్ష, సవరణ కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదనీ,దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని వాఖ్యానించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి కొత్త ప్రభుత్వానికి ఏడాదిగా సమయం ఉన్నా, ఇంత వరకు పరిష్కరించ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

25 నుంచి సభ్యత్వ నమోదు

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఫిబ్రవరి 25 నుంచి మార్చి 25వ తేదీ వరకు నెల రోజుల పాటు ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సమావేశం తీర్మాణం చేసింది. అన్ని జిల్లాల్లో సభ్యత్వ నమోదు జరుగుతుందని, జర్నలిస్టులంతా ఐక్యత, హక్కుల సాధన కోసం ఫెడరేషన్ లో సభ్యులుగా చేరి భవిష్యత్తు కార్యాచరణలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత అన్ని జిల్లాల ఫెడరేషన్ మహాసభలు నిర్వహించాలని, మార్చి 29న రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం జరపాలని సమావేశం నిర్ణయించినట్లు వారు తెలిపారు. సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, కొప్పు నిరంజన్, విజయానంద్,కోశాధికారి రాచమల్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శులు సలీమా, తన్నీరు శ్రీనివాస్, కల్రా అనిల్ రెడ్డి, ఈ. చంద్రశేఖర్, జగదీష్,రాజశేఖర్, మానిక్ ప్రభు,నవీన్,కార్యవర్గ సభ్యులు మణిమాల, కె. పాండురంగారావు ,నాయిని శ్రీనివాస రావు పి నాగవాణి,పరిపూర్ణం, రమేష్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు

# హాజరుకావాలి

విజయవాడ అంధ్ర ప్రదేశ్ స్టేట్ ప్రొఫెషనల్స్ హెడ్ రాష్ట్ర అధ్యక్షుడు వల్లూరు భార్గవ్ గురువారం మీడియాతో మాట్లాడారు. స్టేట్ ప్రొఫెషనల్స్ హెడ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించినందుకు నేషనల్ చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తికి, ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డికి ధన్యవాదాలు. రాష్ట్రంలో ఉన్న ప్రొఫెషనల్స్ సంఘాలను కలుపుకొని ముందుకు వెళ్తా. ఆధారాలు, విధానాలతో ప్రభుత్వ పథకాలు రూపకల్పన జరగాలనీ డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

రాష్ట్రంలో ఉన్న టీడీపీ, జనసేన, వైసీపీ పార్టీలు బహిరంగంగా బీజేపీ కి మద్దతు ఇచ్చాయి. రాష్ట్రంలో త్రిబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుంది. కేంద్ర ప్రభుత్వం బీహార్ కే ఎక్కువ నిధులు ఇస్తుంది. కేంద్రంలోని బిజెపి ఆంధ్రప్రదేశ్ కి నిధులు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తుంది. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో పథకాలకి నిధులు విడుదల చేయాలి. ఎన్డీఏ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సనాతన ధర్మానికే ప్రచారమయ్యారని విమర్శించారు. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్ళాలి. జీతాలు తీసుకుంటున్న ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదు ప్రజలకు చెప్పాలి. జైలుకు వెళ్లిన వైసీపీ నేతలను పరామర్శిస్తున్న జగన్ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదు. పోలీసులపై జగన్ భాష అవమానకరం. అధికారులను బెదిరించడం సప్తసముద్రాలు అవతల ఉన్న తీసుకువస్తాననడం దారుణం. గత ఎన్నికల్లో ఓట్లు వేయడానికి ప్రజలు సప్త సముద్రాలు దాటి వచ్చి జగన్ ను కసిగా ఓడించారు. ప్రజలు మేధావులు కాబట్టే జగన్ ని ఇంటికి పంపించారు. జగన్ అసెంబ్లీ కి వెళ్లి రైతు బలవర్మనాలు, మిర్చి పంటకు మద్దతు ధర, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ సమస్యలపై స్పందించాలని అన్నారు.

# కరీంనగర్ మిల్క్ డెయిరీ చిల్లింగ్ సెంటర్ ను సీజ్ చేసిన అధికారులు

**అనుమతులు లేక పోవడంతో సీజ్ చేసినట్లు అధికారుల ప్రకటన**

**నోటీసులు ఇవ్వకుండా, 20 వేల లీటర్ల పాలు ట్యాంక్ లో ఉండగానే సీజ్ చేయడంపై రైతులు డెయిరీ నిర్వాహకులు ఆందోళన.**



**వేములవాడప్రజాబలం ప్రతినిధి:** వేములవాడ మండలం అగ్రహారంలోని కరీంనగర్ మిల్క్ డెయిరీకి చిల్లింగ్ సెంటర్ కు టీఎస్ పాస్ అనుమతులు లేవంటూ అధికారులు సీజ్ చేశారు. మిల్క్ డెయిరీ సీజ్ తో పాడి రైతులు ఆందోళనకు దిగారు. అధికారుల తీరుపై పాల రైతులు నిరసన తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో పాల డైరీ ని సీజ్ చేయడం వల్ల 1500 మంది రైతులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రహారం పాల డైరీ నుండి ప్రతిరోజు 40 గ్రామాల రైతులు 10,000 లీటర్ల పాలను కరీంనగర్ డైరీ కి పంపిస్తున్నామని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, హుటాహుటిన సీజ్ చేయడం వల్ల రైతులు నష్టపోతామని, వెంటనే అధికారులు కరీంనగర్ డైరీకి వేసిన సీజ్ ను తొలగించి, రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## కర్ణాటకకు తరలిపోతున్న తెలంగాణ ఇసుక

మక్తల్ తెలంగాణ ఇసుక కర్ణాటక కు తరలుతోంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో ఇసుకా సురులు రెచ్చిపోతున్నారు. కాసుల సంపాదనే లక్ష్యంగా ఇసుక వ్యాపారం సాగిస్తున్నారు. ఇన్నాళ్లు నారాయణపేట, మహబూబ్ నగర్, జోగులంబ గద్వాల , హైదరాబాదుకు ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్నారు. ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి వెళితే రెండు మూడు రోజులు అక్రమ ఇసుక దందాను బందు చేసినట్టే చేసి.. మళ్లీ ప్రారంభిస్తున్నారు. ఆన్లైన్లో ఇసుక రవాణా జరగాలి అని అధికారులు చెబుతున్నా, పట్టించుకుకన్న దాఖలలు లేవు. మక్తల్ నియోజకవర్గంలో వందల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లు తదితర వాహనాలు ఉన్నాయి. వీటి ద్వారా అక్రమ ఇసుక రవాణా అంతా ఇప్పుడు కర్నాటక వైపు తరలుతున్నాయి.

# ఇల్లందు డిపో చెత్త బస్సులు.. ప్రయాణికుల బేజారు...

గర్భిణిలు, వృద్ధులు, వికలాంగుల పరిస్థితి దారుణం
ఊగిపోతున్న దారిలో బ్రేక్ డౌన్
అయిన పట్టింపు లేని ఆర్టీసీ
డిపో చెకప్లకే పరిమితమౌతున్న ఆర్ఎం, డీఎం
తక్షణం కొత్త బస్సులు ప్రవేశపెట్టాలి :సీపీఐ(ఎం)
మేము ఉద్యోగులమే ఏమీ చేయలేం
అంతా హెడ్ ఆఫీసే డిప్యూటీ ఆర్ఎంభవాని ప్రసాద్...




**భద్రాద్రి కొత్తగూడెంప్రజాబలం ప్రతినిధి:** ఆర్టీసీ ప్రవేశపెట్టిన చెత్త బస్సులు ఎక్కలేక ప్రయాణికులు బేజారవుతున్నారు. బస్సు విరిగిపోతుందా అన్నంత భయం వేస్తోందని ప్రయాణికులు తెలుపుతున్నారు. బస్సు రన్నింగ్లో బాడీ అంతా ఊగిపోతోంది. బస్సు అద్దాలు, టాప్, బడబడా టప టప శబ్దాలతో చెవులు చిల్లులు పడుతున్నాయి. రోడ్లమీద గుంతలు, స్పీడ్ బ్రేకర్లు దాటుతున్న సందర్భాలలో ప్రయాణికులను లేపి ఎత్తేస్తోంది. దీంతో గర్భిణీలు, వృద్ధులు, వికలాంగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తల, కడుపు, బాడీ నొప్పలు వస్తున్నాయి అని అంటున్నారు. ప్రయాణికులు. చెత్త బస్సులు, డొక్కు బస్సులు ఎక్కిన సందర్భాలలో కొందరికి తల తిరుగుతూ వాంతులు కూడా చేసుకుంటున్నారు. దీనికి తోడు బస్సులు మధ్యలో బ్రేక్ డౌన్కు గురై మొరాయిస్తున్నాయి. ఇల్లందు బస్సు డిపో నుండి బస్సు రిపేర్ చేసే వరకు కొన్ని గంటల పాటు ప్రయాణికులు వేచి చూడాల్సిన పరిస్థితి దాపురిస్తోంది. ఈ డొక్కు చెత్త బస్సులకే ఎక్స్ప్రెస్ బోర్డులు. కొత్త బస్సులు ప్రవేశపెట్టాలని సీపీఐ(ఎం)తో పాటు ఇతర రాజకీయ పార్టీలు బస్ డిపో ఎదుట ధర్నాలు చేసి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. డిపో చెకప్కే పరిమిత మౌతున్న ఆర్ఎం, డిఎం నెలకోసారి ఇల్లందు బస్సు డిపోకు వస్తూ చెకప్లకే ఖమ్మం ఆర్ఎం కొత్తగూడెం డిఎంలు పరిమితం అవుతున్నారని ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు అంటున్నారు. ఏడాది పొడవునా డిపో ఆదాయ వ్యయాలు, సిబ్బంది పని విధానం, రికార్డుల పరిశీలనకేనా సందర్శనలు అంటున్నారు పట్టణ ప్రజలు, కొత్త బస్సులు, కొత్త రూట్లు, బస్సు డిపోలో డీజిల్ బంక్ ఏర్పాటు, ప్రయాణికులు, మహిళా కండక్టర్లు సిబ్బందికి సౌకర్యాల ఏర్పాటుపై శ్రద్ధ పెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తక్షణం కొత్త బస్సులు ప్రవేశపెట్టాలి సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ పాత చెత్త, డొక్కు బస్సులు తొలగించి తక్షణం కొత్త బస్సులు ప్రవేశపెట్టి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్ డిపో ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ సమస్యలు తీర్చడంలో అధికారులు విఫలమవుతున్నారని అన్నారు. ఊగిపోతున్న బస్సులకు కనీసం రిపేరు కూడా చేయడం లేదని ఈ డొక్కు బస్సులే అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్నాయన్నారు. మేము ఉద్యోగులమే ఏమీ చేయలేం మూడు నెలలు ఓపిక పట్టండి కొత్త బస్సులు వస్తాయి డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్ పాత చెత్త, డొక్కు బస్సులు, ప్రయాణికుల అవస్థలపై ఆర్ఎం సరిరాం నాయకన్ను నవతెలంగాణ ఫోన్లో సంప్రదించగా మీటింగ్లో ఉన్నాను సమస్యలు డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్ దృష్టికి తీసుకెళ్ళమని చెప్పారు. సమస్యల వారి దృష్టికి తీసుకువెళ్లగా సమస్యలు ఉన్నాయి. మేము ఏమి చేయలేం, మేము ఉద్యోగులమే. రాజకీయ నాయకులం కాదు. అర్జెంటుగా బస్సులు కొనలేము పెట్టలేము. పాతవి రిప్లేస్మెంట్ చేసి కొత్త వాటికి ప్రతి పాదనలు పంపాం. అంతా ఆర్టీసీ హెడ్ ఆఫీస్ నుంచే నిర్ణయాలు కావాలి, మూడు నాలుగు నెలలు పడుతుంది. ఓపిక పట్టాలని అన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లు చేయండి.

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



**జయశంకర్ భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:** మహా శివరాత్రి సందర్భంగా కాళేశ్వరం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు క్షలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో మహాశివరాత్రి వేడుకలపై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, ఇరిగేషన్,మత్స్య, విద్యుత్, ఆబ్కారీ, సింగరేణి, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన కాళేశ్వర శ్రీ ముక్తేశ్వర స్వామి దేవాలయంలో జరిగే మహా శివరాత్రి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నదని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మహా శివరాత్రి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు దేవాలయాలను దర్శించుకునే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, పరిశుభ్రమైన త్రాగునీటి సరఫరా, వైద్యం, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలయ ప్రాంగణాల్లో పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని పేర్కొన్నారు. కుంభాభి షేకం మహోత్సవాల్లో పారిశుధ్య కార్యక్రమాలు బాగా చేశారని సంబంధిత శాఖల అధికారులను, సిబ్బందిని అభినందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా హెల్ప్ డెస్క్లు ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా నియంత్రణ చేయాలని, ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే గజ ఈతగాళ్ళ ను అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున మన డిపో నుండే కాకుండా ఇతర డిపోల నుండి అధికంగా బస్సులు నడపాలని డిఎం కు సూచించారు. సింగరేణి సంస్థ ద్వారా రెస్క్యూ టీము ఏర్పాటు చేయాలని తెలిపారు. పండుగ రోజుల్లో 48 గంటలు మద్యం విక్రయాలు నిలుపుదల చేయాలని, పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆబ్కారీ అధికారు లను ఆదేశించారు. తాత్కాలిక. మరుగుదొడ్లు,భక్తులు బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారు లను ఆదేశించారు. అభిషేకం దర్శన సమయంలో భక్తులు క్రమ పద్ధతి పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దేవాలయాన్ని విద్యుద్దీ కరణ, పూలతో ముస్తాబు చేయాలని దేవస్థానం అధికారులకు సూచించారు. వాహనాలు క్రమబద్దీకరణకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసి నిర్దేశించిన ప్రాంతంలో భక్తులు వాహనాలు నిలుపుదల చేయు విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పటిష్ట పోలిస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.

అనంతరం మహా శివరాత్రి గోడ పత్రికను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి,

కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, మత్స్య శాఖ అధికారి అవినాష్, దేవస్థానం ఈఓ మహేష్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, చేర్యాల పోలీసుల దాడి



**సిద్దిపేటప్రజాబలం ప్రతినిధి:** చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్రిముస్త్యాల గ్రామంలో బుదెగం బాల్ రెడ్డి, వ్యవసాయ పొలం వద్ద కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసి 6 వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2,107 రూపాయలు 5 మొబైల్ ఫోన్లు, 6 మోటార్ సైకిళ్ళు మోటార్ స్వాధీనం చేసుకున్నారు.

చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

పేకాట ఆడిన వారి వివరాలు:

జంగని రాజు, తురాయి కిషన్ గౌడ్, సారా జనార్ధన్, జంగని రవి,చామంతుల రమేష్,కంటే శ్రీనివాస్

అందరి నివాసం మర్రిముస్త్యాల.

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, చేర్యాల పోలీసులు మాట్లాడుతూ. గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ముగిసిన పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వు వార్షిక మొబిలైసెషన్ కార్యక్రమం



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రతీ సంవత్సరం ఆర్మ్డ్ రిజర్వు పోలీసులకు శిక్షణలో భాగంగా నిర్వహించే వార్షిక మొబిలైసెషన్ కార్యక్రమం గురువారంనాడు ముగిసింది. డిమొబిలైసెషన్ కార్యక్రమ పరేడ్ గురువారంనాడు కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించారు. సాయుధ బలగాల పోలీసులు ఈ పరేడ్ నందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల సమస్యలు తలెత్తినపుడు వాటిని అదుపు చేయుటకు ముఖ్యంగా ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల సేవలు వినియోగించుకుంటామన్నారు.ఈ మొబిలైసెషన్ లో భాగంగా సాయుధ బలగాల పోలీసులకు, విధులకు సంబందించిన ఆర్మ్ డ్రిల్, వెపన్ డ్రిల్, పరేడ్ , మాబ్ ఆపరేషన్, వెపన్ ఫైరింగ్ మొదలగు అన్నీ అంశాల్లో 20 రోజుల పాటు శిక్షణ అందించామన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధుల్లో కనబరుస్తూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ముగింపు సందర్భంగా డిమొబిలైసెషన్ పరేడ్ నిర్వహించామని, ఈ కార్యక్రమం ముగిసిందని డీసీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజనీకాంత్, జానీమియా, శ్రీధర్ రెడ్డి, సురేష్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సేవాలాల్ చూపించిన మార్గం అత్యంత విలువైనది

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి:** రవీంద్ర భారతి లో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో భాగంగా భోగ్ బండారి హోమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గోన్నారు.

కిషన్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన జాతిని చైతన్య పరిచేందుకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, పూజ్యనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి 286 జయంత్యుత్సవాల సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు. ఈ సందర్భంగా 'బంజారా ధార్మిక వ్యాప్తి మహాసంఘ్' ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భోగ్ భండారో హోమంలో భాగస్వామి కావడం చాలా సంతోషంగా ఉంది. దేశ చరిత్రలో గిరిజనులకు ప్రత్యేక స్థానం ఉంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో.. విదేశీయులు దండయాత్రనుంచి దేశాన్ని కాపాడే ప్రయత్నంలో ఆదివాసుల పాత్ర కీలకమని అన్నారు. ప్రకృతితో మమేకమై జీవిస్తూ.. ప్రకృతిని కాపాడేందుకు కృషిచేస్తూ.. ఓ ఆదర్శవంతమైన జీవితాన్ని ప్రపంచానికి అందించింది గిరిజనులే.

కాలక్రమేణా.. విదేశీ దురాక్రమణ దారుల కుట్రల కారణంగా.. బంజారాలు చెల్లాచెదురై, వ్యసనాలకు గురై, మతమార్పిడులు విస్తృతంగా జరుగుతున్న సందర్భంలో.. మహాపురుషుడైన శ్రీ సేవాలాల్ గారు చూపిన మార్గం అత్యంత విలువైనది. బంజారాల సాధికారత అవసరాన్ని, విద్యను అభ్యసించడం, ఐకమత్యంగా ఉండాల్సిన అవసరాన్ని బోధించారు. ధర్మ బద్ధంగా నడుచుకోవడం, ఆధ్యాత్మిక జీవనశైలిని అనుసరించడం.. ప్రకృతిని, సహజ వనరులను కాపాడుకోవాల్సిన అవసరాన్ని సేవాలాల్ మహారాజ్ ఆచరించి చూపించారు. అదే సమయంలో బంజారాలపై జరిగే కుట్రలను తిప్పికొట్టేలా వారిని యోధులుగా తీర్చిదిద్దారు. నిరాడంబరమైన జీవనం, స్వచ్ఛతను అలవర్చుకోవడం, శాఖాహారాన్ని అలవాటు చేసుకోవడం, మహిళలను గౌరవించడం వంటి ఎన్నో బోధనలు శ్రీ సంత్ సేవాలాల్ గారి జీవితం మనకు నేర్పించింది. శ్రీ సంత్ సేవాలాల్ తోపాటు ఆదివాసీల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుల స్ఫూర్తితో.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో.. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి బంజారాలు, ఆదివాసీల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తోందని అన్నారు. ఇప్పటికే సంత సేవాలాల్ జయంతి ఉత్సవాలను కేంద్రప్రభుత్వం నిర్వహించింది . వారి సేవాలని గుర్తించి మహారాష్ట్ర నాగపూర్ ముంబై లో సేవాలాల్ కార్యక్రమాలు భారత ప్రభుత్వం చేసింది భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాం. బంజారా బాషకు గుర్తింపు ఇవ్వాలి ఆ దిశగా కృషి చేస్తామని అన్నారు.

# బాలికలవసతి గృహాలలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి




**సిద్దిపేట ప్రజాబలం ప్రతినిధి:** బాలికల వసతి గృహాలలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారుల ఆదేశించారు. కలెక్టర్ నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలోని షెడ్యూల్ కులాల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో బాలికల డార్మెటరీ, వంటగది స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంట సరుకుల సరఫరా ఎలా ఉందని ఏదైనా ఇబ్బంది ఉంటే తెలియజేయాలని అన్నారు. అలాగే మెనూ ప్రకారం అల్పాహారం వండేందుకు అవసరమైన వంట పాత్రల కొరత ఉంటే జిల్లా వ్యాప్తంగా అన్ని ఎస్సీ హాస్టల్లలో పరిశీలించి వాటి కొనుగోలు కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా ఇంచార్జి ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి హామీద్ ను ఆదేశించారు. మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం తో పాటు స్నాక్స్ కచ్చితంగా అందించాలని అన్నారు. బాత్రూంలకు సరిగా డోర్స్ లేకపోవడంతో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మాధవి పై ఆగ్రహం వ్యక్తం చేసి బాలికల హాస్టల్లలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే కొత్త డోర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప ఉన్నారు.

# తాపీ మేస్త్రీలతో జువారి సిమెంట్ కంపెనీ ప్రతినిధుల సమావేశం



**మధిర ప్రతినిధి (ప్రజాబలం) ఖమ్మం జిల్లా** మధిర మండలంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీలతో జువారి సిమెంట్ కంపెనీ ప్రతినిధులు బుధవారం రాత్రి స్థానిక వాణి ట్రేడర్స్ %α% దివ్యశ్రీ ట్రేడర్స్ షాపు యజమాని నాళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ అత్యంత నాణ్యత ప్రమాణాలతో జువారి సిమెంట్ తయారవుతుందన్నారు ప్రపంచవ్యాప్తంగా రెండో స్థానంలో జువారి సిమెంట్ నిలిచిందని తెలిపారు. పలు పరీక్షల ద్వారా తయారయ్యే ఈ సిమెంట్ పర్యావరణ పరిరక్షణగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డర్లు, గృహ నిర్మాణదారులకు తాపీ మేస్త్రీలు జువారి సిమెంట్ యొక్క నాణ్యత ప్రమాణాల గురించి తెలిపి బలమైన గృహ నిర్మాణాలకు సహకరించాలని వారు ఈ సందర్భంగా కోరారు. సమావేశంలో జువారి సిమెంట్ కంపెనీ టెక్నికల్ ఆఫీసర్ అజయ్, కస్టమర్ సర్వీస్ ఆఫీసర్ దిలీప్, తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు. తదుపరి తాపీ మేస్త్రీలకు గిఫ్ట్ అందజేశారు

## మణికొండలో బాల్ బ్యాడ్మింటన్ ప్రాక్టీసు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 20 ఫిబ్రవరి 2025**మెత్రీ గో రౌండ్ బ్యాడ్మింటన్ క్లబ్ బెంగళూరు వారి గోల్డెన్ జూబిలీ సెలబ్రేషన్స్ సందర్భముగా వారి ఆద్వర్యంలో జరుపుతున్న స్త్రీ పురుష ఆల్ ఇండియా గోల్డ్ మెడల్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కు తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ టీం కూడా పాల్గొంటుందని తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి రమణ తెలుపడం జరిగినది, ఇట్టి విషయమై మణికొండలోని అలకాపురి జయశంకర్ పార్కులో గల బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ గ్రౌండ్ లో టీమ్ మేనేజర్ వి. శ్రీనివాస్ రావు ఆద్వర్యంలో, కోచ్ ప్రకాశ్ యొక్క మార్గదర్శంనంలో శ్రవణ్, శ్రీను, సాయి, గోపి, మహేశ్, అనిల్, పెద్దిరెడ్డి, శివాజీ తదితర ఆటగాళ్ళు పాల్గొని ప్రాక్టీసు చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి, టీమ్ మేనేజర్ వి. శ్రీనివాస్, ముఖ్య సలహా దారుడు అందె లక్ష్మణ్ రావు, చీఫ్ పాట్రాన్ నవీన్ కుమార్ తమ అభిప్రాయాన్ని వ్యక్త పరచినారు.

## మున్సిపల్ కమిషనర్ ను కలిసిన ఆర్. పి. ఐ (ఆథవాలే ) నాయకులు

**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 20** :మందమర్రి మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తుంగపిండి రాజలింగు ను గురువారం తన చాంబర్ లో ఆర్.పి.ఐ.(ఎ) పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి ఇతర నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువార్త సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఏ) జిల్లా ఇంచార్జ్ పులిపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎం.డి. యాకూబ్ పాల్గొన్నారు.



## ఆటో కార్మిక సేవ సమితి  నిత్యావసర సరుకుల పంపిణీ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్, ఫిబ్రవరి 20:**మందమర్రి పట్టణంలోని ఊరు మందమర్రికి చెందిన మల్యాల తిరుపతి సుమారు 20 రోజుల క్రితం అకాల మరణం చెందగా వారి కుటుంబం జీవన ఉపాధి కోల్పోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆటో కార్మిక సేవ సమితి  సంఘం నాయకులు 25 కిలోల బియ్యం నెలకు సరిపడే నిత్యవసర సరుకులు వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సేవ సమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్, వైస్ చైర్మన్ భూకాల సంతోష్, ట్రెజరర్స్ చొప్పరి లక్ష్మీనారాయణ, బొల్లు రవి, డైరెక్టర్స్ బత్తిని రాజేష్, ఆకుల శ్రీనివాస్, గోసిక ప్రభాకర్, ఎం.డి ఇన్నుస్ నందిపాటి రవి, ఎగ్జిక్యూట్ నెంబర్స్ రెడ్డి ఐలయ్య, ఎనగందుల శ్రీనివాస్, కొంగ మల్లేష్, ఆవునూరి రాంబాబు, ఆవునూరి నాగరాజు పాల్గొన్నారు.

## జగన్ భద్రతపై గవర్నర్కు ఫిర్యాదు చేశాం-బొత్స

విజయవాడ మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి భద్రతపై రాష్ట్ర గవర్నర్ కు పిర్యాదు చేసామని వైకాపా నేత బోత్స సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వం కావాలనే జగన్ను ఇబ్బంది పెడుతోంది. జగన్కు పోలీసులు రక్షణ కల్పించడంలేదు. కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయడంలేదు. ఈసీ కోడ్కు జగన్ భద్రతకు సంబంధంలేదు. సమాచారం ఇచ్చే గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లాం. మ్యూజికల్ నైట్కు ఎన్నికల కోడ్ వర్తించదా. వైసీపీ హయాంలో రైతులకు అండగా ఉన్నామని అయన అన్నారు.



## మందమర్రిలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు

**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ పిబ్రవరి 20:**మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సిఐఎస్ఎఫ్ బ్యారెక్స్ లో ఈనెల 22, 23 తేదీలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రంగు శ్రీనివాస్ గురువారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు తెలంగాణలోని 33 జిల్లాల నుంచి 600 మంది క్రీడాకారులు పాల్గొంటారని వారికి భోజన వసతి కూడా సమకూరుస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులలో ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీసి వాళ్లను మరింత ప్రోత్సహించడానికి ఇలాంటి పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## డ్రంకెన్ డ్రైవ్ నిందితులకు సామాజిక సేవ శిక్ష



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 20 :** మందమర్రి పట్టణంలో మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మంది వాహనదారులకు ఫస్ట్ అడిషనల్ జే ఎఫ్ సి ఎం న్యాయస్థానం జడ్జి రెండు రోజులపాటు మంచిర్యాలలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుభ్రం చేయాల్సిందిగా సామాజిక సేవ శిక్ష విధించారు. ఈ మధ్యకాలంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న మందమర్రి పోలీసులకు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 13 మంది పట్టుబడ్డారు. వీరిని కోర్టులో హాజరుపరుచగా విచారించిన కోర్టు 13 మందికి రెండు రోజులపాటు పాఠశాలను శుభ్రం చేయాల్సిందిగా సామాజిక సేవ శిక్ష విధించారని పట్టణ ఎస్.ఐ శివనీతి రాజశేఖర్ తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ స్థలాల పరిశీలన



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 20:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడానికి వివిధ మండలాలలో పరిశీలించిన భూ స్థలాల వివరాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం స్టేట్ ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ కమీషనర్ శశాంక కు వివరించారు. .

గురువారం ఎస్సీ, ఎస్టీ, బిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడానికి కూకట్ పల్లిలోని సర్వే నంబరు 1009 లోని హౌజింగ్ బోర్డు స్థలాల వివరాలను ప్లాన్ ప్రకారం కమీషనరుకు వివరించారు. తరువాత కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం సర్వే నెం . 220 లోని20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కమీషనరు, కలెక్టరు పరిశీలించారు. అనంతరం కాప్రా మండలంలోని జవహార్ నగర్ లోని సర్వే నంబరు 12 లోని 20 ఎకరాల స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి గాను జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మ్యాప్ ల ద్వారా వివరాలను తెలియజేసారు.

ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, కూకట్ పల్లి తహాసీల్దారు స్వామి, కాప్రా తహాసీల్దారు సుచరిత, కుత్బుల్లాపూర్ తహాసీల్దారు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర చెరువును అభివృద్ధి చేసి రైతులకు నీరందించాలి -బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 20:**మందమర్రి మండలంలోని అదిల్ పెట్ గ్రామ పంచాయితి పరిధిలోని ఎర్రచెరువు అభివృద్ధి చేసి రైతులకు నీరు అందేలా చెయ్యాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజక వర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ గురువారం ఇరిగేషన్ డివిజనల్ ఇంజనీర్ అధికారి శారదను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం చెరువు అభివృద్ధి కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన వ్యవసాయ భూములు సంబంధిత శాఖా స్వాధీనం చేసుకోకపోవడంతో రైతుల ఆధీనంలోనే ఉన్నాయన్నారు. చెరువు అభివృద్ధి కోసం కొనుగోలు చేసిన భూములను రికార్డుల నుండి తొలగించి సంబంధిత శాఖా స్వాధీనం చేసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన భూములకు హద్దులు గుర్తించి ట్రెంచ్ ఏర్పాటు చేసి చెరువు పూడిక తీసి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. వీరి వెంట బిఎస్పి నాయకులు సింగతి రంగనాథ్ పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డు మెంబర్ నరేష్ ను తొలగించాలి

తిరుపతి తిరుమల తిరుపతి దేవస్థానం సిబ్బందిపై పాలకమండలి సభ్యుడు నరేష్ ఇటీవల కాలంలో మహా ద్వారం ముందు అందరూ చూస్తుండగా దుర్భాషలాడటం పై తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగస్తుల ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు పరిపాలన భవనం ముందు నిరసన తెలియజేశారు. పాలకమండలి సభ్యుడు నరేష్ ని వెంటనే పాలకమండలి నుంచి తొలగించాలని బేశరత్తుగా టీటీడీ సిబ్బందికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కలగజేసుకోవాలని లేని పక్షంలో నిరసనని మరింత ఉధృతం చేస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగస్తులు హెచ్చరించారు.

# ప్రసన్న హరికృష్ణ కె ఓయూ జెఏసి పూర్తి మద్దతు

## ఓయూ జేఏసీ కన్వీనర్ బొమ్మ కంటి సత్యపాల్




**మెదక్ నియోజకవర్గం ఫిబ్రవరి 20 ప్రజాబలం న్యూస్** :- మెదక్ జిల్లాలో నిర్వహించిన ఓయూ జేఏసీ మీడియా సమావేశంలో ఓయూ జేఏసీ కన్వీనర్ బొమ్మ కంటి సత్యపాల్, మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలు మద్దతిస్తున్న అభ్యర్థులు ఆధిపత్య అగ్రవర్ణాలు కావడం కొన్ని దశాబ్దాలుగా ఒకే ఆధిపత్య కులం పోటీ చేస్తూ గెలుస్తూ వారికున్న రాజకీయ ఆర్థిక సామాజిక ఆధిపత్యంతో అత్యంత ఎక్కువ జనాభా కలిగిన బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాల ప్రాతినిధ్యం లేకుండా చేయడం చూస్తున్నాం ఇకనైనా మేల్కొని ఈ వర్గాల ఆధిపత్యానికి చరమగీతం పాడాలని అన్నీ తెలిసిన మేధావులు,పట్టబద్రులు,ఉద్యోగులు ఈసారి కచ్చితంగా మనలో ఒకడైన డా.ప్రసన్న హరికృష్ణ బహుజనుల ఆత్మీయ బంధువు ఓయూ పూర్వ విద్యార్థి,తెలంగాణ ఉద్యమకారుడు,వందలాది పోటీ పరీక్షల పుస్తకాల రచించి వేలాది మంది నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ప్రొఫెసర్ తన 19 సంవత్సరాల సర్వీస్ ఉన్న ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రుల, ఉద్యోగుల,నిరుద్యోగుల,విద్యార్థుల,ఆశయ సాధనకై మెదక్,నిజామాబాద,ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచిన డా.ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత(1) ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని ప్రసన్న హరికృష్ణ గెలుపుతో బహుజనుల ఐక్యతను చాటాలని ఓయూ జేఏసీ పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, వంశీకృష్ణ ఓయూ జేఏసి నాయకులు అనిల్ ప్రజాపతి, కోడూరు రఘు,రాజు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మిద్దెల జితేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి

## ఘనంగా సన్మానించి సత్కరించిన కృష్ణారెడ్డి.







**తూప్రాన్, ఫిబ్రవరి, 20 ప్రజాబలం ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు గురువారం హైదారాబాద్ లోని గాంధీ భవన్ లో ఘనంగా నిర్వహించారు.జితేందర్ జన్మదిన వేడుకలకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి భారీగా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ జన్మదిన సంబరాల్లో తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి కి చెందిన గజ్వేల్ నియోజవర్గం సేవాదళ్ అధ్యక్షులు తాదూరి కిష్టారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలోకి తేవడానికి విశేష కృషి చేశారని ఆయన సేవలు కొనియాడారు. ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని నిండు నూరేళ్ళు సుఖ శాంతులతో కలకాలం జీవించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. జితేందర్ తన జన్మదిన సందర్భంగా హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యంగా మెదక్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ నియోజకవర్గం ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాదూరి కిష్టారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారి సేవలు అభినందనీయమని కొనియాడారు. సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కృష్ణారెడ్డి ని మనస్పూర్తిగా అభినందిస్తూ ప్రజలతో మమేకమై వారికి సేవలు అందిస్తూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. త్వరలో కృష్ణారెడ్డి సేవలు గుర్తించి పార్టీలో మంచి గుర్తింపు హోదా, పదవి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కిష్టారెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు పూర్తి అయ్యే వరకు ప్రక్రియ కొనసాగుతుంది

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 :** మంచిర్యాల జిల్లాలో పత్తి కొనుగోలు పూర్తి అయ్యే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఆధార్ వెరిఫికేషన్లో ఓ.టి.పి.ప్రక్రియలో సర్వర్ డౌన్ ఉన్న కారణంగా పత్తి కొనుగోలు నిలిపివేయడం జరిగిందని,ప్రస్తుతం సర్వర్ రిస్టోర్ ప్లానింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం వివరాల ప్రకారం రైతుల నుండి పత్తి కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా రైతుల నుండి టోకెన్ పద్దతిన పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు సహకరించాలని తెలిపారు. ప్రభుత్వం కనీస మద్దతు ధరతో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, తేమ శాతం నిబంధనలకు లోబడి ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు. కౌలు రైతుల సంక్షేమంలో భాగంగా వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని మృతి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 20 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని హనుమంతుపల్లి గ్రామానికి చెందిన గురువారం రోజున ఉదయం 5 గంటలకు నస్పూరి గౌరయ్య అనే 49 సంవత్సరాల వ్యక్తి స్లాబ్ రాడ్డుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. మృతుడు ముంబై లో కూలి పని చేసుకొని బ్రతికేవాడు. గత సంవత్సరం క్రితం ముంబై నుండి వచ్చి కూతురు పెళ్లి చేసి గ్రామంలో ఇల్లు కట్టుకున్నాడు.వాటి కోసం సుమారు 5 లక్షల రూపాయల వరకు అప్పు చేసాడు.అవి తీర్చడం బారమై ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని మృతుని భార్య సత్తవ్వ పిర్యాదు చేయగా లక్షెట్టిపేట ఎస్సై-2 రామయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# స్వంత నిధులతో ట్రాన్స్ఫార్మర్ బిగించడం



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 20 ఫిబ్రవరి 2025**మణికొండ మున్సిపాలిటీ నెక్నంపూర్ పరిధిలోని వై.ఎస్.ఆర్ కాలనీ ప్రజల అవసరార్థం కుంభగల్ల ధనరాజ్ మరియు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ల సొంత నిధులతో ట్రాన్స్ఫార్మర్ బిగించడం అయినది, తత్పర్యాయం ఎట్క.ఎస్.ఆర్ కాలనీ అంతర్గతంగా ఉన్న బాపు హిల్స్ లో ఉన్న ప్రజల అవసరార్థం కూడా ట్రాన్స్ఫార్మర్ బిగించడం అయినదని తెలిపినారు ఇట్టి కార్యక్రమం లో భారత రాష్ట్ర సమితి స్థానిక నాయకులు ఆరిఫ్ మహమ్మద్, అహ్వాక్ అలీ, నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# నిర్మాణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 :** మంచిర్యాల జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని చున్నం బట్టివాడలో చేపట్టిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ఐ.బి.చౌరస్తాలో కొనసాగుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మట్లాడుతూ...ప్రభుత్వం ప్రజలకు మరింత వేగవంతమైన,మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు,సిబ్బంది సంఖ్య మెరుగుపరిచే ఆలోచనతో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలతో పాటు అన్ని రకాల మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కొరకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో చేపట్టిన నిర్మాణ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, 225 పడకలతో మాత శిశు, 425 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి కలిపి నిర్మించడం జరుగుతుందనని తెలిపారు. నాణ్యమైన విద్య,మెరుగైన వైద్యం కొరకు ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజాపాలన సేవా కేంద్రాలు, కార్యాలయ రిజిస్టర్లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటు అన్యాయమే : డొనాల్డ్ ట్రంప్

వాషింటోన్ ఫిబ్రవరి 20 అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ కంపెనీ టెస్లా (ఎవబశ్రీజీ) భారత్ మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్‌లోకి టెస్లా ప్రవేశించడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు మస్క్ నిర్ణయాన్ని ఆయన వ్యతిరేకిస్తూ.. ఇది అన్యాయమే అంటూ వ్యాఖ్యానించారు. ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తో సమావేశమైన రోజుల వ్యవధిలోనే టెస్లా సంస్థ భారత్‌లో ఉద్యోగ నియామకాలు చేపట్టింది. దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాల్లో రెండు షోరూమ్‌లు ఏర్పాటు చేసేందుకు కూడా ప్రయత్నాలు మొదలు పెట్టింది. కాగా, ఎలాన్ మస్క్‌తో కలిసి ట్రంప్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఈ ప్రపంచంలోని ప్రతీ దేశం తమను వాడుకోవాలని ప్రయత్నిస్తోందని వ్యాఖ్యానించారు. సుంకాలతో లబ్ధి పొందాలని చూస్తున్నారని తెలిపారు. ఇప్పుడు మస్క్ భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి రెడీ అవుతున్నారని.. ఆయన వరకు అది మంచి విషయమే కావొచ్చన్నారు. కానీ, అమెరికా పరంగా చూస్తే మస్క్ నిర్ణయం చాలా అన్యాయమే అవుతుందని వ్యాఖ్యానించారు. మస్క్ ముందే ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం.ఇక ఇదే ఇంటర్వ్యూలో గత వారం ప్రధాని మోదీతో భేటీ విషయాన్ని ట్రంప్ ప్రస్తావించారు. ఈ మీటింగ్‌లో విద్యుత్ కార్లపై అధిక పన్నుల విషయాన్ని మోదీ తన వద్ద ప్రస్తావించినట్లు ట్రంప్ చెప్పారు. ట్యాక్సుల సమస్యను పరిష్కరించుకోవడంతో పాటు వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఇరు దేశాలు కలిసి పని చేసేలా నిర్ణయించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు.

# దివ్యాంగుల ఉపకరణ ఎంపిక




ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 20 : మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో రైతు వేదికలు ఏర్పాటుచేసిన మహిళా శిశు దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంచిర్యాల జిల్లా అలీమ్ కో వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన.దివ్యాంగుల ఉపకరణ ఎంపిక శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా సంక్షేమ అధికారి రౌత్ ఖాన్ మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్ చెరువతో గతంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి ఉండేది రిక్వెస్ట్ చేయవా లక్షెట్టిపేట దండేపల్లి, జన్నారం మూడు మండలాల కలిపి లక్షెట్టిపేట ఏర్పాటు చేయడం జరిగింది,దివ్యాంగులకు స్మార్ట్ కేన్, అందుల చేతి కర్ర, అంధ విద్యార్థులకు స్మార్ట్ ఫోన్స్, మానసిక దివ్యాంగులకు ఎం.ఎస్.ఐ.ఈ.డి.కిట్ లేదా ఎం.ఆర్ కిట్ ఇవ్వబడును. బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్ పొందడానికి 80% శారీరక వికలాంగత్వం (చేతులు బాగుండి కాళ్ల వికలాంగత్వం కలిగి ఉన్న దివ్యాంగులకు ఉన్నవారికి అందరికీ వస్తుందని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,సిడిపిఓ రేష్మ,పాల్గొన్నారు.దివ్యాంగుల అప్లికేషన్ సర్టిఫికెట్లు 440 వచ్చాయని రేష్మ సిడిపిఓ చెప్పారు,శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో వచ్చిన వారందరికీ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఎల్.ఆర్.ఎస్.దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 : లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్.-2020 లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో పట్టణ ప్రణాళిక అధికారులు,నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియను ఫిబ్రవరి 28వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని 7 మున్సిపాలిటీలలో 39 వేల 512 దరఖాస్తులు రాగా 9 వేల 500 నిషేధిత భూములుగా గుర్తించడం జరిగిందని, ప్రాథమిక స్థాయిలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ పరిధిలో 7 వేల 444 దరఖాస్తులు ఉన్నాయని, 2వ స్థాయిలో పట్టణ ప్రణాళిక విభాగం పరిధిలో 3 వేల 790 దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు.3 వేల 745 ఆమోదించబడగా 130 మంది లబ్దిదారులు రుసుము చెల్లించడం జరిగిందని,3 వేల 615 మంది చెల్లించవలసి ఉందని తెలిపారు. మాసాంతంలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు




హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 20 జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట బాలికల పాఠశాల నుండి కోరపల్లి ప్రభుత్వ పాఠశాలల అధ్యాపకుల బృందం విద్యార్థులు వచ్చారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఎం. హేమలత, జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి హాజరయ్యారు.



ఈ సందర్భంగా మండల విద్యాధికారి హేమలత,మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని మన చుట్టూ జరుగుతున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి యువత డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు.పట్టణ సీఐ వరగంటి రవి మాట్లాడుతూ ఒకప్పుడు మహా నగరంలో వినిపించేటువంటి మాదకద్రవ్యాలు డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు అలవాటయ్యే యువత నేడు చాప కింద నీరు లాగా డ్రగ్స్ గంజాయి లాంటి పదార్థాలు నేడు పల్లెల్లోకి చేరుకున్నాయని ముఖ్యంగా జమ్మికుంటలో రైల్వే స్టేషన్ ఉండడం వలన మహారాష్ట్ర లాంటి ప్రదేశాల నుండి జమ్మికుంటకు గంజాయి మాదకద్రవ్యాలను సులువుగా రవాణా చేసుకొని నేడు విద్యార్థులకు యువతకు చెడు వ్యసనాలకు అలవాటు చేస్తున్నారని ముఖ్యంగా ఇలాంటి కేసులు ఎన్నో మా దృష్టికి వచ్చాయని గంజాయి అలవాటు పడిన వ్యక్తి ఎంతటి నేరానికైనా వెనుకాడడని ఆ మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు బారిన పడతారని కాబట్టి యువకులు విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని విద్యార్థులకు సూచించారు..

## 'శీష్ మహల్'ను మ్యూజియంగా మారుస్తా,ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా

న్యూ ఢిల్లీ గురువారం మధ్యాహ్నం ఢిల్లీకి నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసారు. అంతకుముందు ఆమె ఢిల్లీలో వివాదాస్పదంగా మారిన 'శీష్ మహల్' గురించి స్పందించారు.సివిల్ లైన్స్‌లో 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్ బంగ్లా 'శీష్ మహల్'ను ముఖ్యమంత్రి అధికారిక నివాసంగా ఉపయోగించేవారు. అయితే, గత కేజ్రీవాల్ హయాంలో ఆ మహల్ తీవ్ర వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో కొత్తగా ఎన్నికైన రేఖా గుప్తాని బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ బంగ్లాలో ఉంటారా..? అని మీడియా పశ్నించింది. దీనికి ఆమె 'లేదు.. లేదు' అంటూ సమాధానం ఇచ్చారు. అంతేకాదు.. 'శీష్ మహల్'ను మ్యూజియం గా మారుస్తామని వెల్లడించారు. తనను సీఎం పదవికి ఎంపిక చేసినందుకు ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రధాని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చనున్నట్లు స్పష్టం చేశారు.ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన అధికార నివాసం 6, ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డు బంగళా విస్తరణ, మరమ్మతులు, అలంకరణల కోసం అధికంగా ఖర్చు పెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. 2015 నుంచి గత అక్టోబర్ వరకు ముఖ్యమంత్రిగా ఆ బంగళాలో అరవింద్ కేజ్రీవాల్ నివసించారు. ఢిల్లీ సీఎం అధికార నివాసాన్ని దాదాపు రూ.80 కోట్ల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్లు బీజేపీ ఆరోపిస్తోంది. ఆధునీకరణంలో భాగంగా టాయిలెట్‌లో గోల్డెన్ కమోడ్, స్విమ్మింగ్ పూల్, మినీ బార్ వంటివి ఏర్పాటు చేసుకున్నారని బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు. ఈ బంగ్లాను పునరుద్ధరించడంలో పెద్ద స్కామ్ జరిగిందని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసింది. అవినీతి జరిగినట్లు వచ్చిన ఆరోపణలతో ఆ బంగళాకు శీష్ మహల్ అని బీజేపీ పేరు పెట్టింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓడిపోవడానికి 'శీష్ మహల్' అంశం కూడా ఓ ప్రధాన కారణమే.

# సరైన అనుమతులు లేకపోవడంతో కరీంనగర్ డెయిరీ ప్లాంట్ మూసివేత

### పాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి -20(ప్రజాబలం ప్రతినిధి)వేములవాడ మండలం అగ్రహారంలోని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ డెయిరీ ప్లాంట్ కు సరైన అనుమతులు లేకపోవడంతో,ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా తాత్కాలికంగా మూసివేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.పరిశ్రమల శాఖ నుండి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారి అనుమతులు,రెవెన్యూ శాఖ నుండి ల్యాండ్ కన్వర్జేషన్ అనుమతులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి అనుమతులు,మున్సిపల్ శాఖ అనుమతులు మొదలగు లేనందున తాత్కాలికంగా కరీంనగర్ డెయిరీని తాత్కాలికంగా మూసి వేయడం జరిగిందని తెలిపారు.వేములవాడ టౌన్ ప్లానింగ్ అధికారులు ముందస్తుగా నోటీసులు జారీ చేయగా,వాటిని తీసుకోవడానికి నిరాకరించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు.జిల్లా లోని పాడి రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయంగా విజయ డెయిరీ ఆధ్వర్యంలో అధిక ధరకు పాలను సేకరించడం జరుగుతుందని వివరించారు.పాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 8341031867, 9121160538, 9398684240 సెల్ నెంబర్ లలో సంప్రదించాలని సూచించారు.

## ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్,మార్కెట్ ఫీ చెల్లింపు

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 : 2023-24 సంవత్సరం వానాకాలం,యాసంగి సీజన్లకు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్,1శాతం మార్కెట్ ఫీ చెల్లించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్ అందించడం జరిగినది. డి.ఆర్.డి.ఎ.కు 1 కోటి 98 లక్షల 1 వేయి రూపాయలు, డి.సి.ఓ.కు 78 లక్షల 45 వేల రూపాయలు, డి.సి.ఎం.ఎస్.కు 2 కోట్ల 4 లక్షల 8 వేల రూపాయలు, మెప్మాకు 9 లక్షల 61 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మార్కెటింగ్ శాఖ వారికి 1 శాతం మార్కెట్ ఫీ 4 కోట్ల 74 లక్షల 29 వేల 282 రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. 2023-24 సంవత్సరం వానాకాలం,యాసంగి సీజన్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనలకు లోబడి రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.

# రవాణాశాఖ కార్యాలయం లో దాడి చేసిన వ్యక్తి రిమాండ్



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి-20 (ప్రజాబలం ప్రతినిధి)మంగళవారం రోజు ఉదయం రవాణా శాఖ రాజన్న సిరిసిల్లా జిల్లా మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీదర్ రెండు బూడిద తరలించే వాహనాలను అధిక బరువుతో వెళ్తున్నందున వాహనాలకు కేస్ చేసి బస్సు డిపోకి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న వాహనాల యజమాని అదే రోజు సాయంత్రం మద్యం తాగి వచ్చి రవాణాశాఖ కార్యాలయం పైన దాడికి చేసి ఫార్నిచర్ ధ్వంసం చేసి కర్యాలయ ఉద్యోగుల పై దుర్భషాలాడి కర్యాలయ సిబ్బంది కానిస్టేబుల్ ప్రశాంత్ ను గాయపరిచిన వ్యక్తి పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండముకు చెందిన రౌతు నాగరాజు తండ్రి కనుకయ్య ను గురువారం రోజు సాయంత్రం రిమాండ్ కు తరలించినట్లు పోలీసు అధికారి తెలిపారు. ఈ సంఘటన పై తెలంగాణా రాష్ట్ర రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్త పరుస్తూ మా ఉద్యోగ భద్రత పైన శ్రద్ధ వహించిన అధికారులకు నాయకులకు కృత్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి సంఘటనలు ఇక ముందు పునరావృతం కాకుండా ఉండాలని తెలియజేశారు.

# దిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణం - ప్రధాని మోదీ, ఎన్ డిఏ ప్రముఖులు హాజరు

మొదటి పేజీ తరువాయి

సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. ఇటీవల జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్‌బాగ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన 50 ఏళ్ల రేఖా గుప్తాకు దిల్లీ సీఎం పగ్గాలు అప్పగించింది బీజేపీ అధిష్ఠానం.రేఖా గుప్తా దిల్లీకి నాలుగో మహిళా సీఎంగా సేవలు అందించనున్నారు. గతంలో సుష్మా స్వరాజ్ (బీజేపీ), షీలా దీక్షిత్ (కాంగ్రెస్), ఆతిశీ (ఆప్) ముఖ్యమంత్రులుగా పనిచేశారు. అలాగే బీజేపీ నుంచి సుష్మా స్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్ తర్వాత ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఐదో మహిళగా రేఖా గుప్తా నిలిచారు. అలాగే దేశంలో విభిన్న పార్టీల నుంచి సీఎం పదవి చేపట్టిన 18వ మహిళగా రేఖా గుప్తా ఉన్నారు. మరోవైపు, రేఖా గుప్తాకు కేంద్ర ప్రభుత్వం జెడ్ కేటగిరీ భద్రత కేటాయించింది. అతిశీ సీఎంగా ఉన్న సమయంలో ఆమెకు కూడా జెడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించింది.

27 ఏళ్ల తర్వాత అధికారం

కాగా, ఇటీవల జరిగిన దిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించింది. 70సీట్లకుగానూ 48 స్థానాల్లో గెలుపొందింది. ఆప్ 22 స్థానాలకే పరిమితమైంది. ఈ క్రమంలో 27 ఏళ్ల తర్వాత దిల్లీలో బీజేపీ అధికారాన్ని దక్కించుకుంది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com